శ్రీ

ఆంధ్రసాహిత్య
పరిషత్పత్త్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

కాకినాడ.

ఆంగీరస నామ సంవత్సరము.

సంపుటము ౨౧.

1932-33.

3414

ఆంగీరస నామసంవత్సర విషయసూచిక.

—। 21 వ సంపుటము. ।—

ఆంధ్రసాహిత్య
పరిషత్పత్రిక.

కాకినాడ.
రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౧. { అంగీరసనామసంవత్సరము చైత్ర వైశాఖమాసములు. } సంచిక ౧.

విజ్ఞాపనము.

భగవదనుగ్రహమువలనను భాషాభిమానుల దయవలనను బండితుల సహాయమునను బరిషత్పత్రిక తనయిరువదియవసంవత్సరమును బూర్తిచేసినది. ఇరువదియొకటవ సంవత్సరము ప్రారంభ మైనది. పరిషత్తు భాషావిషయ మై చేయఁదలఁచుకొనిన కార్యములను శక్తివంచన లేక యొనర్చుచున్నది. పరిషదభిప్రాయముల నెఱిఁగినవారును దానికిఁ దగుసహాయము నొనర్చుచున్నందున, పరిషత్తెంతయుఁ గృతజ్ఞత చూపుచున్నది. అనేకులు భాషావిదులు, పండితులు, విద్యార్థులు పరిషత్పత్రికకు వ్యాసరూపమున విశేషసహాయముఁ గావించుచున్నా రని పరిషత్తు వారియెడలఁ బ్రక్రియభావముం జూపుచున్నది. ఎప్పటిరీతి నెల్లవారును, దమతమతోడ్పాటును జేయుచున్నచో ముందుముందును బరిషత్పత్రిక భాషాసేవ చేయఁగలదు. వ్యాసములు వ్రాసి పంపుచున్నవారిలోఁ జాలమంది విశేషము సంస్కృతభాషను దద్గ్రంథములం గూర్చియే వ్రాయుచున్నారు. దయతో నాంధ్రసాహిత్యవిషయమునఁగూడఁ గొంతశ్రద్ధ పుచ్చుకొని విశేషభాగ మాంధ్రసాహిత్యమును గూర్చియే వ్యాసములను బంపుచుండవలయు నని పరిషత్తు కోరుచున్నది. స్పష్టముగను, నిర్దుష్టముగను, వ్యాసములను, వ్రాయకుండుటచే మరల మే మిక్కడఁ గొంత శ్రమపడి ముద్రాక్షరశాలవారితోఁ జిక్కు పడవలసి వచ్చుచున్నది. కావున మున్ముం దట్టి శ్రమ మాకుఁ గలుగకుండఁ జేయఁగోరుచున్నాము.

పరిషత్ప్రకటితగ్రంథములనుగొనియుఁ, బత్రికాగ్రాహకు లయియు నాంధ్రమహాసీయులు స్వహస్తపరహస్తముల నీపరిషత్తును వృద్ధిచేయుచుండఁ బ్రార్థించుచున్నాము. పత్రికాపాఠకులు తమతమ చందాలను వెంటనే పంపఁగోరుచున్నారము.

వ: అ॥

మృచ్ఛకటికము.

—। కనకదండి గోపాలకృష్ణశాస్త్రిగారు-విజయనగరము ।—

ఇది చాలఁ బ్రాచీన మైన పదియంకములు కల రూపకము. శైలి చాల సులభ మైనది. వర్ణనలు స్వాభావిక మైనవిగ నుండును. ఈరూపకమందలి ప్రస్తావనను బరిశీలింప ఋగ్వేదము, సామవేదము, గణితశాస్త్రము, అశ్వశాస్త్రము మొదలగు వానిని జక్కఁగ నధ్యయనమొనరించిన శూద్రకుఁ డను క్షత్రియుఁడు దీనిని రచించె నని తెలియుచున్నది. ప్రస్తావనలోని శ్లోకముల నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

"ఏతత్కవిః కిల:—
ద్విరదేంద్రగతి శ్చకోరనేత్రః పరిపూర్ణేందుముఖ స్సువిగ్రహశ్చ
ద్విజముఖ్యతమః కవి ర్బభూవ ప్రథితః శూద్రక ఇత్యగాధసత్వః॥
ఋగ్వేదం సామవేదం గణిత మథ కలాం వైశికీం హస్తిశిక్షాం
జ్ఞాత్వా శర్వప్రభావా ద్వ్యపగతతిమిరే చక్షుషీ చోపలభ్య
రాజానం వీక్ష్య పుత్రం పరమసముదయే నాశ్వమేధేన చేష్ట్వా
లబ్ధ్వా చాయుః శతాబ్దం దశదినసహితం శూద్రకో గ్నిం ప్రవిష్టః"

పైశ్లోకములోని చివరిరెండు పాదములలోను దా నెంతకాలముజీవించెనో చెప్పినాఁడు.

కొంద ఱీతఁ డెట్లు భావి యైన తనమృత్యువును జెప్పఁగలిగినాఁడు? అది యసందర్భము కాదా? కనుక, ఎవఁడో యీ గ్రంథమును వ్రాసి యాతని ప్రతిష్ఠకొఱకయి ప్రస్తావనలో నతఁడు వ్రాసినట్లు చేర్చినాఁ డని యభిప్రాయపడిరి- కాని యట్లు వ్రాయుట విరుద్ధము గాదు. జ్యోతిష్కులద్వారా తనమృత్యువును దెలిసికొని వ్రాసి యుండవచ్చును. ఇప్పటికిని జ్యోతిష మనిన నెంత నమ్మకమో హిందువుల కందఱికిఁ దెలిసినవిషయమే.

ఇందలి నాయకుఁడు చారుదత్తుఁడు; ఇతఁడు చాలదరిద్రుఁడు, ధర్మపరుఁడును. వసంతసేన యను వేశ్యను బెండ్లియాడెను. ఈతనిదారిద్ర్యమును గవి చాల సారులు చక్కఁగ వర్ణించినాఁడు. వానిలో రెండుశ్లోకముల నీక్రింద నుదాహరించుచున్నాఁడను:—

"దారిద్ర్యాత్పురుషస్య బాంధవజనో వాక్యే న సంతిష్ఠతే
సుస్నిగ్ధా విముఖీ భవంతి సుహృదః స్ఫారీభవం త్యాపదః
సత్త్వం హ్రాస ముపైతి శీలశశినః కాంతిః పరిమ్లాయతే
పాపం కర్మచ యత్పరై రపి కృతం తత్తస్య సంభావ్యతే"
"సత్యం నమే విభవనాశకృతాస్తి చింతా
భాగ్యక్రమేణ హి ధనాని భవన్తి యాన్తి
ఏతత్తు మాం దహతి నష్టధనాశ్రయస్య
యత్సౌహృదాదపి జనా శ్శిథిలీభవంతి"

శర్విలకునకు దొంగతనమం దున్న ప్రావీణ్యమును జక్కఁగఁజూపినాఁడు-

"దేశః కోను జలావసేకశిథిలః యస్మిన్నశబ్దో భవేత్
భిత్తీనాంచ నదర్శనాంతరగతః సంధిః కరాలో భవేత్
క్షారక్షీణతయాచ లోష్టకకృశంజీర్ణం క్వ హర్మ్యంభవేత్
కస్మిన్ స్త్రీజనదర్శనం చ న భవేత్ స్యాదర్థసిద్ధిశ్చ మే"

ఇంకను వర్షర్తువు మొదలగునవి బాగుగ వర్ణింపఁబడినవి. తత్తత్పాత్రము లకుఁగూడ నాతఁడు చాల నుచితముగఁ బోషించినాఁడు. మూర్ఖుఁడగుశకారు ని పాత్రము నెంతచక్కఁగఁ బోషించినాఁడో చూడుఁడు:—

"ఝణఝణాయిత బహుభూషణశబ్దమిశ్రం కిం ద్రౌపదీవపలాయసే రామభీతా
ఏష హరామి సహసేతి యథా హనూమాన్ విశ్వావసో ర్భగినీ మివతాం
సుభద్రామ్."

"శృణోమి మాల్యగంధం అంధకారపూరితయా పునర్నాసికయా నసు
వ్యక్తముత్పశ్యామి భూషణశబ్దం"

"కథం సృగాలా ఉడ్డీయంతే వాయసా వ్రజంతి తద్యావ ద్వ్యాఘ్రో
భ్యాం భక్ష్యతే ప్రేక్ష్యతే తావ దహం పలాయిష్యే."

ఈమృచ్ఛకటికమును గూర్చి యున్న యభిప్రాయభేదమును గొంతవఱ
విమర్శించుట యప్రస్తుతము కాఁజాలను.

మహామహోపాధ్యాయ త. గణపతిశాస్త్రి గారి కొకప్పుడు కేరళదే మందు, పది యొకసముదాయముగను మూఁడు విడిగను గొత్తముగదుమూ డు రూపకములు దొరికినవి. అవన్నియు గ్రంథకర్తనామముతో శూన్యము యున్నవి కాని శ్రీశాస్త్రిగారు కొన్ని హేత్వాభాసలచే వానిలో రెండుమూ

డింటిని భాసునివిగ నిశ్చయించిరి. వానితోఁ గూడ దొరుకుటచే వానినిగూడ భాసునికే యంటఁగట్టిరి, కాని, యవి యన్నియుఁ గూడ వేడుకసమయములందుఁ జూపఁబడు చిన్నచిన్న కృతు లనియు, ఆయానాటకములనుండి తీయఁబడిన శ్లోకములచేతను, వాక్యములచేతను, భావములచేతను గూర్పఁబడిన వనియు వాని నామమాలాగ్రముగఁ జదివినవారికిఁ దట్టక మానదు. ఇప్పటికీకేరళదేశములో నట్టియాచార మెక్కుడుగ నున్న దఁట.

ఇట్టి యాకృతులలోఁ జారుదత్త మనునాలుగంకములు గల కృతి యొకటి గలదు. అది మృచ్ఛకటికములోని మొదటి నాలుగంకములతో సరిపోవుచున్నది. ఒక్కయానుపూర్వియే గలశ్లోకములు వాక్యములు కూడ రెండింటిలోను సరిగ నున్నవి. చారుదత్తములో మాత్రము కొన్ని మృచ్ఛకటికములో నున్నశ్లోకములు విషయము మాత్రము కానరావు. మొత్తమువిూఁద రెండింటికి నొకఁడే కర్త యనుట కేమియు సందేహము లేదు. ఇది చూచి శ్రీశాస్త్రిగారు భాసుఁడు వ్రాసిన చారుదత్తమును జూచి శూద్రకుఁడు దానినే యూఁతగాఁ గొని కొన్నివర్ణనలఁ బెంచి యింకొక యాఱంకములు గల్పించినాఁ డని నిరూపించిరి. "కీతు" మహాశయుఁడు కూడ శ్రీ శాస్త్రిగా రుపపాదించిన విషయమునే యనువదించినాఁడు. కాని బాగుగ మృచ్ఛకటికమును, చారుదత్తమును విమర్శించి చూచిన మహాశయుల కీవిషయము సత్యేతర మని తోఁపక మానదు. ఈక్రింద నుదహరింపఁబడిన యుభయగ్రంథసందర్భములచేతను మృచ్ఛకటికములోని భాగమే చారుదత్త మనియు, చారుదత్తము నూఁతగాఁ గొని మృచ్ఛకటికము వ్రాయఁబడలే దనియుఁ జారుదత్తము భాసునికృతిగాదనియు స్పష్టపడఁగలదు.

i భాసునికృతు లని శ్రీశాస్త్రిగారు ప్రకటించిన వాని కన్నింటికిని మొదట "నాంద్యంతే సూత్రధారః" అను తరువాత మంగళశ్లోకము వ్రాయఁబడియుండుటయుఁ జివర భరతవాక్యము వ్రాయఁబడి యుండుట యు లక్షణ మైయున్నది. చారుదత్తము మాత్ర మట్లు లేదు. మొదలును, జివరయు లేకుండఁగ నున్నది. మంగళవాక్యము లేదు మధ్యగ; సమాప్తి పొందింపఁబడినటుల భరతవాక్యముకూడఁ జివర లేదు. దీనినిబట్టి చూడ దేనిలోనుండియో తీయఁబడిన యొక భాగ మని యూహ ప్రతివారికిని గలుగకమానదు. కనుక మృచ్ఛకటికలోనిభాగమే చారుదత్తము.

ii అన్నికృతులకుఁగూడఁ బ్రస్తావన చాలఁ జిన్నదిగ నుండుట కూడ నొకలక్షణము. చారుదత్తములో మాత్ర మట్లు గాక యితర మైన పంద్రెండు కృతులలో నున్న ప్రస్తావనకన్న రెట్టిం పున్నది. ఇతరకృతుల ప్రస్తావనలకంటె నిందు వివిధవిషయములు గూడఁ బ్రస్తావింపఁబడినవి. ఈపంద్రెండుకృతులలోఁ గొన్నిటిలో, చారుదత్తమందలి ప్రస్తావనలో నాల్గవవంతు కూడ లేదు. దీనిని బట్టి చూచినను భాసకృతులకన్న భిన్న మగుచున్నది. మృచ్ఛకటికములోని ప్రస్తావనయే గ్రంథకృన్నామాదులుతీసివేయఁబడి క్లుప్తపఱుపఁబడినట్లుతోఁచు చున్నది.

iii వామనుఁడు కావ్యాలంకారసూత్రవృత్తిలో

"శరచ్చంద్రాంశుగౌరేణ వాతావిద్ధేన భామిని
కాశపుష్పలవేనేదం సాశ్రుపాతం ముఖం కృతమ్".

ఈశ్లోకమును స్వప్నవాసవదత్తమునుండియు

"యోభర్తృపిండస్య కృతే నయుధ్యేత్"

ఈపాదమును ప్రతిజ్ఞాయౌగంధరాయణమునుండియు నుదాహరించుచు చారుదత్తము భాసునిదే యైనచో దానిలోని శ్లోకము నేయుదాహరింపక శూద్రకుని మృచ్ఛకటికలోనుండి యెత్తి వ్రేలవ్రాయును.

"యాసాం బలి ర్భవతి మద్గృహదేహలీనాం
హంసైశ్చ సారసగణైశ్చ విలుప్తపూర్వః
తాస్వేవ పూర్వబలిరూఢయవాంకురాసు
బీజాంజలిః పతతి కీటముఖావలీఢః"

ఈశ్లోకము గొంతవఱకుఁ జారుదత్తమును గూడ ననుసరించుచున్నను శూద్రకునిదే యనవలయును. ఏలన:— వామనుఁడు మఱియొకచోట:—

"ద్యూతంహినామ పురుషస్య అసింహాసనం రాజ్యం"

ఈవాక్యము నుదాహరించినాఁడు. ఇది మృచ్ఛకటికమందు మాత్రమే యున్నది. చారుదత్తమందుఁ గానరాదు, మఱియు వామనుఁడు—

"ఘటనాశ్లేషః"; 4 సూత్రము 3 అధికరణం 2 అధ్యాయం.

ఈసూత్రమును వ్యాఖ్యానముచేయుచు

"శూద్రకాదిరచితేషు ప్రబంధేషు అస్య భూయాన్ ప్రపంచో దృశ్యతే"

అని మెచ్చునట్లు శూద్రకునే స్తుతించియున్నాఁడు, కనుక వామనుఁడు

చారుదత్తము ప్రమాణముగాఁ గొని దానిలోని శ్లోకము నుదాహరింపఁబో వుటచే నాతనియాశయము చారుదత్తము మృచ్ఛకటికలోనుండి తీసి వ్రాయఁ బడినయదియే యని మన మూహింపవలయును. కనుక మృచ్ఛకటికమునుండి చారుదత్త మెత్తి వ్రాయఁబడె ననుట కేమియు సందేహము లేదు.

iv మఱియు మృచ్ఛకటికములో నున్న యన్ని భాగములును చారుదత్త మునఁ గానరావు. కాని చారుదత్తములో నుండి మృచ్ఛకటికములో లేనివిష యము లేమియును లేవు. దీనికిఁ గారణ మేమో విచారింతము. మృచ్ఛకటిక ములోని మొదటినాలుగంకములను వేడుకగా నుత్సవసమయములందుఁ జూపు టకుఁ దీయఁబడినవై యందలి ముందుకథాసందర్భమున కుపయోగించెడి విష యము లెక్కువగా నున్నవర్ణనశ్లోకములు, మొదలగునవి కూడ విడిచిపెట్టఁబ డినవి. అందు ముందుకథ కుపయోగించెడునట్టివియు, చారుదత్తమున లేనట్టివి యు విషయము లీక్రిందివి:—

i "రోహసేనవృత్తాంతము" ఈపాత్ర ముందంకములలో ముఖ్యముగ నుపయోగించునది.

ii "ఆర్యకవృత్తాంతము" ఇదియు ముం దుపయోగించెడిదే"

iii సంవాహకుఁడు శ్రమణకుఁడనగుదు నని వసంతసేనతోఁ జెప్పి యట్ల గుట-ఈశ్రమణకుఁడు శకారుఁడు వసంతసేనను జంపినప్పు డుపయోగించును.

ఇంకను గొన్నిముందుకథ కుపయోగింపక పోయినను దీసివేయఁబడినవి. క్లుప్తముగనుండుటకొఱకుఁ గొన్నిటి నిట నుదాహరించుచున్నాఁడను.

మాథురద్యూతకరదర్దురకాది ప్రవేశము వారిజూదము మొదలగునవి.

అంకములలో మృచ్ఛకటికములోకంటెఁ జారుదత్తములోఁ గొన్నిశ్లోక ములు తగ్గింపఁబడినట్లు చెప్పియుంటిమి. ఏయంకమున కెన్ని తగ్గింపఁబడిన వన మొదటి యంకములో 29, రెండవయంకములోఁ బూర్తిగను, మూఁడవయంక మున 11, నాల్గవయంకమున 26 విడిచిపెట్టఁబడినవి.

v మఱియుఁ జారుదత్తమునందలి యీచివరిభాగ మసంపూర్తిగ నెటు లున్నదో చూడుఁడు:—

గణికా:—ఏహి ఇమ మలంకరణం గృహీత్వా ఆర్యచారుదత్త మే వాభిసరి ష్యావః

చేటీ:—అజ్జుకే తథా! ఏతత్పున రభిసారికా సహాయభూతం దుర్దినమున్నమితం

గణికా:—మూఖలు వర్జయ

చేటీ:—ఏ త్వేత్వజ్జుకా(నిష్క్రాంతే)

చతుర్థోంకః అవసితం చారుదత్తం.

వసంతసేన చారుదత్తుని దగ్గఱకు వెళ్లుటకుఁ బ్రయాణ మగుచున్నటుల ఆకాశము మేఘాచ్ఛాదితమయినటుల సూచింపఁబడినది. ఈవిషయము ముందు గ్రంథమున కెక్కుడు సందర్భించియున్నది. స్వతంత్ర గ్రంథమే యైనచో నిట్లుం డదు. చివర నిట్లసంపూర్తిగ నుండి ముందుకథకు ద్యోతకముగ నుండుటచేతను మొదట మంగళవాక్యము లేకపోవుటచేతను చారుదత్తము మృచ్ఛకటికము లోని భాగమనుట కేమియు సందేహము లేదు. చారుదత్త మింకను నున్నద నుటకుఁ గూడ వీలు లేదు. "అవసితం చారుదత్తం" అని చివర నున్నది.

vi ఈపదుమూఁడుకృతులలో నార్ష ప్రయోగములుండుకతననివన్నియుఁ బాణినికన్న పూర్వము రచింపఁబడిన వనియుఁ గొన్ని భాసుని వగుటచేత వాని తో సమ మున్నవానినిగూడ భాసుఁడే రచించె నని చెప్పినవారి హేతువు లా భాసములే. ఏలన, వానిలోఁ బ్రయోగము లార్షములు కావు. అవి యన్నియు విమర్శించి చూచిన వ్యాకరణజ్ఞానము లేనివారిచే వ్రాయఁబడినట్లు తోఁచును అట్లు వ్యాకరణజ్ఞానము లేకుండుటచేత వ్రాయఁబడిన తప్పులన్నియు నార్ష ప్ర యోగము లైనచోఁ గాళిదాసాదులు కూడఁ బాణినికన్నఁ బ్రాచీనులు కా లసివత్తురు, తరువాత వట్టియార్ష ప్రయోగము కూడ నీచారుదత్తమున నొక్క యున్నది. వ్యాకరణజ్ఞానహీనులచేఁ గూర్పఁబడినను జాలవఱకు మృచ్ఛక కము ననుసరించుటచేఁ దప్పు లెక్కువ లేకపోయినవి.

vii శైలికూడ రెండిటియందు సమముగనే యున్నది. కొంచెము భే ము మార్పుచేసిన వానియజ్ఞతచే మాత్రము కలిగియున్నను విశేషము లేద

ప్రాకృతమునుబట్టి చూచినను దేలుటలేదు. ప్రాకృతము దెలిసిన డితులు ప్రాచీనమైన దని కొందఱు నవీనమైన దని కొందఱు ననేకవిధములు జెప్పుచున్నారు, గాన, ప్రాకృత మీవిషయమున నంత యుపయోగింపదు.

viii మొదటియంకమందలి చెప్పఁబడిన యీ-

"పాపంకర్తుశ్చ యత్నైరపి కృతం తత్తస్య సంభావ్యతే".

అనువాక్యముచే ముందు చారుదత్తునకు రాఁబోవు వసంతసేనావ షయకమయిన యపవాదము సూచింపఁబడుచున్నది. కనుక, చారుదత్త

పూర్తియయిన గ్రంథ మనుటకు వీలులేదు. ఇది తప్పక మృచ్ఛకటికనుండి యుద్ధృతమయిన దనుటసాహసము కాఁజాలదు. శ్రీశాస్త్రిగారి కెట్లు స్వతంత్ర గ్రంథమని తట్టెనో తెలియకున్నది.

ఈమహాకవికాలమును సరిగఁ దెలిసికొనుటకుఁ దగిన ప్రమాణములు కానరావు. ఐనను లభించినవానిలోఁ గొంతవఱకు విమర్శింతము.

తొమ్మిదివ శతాబ్దపువాఁ డైనకులశేఖరవర్మ తన తపతీసంవరణములో "శూద్రక కాళిదాస హర్షదండి ప్రభృతీనామ్" అని చెప్పియున్నాఁడు. కనుక శూద్రకుఁడు కాళిదాసుకన్న పూర్వుఁడని తోఁచుచున్నది. ప్రాకృతము, సంస్కృతము కూడ శూద్రకునిది కాళిదాసుకన్న ప్రాచీనుఁ డని సూచించుచున్నవి.

మఱియు, కాళిదాసు 4 వ శతాబ్దపువాఁడు-అతఁడు తనమాలవికాగ్నిమిత్రమందు సౌమిల్లకుని గీర్తించినాఁడు. కనుక సౌమిల్లకుఁడు 3 వ శతాబ్దపువాఁ డయి యుండవచ్చును. అట్టి సౌమిల్లకుఁడు శూద్రకుని గీర్తించియున్నాఁడు. కావున శూద్రకుఁడు 2 వ శతాబ్దమునకు జీవించియుండవచ్చును.

ఈశూద్రకుఁడు, కాదంబరిలోను, దశకుమారచరితములోను కథాపురుషుఁడుగ వర్ణింపఁబడియున్నాఁడు-మఱియు నీతఁడు నూఱేండ్లమీఁదఁబదిదినములు జీవించినట్లు తన ప్రస్తావనలోఁ జెప్పినాఁడు. ఇవన్నియుఁ జూ కీతు మహాశయుఁడు-శూద్రకుఁ డనువాఁడు లేఁడు, ఇతఁడు కథాపురుషుఁడు, ఎవరో గ్రంథమును వ్రాసి యీపేరు నటఁ జేర్చినారని యభిప్రాయపడినాఁడు.

కాని యీవిషయ మెంతయు విశ్వసనీయము కాదు. ఏలన, వామనుఁడు "ఘటనాశ్లేషః" అనుసూత్రమునకు వృత్తి వ్రాయుచు శ్లేషలో శూద్రకుఁడు నిపుణుఁ డని చెప్పినాఁడు.

మఱియు 9వ శతాబ్దపు కులశేఖరవర్మకూడ శూద్రకుని గవిగాఁ గీర్తించినాఁడు.

"శూద్రక కాళిదాసహర్షదండి ప్రభృతీనామ్" అని, కనుక కథాపురుషుఁడు గాని వాస్తవిక మైన శూద్రకుఁడు లేఁ డనిన కీతుమహాశయునిమాట యెంతయు విశ్వసనీయము కాఁజాలదు.

———

అనర్ఘరాఘవము.

— చేబోలు సుబ్రహ్మణ్యశర్మగారు-కొవ్వూరు. —

ఈ గ్రంథము రచించినవాఁడు భట్టమురారి యను కవితల్లజుఁడు. ఇందలి కథ రామాయణకథ. ఇది దృశ్యకావ్యము. రాముని బాల్యము మొదలు పట్టాభిషేకాంతమువఱకు నిం దితివృత్త మున్నది. ఈతనితండ్రి శ్రీభట్టవర్ధనుఁడు. తల్లి తన్తుమతీదేవి. గోత్రము మౌద్గల్యాయనగోత్రము. ఇతనికి బాలవాల్మీకి యనుబిరుదు గలదు.

గ్రంథాన్తమందు "భట్టమురారేః కృతిరనర్ఘరాఘవం నామ నాటకం సమాప్తం" అనుటవలన మురారిచే నితర గ్రంథములు కొన్ని చేయఁబడిన వని తెలియుచున్నది. అవి యేవియో కానరాకున్నవి.

కాని మీమాంసశాస్త్రములో భాట్టప్రాభాకరమతములకంటె భిన్నమగుమతమును మురారి స్థాపనచేసె నను లోకోక్తినిబట్టి చూడ మీమాంసశాస్త్రములో నొక గ్రంథమును జేసె నని యూహింప వీలగు.

మఱియు నాలంకారికులు "వైదర్భీ, గౌడీ" అని రెండురీతులనే యొప్పి రని యు లోకోక్తిగలదు. ఇతఁడు "పాంచాలీ"రీతిని స్థాపనచేసె నను లోకోక్తి యుం గలదు. వీనిని బరీక్షింపఁ నితఁడు, అలంకారశాస్త్రమున నొక గ్రంథము రచించినట్లు తోఁచుచున్నది.

ఈతనికవనమం దుండు కొన్నిచమత్కారములను మాత్రము వివరించెదను. ఈతనిదృశ్యకావ్యమును బండితులు గొప్పగ నెన్నుదురు. ఎందు కనిన శాస్త్రములను గొన్నింటిని జదివినవారికే కాని యితరుల కన్వయించుట కష్టముకాన-వ్యాకరణాదిశాస్త్రముల మర్యాదలతోఁ గవనముఁ జెప్పెనుగాన— ఈకవితల్లజుఁ డనేకశాస్త్రములయందుఁ బండితుఁడని చెప్పవచ్చును.

పరిహాసభావ:—

ప్రథమాంకము । విశ్వామిత్రః సోత్ప్రాసమ్ ।

"కిం చాజస్రమఖార్పితేన హవిషా సంఫుల్లమాంసోల్లస
త్సర్వాంగీణవలీవిలుప్తనయనవ్యూహాః కథంవర్తతే"

ఇందలిభావము నవ్వును బుట్టించుచున్నది- కావునఁ బరిహాసభావ యనవచ్చును.

చతు- అం. 14 శ్లో. తరువాతగద్యలో "అహో స్థవిరభల్లూకస్య పరిహాసకుశలతా" అని కలదు. ఇదియుఁ బరిహాసభాషయనఁదగును.

ద్వి. అం. 7 శ్లో. ఉత్సారథో భూషణమస్థిమాలా భస్మాంగరాగో గజచర్మవాసః।
ఏకాలయస్థేపి ధనాధినాథే సఖ్యౌ దశేయం త్రిపురాన్తకస్య.

ఇట్టియీశ్వరున కిట్టిదశవచ్చిన దనిచెప్పుటచే నిక్కడఁ గొంత యాశ్చర్యము కలుగుచున్నది. ఇది వేళాకోళముగా మాటలాడుటచేఁ బరిహాసభాషయనవచ్చును.

ద్వి. అం. 14 శ్లో. తత్రాద్యకృష్ణపూలకోపనయనక్లేశా చ్చిరద్వేషిభిః
శ్మైర్ధ్యావత్సతిరీ విహాస్య వటుభిః సోల్లుంఠ మాలభ్యతే.

ఇక్కడ విద్యార్థులభావము కవిచేఁ జక్కఁగ వర్ణింపఁబడుటచేఁ బరిహాసభాషయనఁదగియున్నది. ఇటువంటివి చాలఁగలవు. కొన్ని మాదిరికిఁజూపితిని.

శాస్త్రపరిభాషలు:—

చతు. అం. 42 శ్లో. క్రిందున. క్రియాసమభిహారస్య.

చతు. అం. 44 శ్లో. ఆకృతిగణః. సాధకతమం.

తృ. అం. 57 శ్లో. క్రిందున విద్యావృద్ధసయోగాద్బహిరంగాని.

చతు. అం. 11 శ్లో. క్రిందున-బ్రాహ్మణాదేశోపి స్థానివద్భావేన తు త్రధర్మం"

ఈ పైనాల్గుచోట్ల వ్యాకరణశాస్త్రపరిభాషలు. ఇట్టివి చాలఁ గలవు. దిఙ్మాత్రము చూపఁబడినవి.

ద్వి. అం 62 శ్లో. యదధికరణం_మీమాంస.

ద్వి. అం. 8 శ్లో. క్రిందిగద్య. చతురక్షరోపిరాక్షసశిక్షాసిద్ధమంత్రః—
మంత్రశాస్త్రపరిభాష.

ఇట్లనేకశాస్త్రపరిభాషలను వాడుటగలదు. విస్తరభీతిచే విరమింతును.

ఇతరకవిచ్ఛాయలు:—

కష్టావేధవ్యథాకష్టో	శ్లో॥ ఔత్సుక్యమాత్ర మవసాదయతి ప్రతిష్ఠా
నిత్యం చ వహనక్లమః	క్లిశ్నాతి లబ్ధపరిపాలనవృత్తి రేవ
శ్రవణానా మలంకారః	నాతిశ్రమాపనయనాయ నచశ్రమాయ రాజ్యంస్వ
కపోలస్యతుకుండలమ్.	హస్తధృతదండమివాతపత్రమ్. శాకుంతలము.
అనర్ఘరాఘవము.	

ఉత్తరచరితలో వసిష్ఠుఁ డెట్లష్టావక్రునిచేత రామునకు సందేశ మంపెనో

అనర్ఘరాఘవము.

— చేబోలు సుబ్రహ్మణ్యశర్మగారు-కొవ్వూరు. —

ఈ గ్రంథము రచించినవాఁడు భట్టమురారి యను కవితల్లజుఁడు. ఇందలి కథ రామాయణకథ. ఇది దృశ్యకావ్యము. రాముని బాల్యము మొదలు పట్టాభిషేకాంతము వఱకు నిం దితివృత్త మున్నది. ఈతనితండ్రి శ్రీభట్టవర్ధనుఁడు. తల్లి తన్తుమతీదేవి. గోత్రము మౌద్గల్యాయనగోత్రము. ఇతనికి బాలవాల్మీకి యనుబిరుదు గలదు.

గ్రంథాంతమందు "భట్టమురారేః కృతిమనర్ఘరాఘవం నామ నాటకం సమాప్తం" అనుటవలన మురారిచే నితరగ్రంథములు కొన్ని చేయఁబడిన వని తెలియుచున్నది. అవి యేవియో కానరాకున్నవి.

కాని మీమాంసశాస్త్రములో భాట్టప్రాభాకరమతములకంటె భిన్న మగుమతమును మురారి స్థాపనచేసె నను లోకోక్తినిబట్టి చూడ మీమాంసశాస్త్రములో నొక గ్రంథమును జేసె నని యూహింప వీలగు.

మఱియు నాలంకారికులు "వైదర్భి, గౌడీ" అని రెండురీతులనే చెప్పి రని యు లోకోక్తిగలదు. ఇతఁడు "పాంచాలీ" రీతిని స్థాపనచేసె నను లోకోక్తియుం గలదు. వీనిని బరీక్షింపఁ నితఁడు, అలంకారశాస్త్రమున నొక గ్రంథము రచించినట్లు తోఁచుచున్నది.

ఈతనికవనమం దుండు కొన్నిచమత్కారములను మాత్రము వివరించెదను. ఈతనిదృశ్యకావ్యమును బండితులు గొప్పగ నెన్నుదురు. ఎందు కనిన శాస్త్రములను గొన్నింటిని జదివినవారికే కాని యితరుల కన్వయించుట కష్టముకాన-వ్యాకరణాదిశాస్త్రముల మర్యాదలతోఁ గవనముఁ జెప్పెనుగాన— ఈకవితల్లజుఁ డనేకశాస్త్రములయందుఁ బండితుఁడని చెప్పవచ్చును.

పరిహాసభాషః—

ప్రథమాంకము । విశ్వామిత్రః సోత్ప్రాసమ్ ।

"కిం చాజస్రమఖార్పితేన హవిషా సంఫుల్లమాంసోల్లస
త్సర్వాంగీణవలీవిలుప్తనయనవ్యూహాః కథంవర్తతే"

ఇందలిభావము నవ్వును బుట్టించుచున్నది- కావునఁ బరిహాసభాష యనవచ్చును.

చతు- అం. 14 శ్లో. తరువాతిగద్యలో "అహో స్థవిరభల్లూకస్య పరిహాసకుశలతా'' అని కలదు. ఇదియుఁ బరిహాసభాషయనఁదగును.

ద్వి. అం. 7 శ్లో. ఉత్సారథో భూషణమస్థిమాలా భస్మాంగరాగో గజచర్మవాసః।
ఏకాలయస్థేపి ధనాధినాథే సఖ్యా దశేయం త్రిపురాన్తకస్య.

ఇట్టియీశ్వరున కిట్టిదశవచ్చిన దనిచెప్పుటచే నిక్కడఁ గొంత యాశ్చర్యము కలుగుచున్నది. ఇది వేళాకోళముగా మాటలాడుటచేఁ బరిహాసభాష యనవచ్చును.

ద్వి. అం. 14 శ్లో. తత్త్వాద్య కృత్స్నపూలకోపనయనక్లేశా చ్చిరద్వేషిభి
శ్శైథ్యావత్సలరీ విహస్య వటుభిః సోల్లుంఠ మాలభ్యతే.

ఇక్కడ విద్యార్థులభావము కవిచేఁ జక్కఁగ వర్ణింపఁబడుటచేఁ బరిహాస భాషయనఁదగియున్నది. ఇటువంటివి చాలఁగలవు. కొన్ని మాదిరికిఁజూపితిని.

శాస్త్రపరిభాషలు:—

చతు. అం. 42 శ్లో. క్రిందున. క్రియాసమభిహారస్య.
చతు. అం. 44 శ్లో. ఆకృతిగణః. సాధకతమం.
తృ. అం. 57 శ్లో. క్రిందున విద్యావృద్ధసమోగాద్యహిరంగాని.
చతు. అం. 11 శ్లో. క్రిందున-బ్రాహ్మణాదేశోపి స్థానివద్భావేన తృత్రధర్మం"

ఈ పైనాల్గుచోట్ల వ్యాకరణశాస్త్రపరిభాషలు. ఇట్టివి చాలఁ గలవు. దిఙ్మాత్రము చూపఁబడినవి.

ద్వి. అం 62 శ్లో. యదధికరణం_మీమాంస.
ద్వి. అం. 8 శ్లో. క్రిందిగద్య. చతురక్షరోపిరాక్షసశిరొసిద్ధమంత్రః—
మంత్రశాస్త్రపరిభాష.

ఇట్లనేక శాస్త్రపరిభాషలను వాడుటగలదు. విస్తరభీతిచే విరమింతును.

ఇతరకవిచ్ఛాయలు:—

కష్టావేధవ్యథాకష్టో శ్లో॥ ఔత్సుక్యమాత్ర మవసాదయతి ప్రతిష్ఠా
నిత్యం చ వహనక్లమః క్లిశ్నాతి లబ్ధపరిపాలనవృత్తి రేవ
శ్రవణానా మలంకారః నాతిశ్రమాపనయనాయ నచశ్రమాయ రాజ్యంస్వ
కపోలస్యతుకుండలమ్. హస్తధృతదండమివాతపత్రమ్. శాకుంతలము.

అనర్ఘరాఘవము.

ఉత్తరచరితలో వసిష్ఠుఁ డిట్లష్టావక్రునిచేత రామునకు సందేశ మంపెనో

యన్లే యనర్ఘరాఘవములోను వసిష్ఠుఁడు వామదేవునిచే దశరథునకు సందేశ మంపెను.

అనర్ఘరాఘవము. ధర్మశ్ఛాయంకులస్య తే గృహాత్ప్రతినివర్తన్తే పూర్ణకామాయదర్థినః॥	శ్లో॥ జామాతృయజ్ఞేన వయం నిరుద్ధాః త్వం బాలవే వాసి నవంచ రాజ్యం। యుక్తః ప్రజానా మనురంజనే స్యాః స్వస్మాద్యశో యత్పరమం ధనంవః. ఉత్తర-
వాచమేషా మృషీణాంహి శాస్త్రమేవానువర్తతే అనర్ఘరాఘవము.	శ్లో॥ ఋషీణాం పునరాద్యానాంవాచ మర్థోనువర్తతే.　　ఉత్తరరామ.
	ప్ర. అం. 39 శ్లో॥ క్రిందుగద్య.
తృ. అం. 16 శ్లో॥ నిర్తా...మమా ర్థవాదః	రామః- అర్థవాదపేమః.
తృ. అం. 14 శ్లో॥ మేధ్యావత్సతరీ విహాస్యవటుభిస్సోల్లుంఠ మాలభ్యతే.	చతు. అం. 1 వ శ్లో॥ క్రిందుగద్య. "తేనహ్యాగచ్ఛతైవపావరాకీకపిలాబలా స్సృత్యమడమడాయితా"

ఇట్లనేకమైన యితరకవిచ్ఛాయలు గలవు. కొన్నిమాత్రము చూపఁ బడినవి.

మురారి మూఁడవత్రోవను ద్రొక్కెను:—

ఈలోకోక్తి ననేకవిధములుగ సాధింపవచ్చును. కొన్నివిధములు చూపు చున్నాఁడను.

(1) భాష- లోకములోఁ గావ్యభాష, నాటకభాష, యని రెండు తెఱంగులుగఁ గన్పట్టుచున్నది. నైషధము, ఉత్తరరామచరితము, ఈరెంటియందు భాషలను గావ్యనాటకభాష లని వాడుదురు. నాటకభాష యన దృశ్యమునకు యోగ్యమైన దనియుఁ గావ్యభాష యన శ్రవ్యమునకు యోగ్యమైన దనియుఁ జెప్పఁబడుచున్నది. ఈయనర్ఘరాఘవమునం దున్నభాష పైఁజెప్పిన రెండువిధములుగ నున్నది. దృశ్యకావ్య మని పేరిడి శ్రవ్యభాషను, దృశ్యభాషను, కలిపి చెప్పుటచే నితనియనర్ఘరాఘవమునకు మఱొక పేరు పెట్టవలసియుండుటచే నీలోకోక్తి పుట్టె నని యందురు.

(2) మీమాంసశాస్త్రములో భాట్టప్రాభాకరమతములు రెండు గలవని యు వానికంటె భిన్న మగుమతమును మురారి స్థాపన చేసె ననియుఁ గను కనే యీలోకోక్తి పుట్టె ననియుం జెప్పుదురు.

(3) లోకమున "వైదర్భి, గౌడి" యను నీరెండురీతులే యున్న వని యు, మురారికవి "పాంచాలి" యను మఱొకరీతి నొప్పె ననియుఁ గాన నీలోకోక్తి పుట్టె ననియుఁ జెప్పుదురు.

(4) తృతీయఃపంథ-యనుదాని యర్థము పెడత్రోవ త్రొక్కుట యని చెప్ప వలసియున్న దని తోఁచుచున్నది.

"నివృత్తిత్యూహ ముపాస్మహే భగవతః కౌమోదకీలక్ష్మణః
కోకప్రీతిచకోరపారణపటుజ్యోతిష్మతీలోచనే"

ఇచ్చటఁ గవి గ్రంథాదిని నేత్రములకు నమస్కారము చేసెను.

కవులు సాధారణముగఁ బాదములకు, వ్యక్తికి నమస్కరించుట చూచు చుంటిమి. కాని, యిట్లు నేత్రనమస్కారము చేయుటచేఁ గవి స్వతంత్రతతోఁ బెడత్రోవను ద్రొక్కెను గాన నీలోకోక్తి పుట్టె నన వచ్చును. మఱియు "జాతాః లూతాతన్తువితానవర్తుల మితో బింబం దధచ్చంద్రమాః (ద్వి 2 శ్లో॥) ఇక్కడ సాలిగూడుతోఁ బోల్చి చంద్రబింబమును జెప్పుటచే నిదికూడఁ బెడత్రోవయే.

"అయ మపి ఖరయోషిత్కర్ణకాషాయమీషత్'' (ద్వి-44) ఇక్కడ నాఁడుగాడిద చెవివలె నని చెప్పుటయుఁ బెడత్రోవ త్రొక్కుటయే.

రఘురాముఁడు:—

"త్రయస్త్రింశత్కోటిత్రిదశమయమూర్తే ర్భగవత
స్సహస్రాంశో ర్వంశే జయతి జగదీశో దశరథః" (తృ. 2)

ఈశ్లోకమువలనను,

యే చత్వారో దినకరకులక్షత్రసంతానమల్లీ
మాలామ్లాన స్తబకమధుపా జజ్ఞిరే రాజపుత్రాః'' (తృ. 21)

దీనిచేతను మహాకులీనత, (ఆభిజాత్యము) అను మహానాయకగుణము కన్పించుచున్నది.

రామః- శ్రుత్వా సక్రోధసంభ్రమ ముత్థాయ సవినయ మంజలిం బద్ధ్వా జగద్గురో గాధినందన—

శ్లో॥ దశరథకులే సంభూతం మా మవాప్య ధనుర్ధరం
దినకరకులాస్తంధీ కోయం కళంకనవాంకురః
ఇతి హి వనితా మేనాం హన్తుం మనోవిచికిత్సతే
యదధికరణాం ధర్మస్థేయం తదైవ వచాంసి నః'' ఇతి ప్రణిపత్య మాశ్రైష్ట తపోధనాః!" అని రాముఁ డనియెను. ఇట్టిరామవచనములంబట్టి చూచిన రాముని యొక్క ధర్మశాస్త్రాలోచన స్పష్ట మగుచున్నది. స్త్రీవధయం దిష్టము లేనివానిగఁ జూపించుటచే ధర్మశాస్త్ర, దయ మొదలగునవి స్పష్టమగుచున్నవి. మఱియు గురువగు విశ్వామిత్రునియందు భక్తి వ్యక్తము.

చతు. అం. 46 శ్లో॥ క్రిందిగద్య. ''రామః-నవై లక్ష్యస్మితం ప్రసీద భగవన్ నయే వాయం యౌవనా దర్వాచీనే నిరపరాధమధురవయసి వర్తమానో యాని కాని చి దక్షరాణి ప్రలపతి''- ఇట్లనుటచేఁ బరశురామునియందు భక్తి, లక్ష్మణునితప్పు తెలిసికొనఁగల శక్తి, రామునియందుఁ గన్పట్టుచున్నవి. లోకములోఁ దమపిల్లలు వీథులలో నల్లరిచేసినప్పుడు తాము వెళ్ళి మాపిల్లలు తెలియక చేసిరి కోపపడకుండీ యన్నట్లు రామునిచే ముద్దుగఁ బల్కించెను.

చతు. అం. 74 వ శ్లో॥ క్రిందిగద్య. రామః- సరోషం నేపథ్యాభిముఖః- అః కోయం వత్స! అద్యతనస్తే దుర్వినయ ప్రరోహః య గ్గురూ నపి క్షేప్త్రీకరోషి'' అని రాముఁ డనును. దీనిచే రాముఁడు గురుతిరస్కారము నొప్పనివాఁ డని స్పష్టము. పున శ్నేపథ్యే, ఆర్య తూష్ణీమస్మి క్షమస్వ, జామదగ్న్య నియన్త్రితోహ మార్యేణ—లక్ష్మణుఁ డిట్లనుటచే రాముని గొప్ప కన్పించుచున్నది.

పం. అం. 32. శ్లో॥గద్య. లక్ష్మ—సాధుదర్శినీ బుద్ధి రార్యస్య—ఇట్లనుటచే రాముని బుద్ధికుశలత కన్పించుచున్నది.

మ. అం. 5 శ్లో॥ గద్య. మాల్య—సహాస్యం, కిముచ్యతే యావద్దివ్యభావాహిగుణో విజిగీషూణా ముదాత్తతా విశేషేణ పునరయం రామభద్రః॥ ఇట్లనుటచే రామునిగుణవిశేషములు సువ్యక్తములు.

స. అ. 10 శ్లో॥ రా- దేవి, క్షుణ్ణే నిశాచరపతౌ రవిబింబవర్తి తాతా మయా దశరథన్వయమేదదృష్టః॥ తస్యాజ్ఞయా రఘుపురీం ప్రహితః పురైవ రాజ్యాభిషేకవిధిసంభృతయే హనూ మాన్॥ ఇట్లనుట చే రాముఁడు

కేవలము దశరథాజ్ఞానుసారిగనే కనుపట్టుచున్నాఁడు, కాని, స్వార్థపరుఁడుగ నున్నాఁడని చెప్పవీలులేదు.

స. అం. 122 శ్లో॥ గద్య. సుగ్రీవవిభీషణౌ సానురాగం, అత్ర భగవతః పార్వతీజీవితేశ్వరస్య ధను రన్తేవాసినా ఽజగవభార్గవౌ భవతో భంజత స్పృహాపాంశుక్రీడాదీర్ఘసఖీయం వీరలక్ష్మ్యాః॥ అని వారిద్ద అనిన తరువాత—

రామః—సలజ్జస్మితం—అన్యతో దర్శయన్, అని రామునిచేతఁ గవి పల్కించెను. ఇట్లు పల్కించుటచే ననాత్మశ్లాఘాపరాయణుఁడుగఁ గన్పించుచున్నాఁడు రాముఁడు. (సశే)

శ్రీ

త్రిశిరగిరీశశతకము.

తి. సు. మురుగేశ పిళ్లైగారు-వడగరై—

కందపద్యములు.

శ్రీమాతృభూత శంకర, కామితఫల దోర్ధ్వకామ కామవిరామా
సోమార్ధమౌళి సోమా, శ్రీమహితామృతనిధాన త్రిశిరగిరీశా! ౧
భూమీరథ చాపీకృత, హేమాద్రి సుగంధికుంతలేశ తవాంఘ్రిన్
నేమమునఁ గొలిచి నీపయి, దీమసమునఁ గృతిరొనర్తుఁ ద్రిశిరగిరీశా! ౨
గంగాధర! కొలుతున్ మా, తంగాస్యున్ వీరభద్రు ధరణీధరపు
త్రిం గార్తికేయు శైలా, దిం గామితఫలము వడయఁ ద్రిశిరగిరీశా! ౩
సురుచిర సుకుమారామృత, సరసోక్తిమ కవితరచన చతురతకును మ
ద్గురువీరరాఘవార్యునిఁ, దిరముగ నేఁ దెలతు భక్తిఁ ద్రిశిరగిరీశా! ౪
నవరస భావాలంకృత, కవితా ధుర్యుల కటాక్ష కారుణ్యము మత్
కవితకు భావుక మని ప్రతి, దివసంబును దలఁతు భక్తిఁ ద్రిశిరగిరీశా! ౫
పరమేశ్వర పదచింతా, పరుఁడనుఁ గారాళవంశ భవుఁడను ద్రిశిరః
పురిమురుగేశుఁడ ముక్తికిఁ, దెరువుగ శతకం బొనర్తుఁ ద్రిశిరగిరీశా! ౬
మురహరపద్మజ ముఖ్యా, మర బృందము నీదుపాద మహిమలఁబొగడన్
దరతర లాడుదు రన న, స్థిరమతి నాకెంత తెగువ త్రిశిరగిరీశా! ౭
వరశబ్దాలంకార చ, తురకల్పనలకు నలభ్యదూర మహాద్గో
చరమగు నీమహిమల న, స్థిరమతి నెటు వొగడనేర్తుఁ ద్రిశిరగిరీశా! ౮
తనయుల శైశవభాషల, జననీ జనకులు వినంగ సంతస మొదలం
దనియుదురటు నానొడువులఁ, ద్రినయన మదిఁ దనిసిమనుపు త్రిశిరగిరీశా!
వందితజన మందారా, కందాధిపసేవ్య గరళకంధర వృషభ
స్యందన సుమనసబృందేం, దిందిర సుందరపదాబ్జ త్రిశిరగిరీశా! ౧౦
కావేరీ రోధస్థిత, గ్రావవిహారణ సుగంధికబరీకుచయు
గ్మా వేశితహృత్పంకజ, శ్రీ వాక్సంపత్ప్రదాన త్రిశిరగిరీశా! ౧౧
దురితాటోప విదారణ, పరతాప నివారణచణ భంజితశమనా
కరుణారస భరలోచన, ద్విరదానన సేవ్యమాన త్రిశిరగిరీశా! ౧౨

నీపదములఁ జింతించుచు, నీపంచాక్షర జపంబు నిర్మలమతి నే
నేపార్దుఁ జేయు భాగ్యము, శ్రీపతినుత కరుణ నిమ్ము త్రిశిరగిరీశా! ౧౩
పావనభర్గాక్షంబుల, ధావళ్యవిభూతి మేనఁ దాల్చుచు మదిన్
భావించి పూజ సేసెడి, ధీవర మీవలెను నాకుఁ ద్రిశిరగిరీశా! ౧౪
శరధీకృతశరధీ వృష, భరథీ ధుతదంత కరధి ప్రశమిత చక్రాం
గరథీ దాశరథి వినుత, స్థిరధీప్రద మాతృభూత త్రిశిరగిరీశా! ౧౫
శివభక్తులఁ దలిదండ్రుల, శివయోగుల యతుల గురులఁ జేకొని భక్తిన్
దవిలి పదపూజసేయక, దివిరేఁడు నాకెద్ది కెలకు త్రిశిరగిరీశా! ౧౬
వినయవివేకము శౌర్యము, కనకము గేహములు జీవకారుణ్యము వా
హన మంగన యశ మలవడుఁ, ద్రినయన నీభూరికృపను ద్రిశిరగిరీశా! ౧౭
తనుకరణ భువనభోగము, లను జీవుల కొసఁగి వారి లయకర్మములన్
దనివోవ భుజించిన ము, క్తినిఁ జేర్చెడి పతియు నీవ త్రిశిరగిరీశా! ౧౮
పతికన్యమైన జీవము, పతి పశువను భేదముడిగి పతితోఁ దానున్
మతిఁ గలసియున్న తత్వ, స్థితిఁ బాశమువీడి ముక్తి త్రిశిరగిరీశా! ౧౯
కరువాకర కంకపత్రా, కరుహాధిప కరుహమిత్ర కరుహ త్రినేత్రా
కరుహాక్షిసహితగాత్రా, ద్విరసననాథాంక శ్రోత్ర త్రిశిరగిరీశా! ౨౦
డెందము నింద్రియ వశగతి, నందించుచు నాత్మబోధ మరయక గాలం
బందనుకఁ జెరిపితి న్నను, గ్రిందికిఁ ద్రోయక న మనుపు త్రిశిరగిరీశా! ౨౧
భావజుబారికి లోఁబడి, కావరమున నన్యసతులఁ గామించిన నే
నేవగగతిఁ జెందుదు నీకఁ, దీవరమునఁ బ్రోవుమయ్య త్రిశిరగిరీశా! ౨౨
కోపంబునఁ గామంబునఁ, బాపంబుల మిగులఁ జేసి పతితుఁడయిన నా
పాపధ్వాంతము బోధపు, దీపంబిడి యుపనయింపు త్రిశిరగిరీశా! ౨౩
కావేరితోయ మాడకఁ, గావేరీతోయమాడి గాసిల్లితి నో
దేవా నామనవిని విని, దేవానాంప్రియుని మనుపు త్రిశిరగిరీశా! ౨౪
నాగారిదురితమోచన, నాగారితురంగవరద నాకధునీకా
నాగారిచర్మధరణా, శ్రీగౌరీహృన్నివాస త్రిశిరగిరీశా! ౨౫
శివజంగములకు మృణ్మయ, నవపాత్రము లొసఁగి జవ్వనము గెల్చిన ప్రా
భవు నీలకంఠ కుమ్మరిఁ, దివురఁగ నినుఁ బెనచినట్టి త్రిశిరగిరీశా! ౨౬
గంధపుఁజెక్కయు దొరకమి, కందనకేల్రాచి నీదు కృపచే మధురన్
బొందె భువినేలు మాత్తినిఁ, గ్రిందొందకఁ బ్రోచినట్టి త్రిశిరగిరీశా! ౨౭

పాలించిన వెసలం దన, కాలం ద్రోయించు తంత్రి కాల్దునిమిన యా
లీలంగని చండిం గృపఁ, దేలించుచుఁ బదమొసఁగిన త్రిశిరగిరీశా! ౨౮
తరణీక్షపణకు లిడఁగాఁ, దరణిగ నా చట్టునెక్కి తరణింపఁడె నీ
కరుణన్ వాగీశుఁడు మదిఁ, దిరపడు శివభక్తికలిమిఁ ద్రిశిరగిరీశా! ౨౯
రాజీవాప్తాంబక శివ, రాజీవాంబకవిదార రాజకపర్ది
రాజీవాంచితకర నీ, తేజము నాకింత చూపు త్రిశిరగిరీశా! ౩౦
కావేరి తోయ ముండఁగ, బావిని నీరాడువారి పగిదిని నిన్నున్
సేవింపక పెఱ దయ్యము, దేవునిగాఁ గొలువనీకు త్రిశిరగిరీశా! ౩౧
హరభక్తులు నేర్పన్ మది, గరఁగుటయుం ద్రాక్ష శేవ గలవారము గిం
కరులు శివ చింతయుండును, దెలివలకూటమిని నేను ద్రిశిరగిరీశా! ౩౨
తనువుల కడరెడి యడజడి, పనుపడ నొకకోటియైన బ్రహ్మజ్ఞానుల్
వనరరు నెలజింకయు మే, దిని పులికిని వెరవఁ గలదె త్రిశిరగిరీశా! ౩౩
ఏను స్మతిమంతులుఁ దుల, మైనన్ వందురుటయందు నన్యులు ద్రోసఁగుల్
పూనిన నార్యులు నేర్పన్, దీనత నాకెగ్గు లడరఁ ద్రిశిరగిరీశా! ౩౪
సారంగాజినవసనా, సారంగజ్యావలేపశమన వృషాంకా
సారంగాంకవతంసా, శ్రీరంగాధీశ వరద త్రిశిరగిరీశా! ౩౫
కాలముఁ గర్మముఁ దలఁగిన, మూలము చెవ్వఁదిలింగ మోహాధ్వాంతో
న్మూలమ మద్దుష్కృతకు, శ్రీలమహోద్భేదకులిశ త్రిశిరగిరీశా! ౩౬
విశదంబుగ సవనంబునఁ, ద్రిశిరంబుల వేల్చి వేఁడఁ దృప్తిగఁ బురికిన్
ద్రిశిరఃపురమను పేరిడి, త్రిశిరాసురవాంఛ లొసఁగు త్రిశిరగిరీశా!
నినుఁగాక కదల దణువును, నను పెట్లన నీవు రోగ మందఁగ లోకం
బును భోగమంద లేక మ, దిని రోగముఁగొనదె మహినిఁ ద్రిశిరగిరీశా!
మనుజులు దనకర్మచయం, బును మంత్రము పదము వర్ణ భువనము దత్వం
బును కలలున్ శక్తియు వ్రం, దినఁ బొందెడు పతియు నీవ త్రిశిరగిరీశా!
శూలిన్ విధుమౌలి దయా, శాలిన్ రక్షిత బుధాలి సరసిజబాణో
న్మూలిం గపాలి వృజినము, ప్రేలన్ నినుదెలతునోలిఁ ద్రిశిరగిరీశా! ౪౦
ఫలమున రసమున్ బాటలొ, నలికిడిగతి సర్వజీవ వ్యాపినిఁ బ్రాఁబ
ల్కులు నిన్ను నేకమనకం, దెలుపవె యద్వైతమనుచుఁ ద్రిశిరగిరీశా!

దేహపుపేరిటనేమను, దేహిగ ననువంది నీవు దేహియుఁ గావా
దేహి నినుఁ బోలదైనం, దేహియు వేఱగుదువీవు త్రిశిరగిరీశా! ౪౨

కలుగుం బరమున మిను గరు, వలి కిత్తియు నీరు మన్ను బైరుం గుడుపం
దలిపంచకోశధాతువుఁ, దెలివొందు నొకంట నొకటి త్రిశిరగిరీశా! ౪౩

తనవలన నుద్భవించిన, యనిలానలవారిపృథ్వినాకసమువిధం
బునఁ గోశములం బ్రహ్మయు, ద్రినయన లో వెలిగవిజ్ఞఁ ద్రిశిరగిరీశా! ౪౪

రంగత్తరంగమాలిని,పంగ శిరోన్యస్తగంగ స్మరమదభంగా
రంగాయితగిరిశృంగా, శృంగారకురంగహస్త త్రిశిరగిరీశా! ౪౫

ఘటజలమున రవిబింబం, బెటు చలియించినను రవికి నెట్టది లేదో
అటువలెఁ బ్రపంచచలనము, దిటముగ లేనట్టిపతివి త్రిశిరగిరీశా! ౪౬

తనడెందెములోఁ దలఁచిన, పనులే ప్రారబ్ధముగను బాకంబగువా
నిని ననుభవింపవలెను మ, దిని నిన్నే తలఁప ముక్తి త్రిశిరగిరీశా! ౪౭

పాయని యాణవమలముల్, మాయాకర్మములచేత మాన్పి కరుణచే
నాయిత పశువుల నీలో, శ్రేయముగాఁ జేర్చుపతివి త్రిశిరగిరీశా! ౪౮

పరివర్తి* వార మయనము, నరయ † దయా, కల, కరాంశ మందున‡ బర్హి
శరదము, మృగరవి నొసఁగితిఁ, దిరముగ నీ శతకమీకు త్రిశిరగిరీశా! ౪౯

నారదనీరదదారద, శారద ఘనసారహారశారదశశి సి
హారదరహీరహారిణ, శ్రీరాజితకాంతిదేవా త్రిశిరగిరీశా! ౫౦

—॥ అచ్చతెనుఁగు ॥—

వలమురిదాలుపు నలువయు, వెలిగారువజీరు లిబ్బిప్రేపుఁడు లెలమిం
గొలువ మునిమాపు పుత్తడి, దెలిడాలోలగము గొనియుఁ ద్రిశిరగిరీశా!

జగము దొర యనక నిన్నుం, దెగడుచుఁ బెఱ బాపవాల తెగఁగొని దక్షుం
డెగవునఁ జేసిన వేలిమిఁ, దెగటార్చిన మిత్తిగొంగ త్రిశిరగిరీశా! ౫౨

నలువతలపునుకచేతం, బొలయం బిత్తలిగ వెదురుపొలము నిరాబా
రుల గరితలఁ బరికించిన, తెలిడాల్ దిరిపరిపిగావె త్రిశిరగిరీశా! ౫౩

గట్టెత్తు పాలసుదిండిని, బొట్టనవ్రేలదుమ జాలిఁబొగడఁగఁ గోర్కుల్
వెట్టుచు మన్నించిననీ, దిట్టతనముఁ బొగడఁదరమె త్రిశిరగిరీశా! ౫౪

---

*పరివర్తి 24. †ఆయనాంశము భాగలు 21, కలలు 31, వికలలు 18, ‡అనలసంవత్సరము, చైత్రసిత.

ఉక్కరి రక్కసు లిక్కున, నుక్కొటికలు ద్రొక్కనొక్క కొలుగఁ గ్రక్కున వి
ల్లెక్కిడి మిక్కిలికంటం, గ్రిక్కిరియంగాల్చి నిక్కఁ ద్రిశిరగిరీశా! ౫౫

తిగతలల నల్లద్రావుఁడు, జగముల దొర నీవయనుచు సరగునఁజూడన్
తిగతలలవ్రేసి వేల్చిన, తెగువం గని కోర్కులిడిన త్రిశిరగిరీశా! ౫౬

ననుపున నీవే నను గై, కొనవలయుంగాక నిన్నుఁ గూడుటకే నో
క్కనిగరపుచెయిద మొనరుపఁ, *దెరుగానని కనటుఁ జైతిఁ ద్రిశిరగిరీశా!

పెఱతెఱవల నేలగలపయి, నెఱతమకము పూని తవిలి నిక్కుచు నిన్నున్
గుఱిగొని తలఁపని నన్నే, తెఱఁగున మన్నింపఁ గలవొ త్రిశిరగిరీశా! ౫౮

నిను గాకన్నియునొరులే, దని తలఁచుచు డింగరీండ్రు లందరి నిన్నే
ననదుక్కు జగమె నేటని, దినుదుం గూర్చుచుఁ జెకితిఁ ద్రిశిరగిరీశా! ౫౯

కొందలిరు టజ్జ డొందెము, నొంది రహిం గందళించి యూఱట నొందం
జెందకఁ గొందలమందకఁ, గ్రిందొందకఁ దలఁపఁజేయు త్రిశిరగిరీశా! ౬౦

వారువ మెక్కుడు మెకముం, గారవముం గీము నాలు గలిమియు నిసువుల్
దారికిఁ దోడగునో తుదఁ, దేరుటకీ యజ్జగాక త్రిశిరగిరీశా! ౬౧

పెఱవారికెగ్గొనర్చుచుఁ, గొఱ మాటలఁ దూలనాడి కొఱగామికి లో
వెఱవక పిఁగెడు నాకున్, దెఱకువ మెత్తెఱఁగు గలుగుఁ ద్రిశిరగిరీశా!

అలుం బైకము బిడ్డలె, మేలంచును నీకు తప్పి మెట్టలఁ దలఁపం
జాలనినన్ బెండ్రోవం, దేలఁగ నెటుసేయఁగలవొ త్రిశిరగిరీశా! ౬౩

పలుగాకులఁ గూడుక చెడి, పలుగాఁకల డప్పి బోటుఁ జాలసుఁ జైతిన్
వెలివాఁడని వెలిఁద్రోయకఁ, దెలిజాల్ జడదాల్ప మనుపు త్రిశిరగిరీశా!

కలిమిగల యులవి నులిపులు, మెలకువ నెలకొలిపి తెలిసి మెలఁగరు బలిమిన్
నెలగలు దలఁగిన నలమరి, తెలియఁగలరు తెలివి నెలమిఁ ద్రిశిరగిరీశా!

నను నెగ్గాడిన నైచుట, యును గా కలవారు గొడిమె నొడఁగూడెడి బి
స్తను బడుదురొకో యనుచు మ, దినివగ చెడికఱవరొనఁగు త్రిశిరగిరీశా!

వెన్నుని తలపూసల చా, లెన్నికగా నఱులెఁదాల్చి యింపుగునియునిన్
వెన్నుఁడు నలువయు నుండఁగఁ, దిన్నం డెదఁ జక్క నెఱిఁగెఁ ద్రిశిరగిరీశా!

నిను గని వలచుచుఁ బొలసుం, దిన నిడి నీ కంటఁ జెవుల తెగఁగని తన కం
డను బెఱికి యిడిన కన్నప, దిన మాఱిట నిన్నుఁ గలసెఁ ద్రిశిరగిరీశా! ౬౮

* తెన=తెన్ను=మార్గము.

తనపాపని సిరియాలుని, వనరఁగ దలిదండ్రి గోసి వండిడఁ దినఁగన్
గను మొఱఁగుచుఁ జెలుతొండనిఁ, దినుపుగఁ బెం దెరువుఁ జేర్చు త్రిశిరగిరీశా!
నిక్కముగ నక్కటిక మీ, యక్కున మక్కువయుఁ దక్కు ననవాసుక్కుల్
నక్కాడి మనుపు మక్కఱఁ, ద్రిక్కులు నెద్దడియు ద్రుక్కఁ ద్రిశిరగిరీశా! ౨౦
ప్రేముడి సుందరుఁ గోరికఁ, బ్రాముడి గోసంగి వగిది వచ్చినసీకున్
సోమాసి మారుఁ డిగిరిక, దీమసమున నిడఁడె యరితిఁ ద్రిశిరగిరీశా! ౨౧
సిగఁ జూచితి నని బొంకిన, దుగినునిఁ దిట్టఁగను మదిని దురపిలి వేఁడన్
డొగరడంచి మనుపవే యీ, తెగతలగట్టునను బెట్టి త్రిశిరగిరీశా! ౨౨
కావరమునఁ గావించిన, కావలముంగాలిచి కనికరమున నన్నున్
గావుము కావిరికుత్తుక, దేవర దేవుడు నడల్చి త్రిశిరగిరీశా! ౨౩
తుప్పటిల న్ని నుఁ బూజల, మెప్పింపఁగ లే నకైన మిసిమింతుని నా
నిప్పచ్చరములఁ దోర్చుచుఁ, దెప్పునఁ బాతఱలనిమ్ము త్రిశిరగిరీశా! ౨౪
అన్నులమిన్నల నెన్నుచుఁ, బన్నుగ నన్నొనఁగియున్ని బన్నమువడితిన్
గన్నడ ఖన్నకఁ గన్నతీ, దిన్నగ మన్నింపు మన్న త్రిశిరగిరీశా! ౨౫
సోఁకుట కీవుండఁగఁ బెఱ, సోఁకుల వేల్పులుగఁ గొలిచి సొలపొందిమదిన్
జీకాకు వడయనీక నె, తేఁకువ ననుఁ బ్రోవుమయ్య త్రిశిరగిరీశా! ౨౬
నెల ప్రొద్దు గేస్తునేలయుఁ, జలినప్పుం డిగ్గి గాడ్పుఁ జదలగు నీ ని
ల్వ్వల దచ్చి మదినిఁ గనుఁగొను, దెలివిం గనికరము నొసఁగు త్రిశిరగిరీశా!
తనయాలి కనరు మానుప, నిను గుంటెన వోవఁ బనిచి నీరింకిన కుం
టను మొసలినోట నిసువం, దిన సుందరుఁ బాటనలరు త్రిశిరగిరీశా! ౨౭
తీవంచ మోము గ్రుడ్డులఁ, గావించుచు మనిపి దోర్చి కప్పుచుఁ జేప్పం
జావంచ మోముఁ దమ్ముల, క్రేవన్ మదినుంపఁ జేయు త్రిశిరగిరీశా! ౨౮
తెగులన్ వగవకఁ దగనన్, దుగ మొగముల వేల్పుకంటి తొగ చెలిదాల్పా
పగమేన మగువ బిగిచిన, తెగ మొగములజోగి మనుపు త్రిశిరగిరీశా! ౩౦
నరివడు దొరప్రొందిన వం, దఃరి యచటు దొరంగ లేక నొగులుట తనతీ
పురమనుచు నిన్నె తలఁచెడి, తెరువొసఁగుము పదిలముగను త్రిశిరగిరీశా!
తరమెఱుఁగని దొర లందఱిఁ, బరికించుచు లేచి కొలిచి బ్రతుకుగనక వే
సరి వనటకడలిమునుఁగకఁ, దిరముగ నిర్దళలఁ బఁ జేయు త్రిశిరగిరీశా! ౩౨

కొండెముఁ జెవిఁగొని చదువరి, తండంబుల కగ్గొనర్చు తగవరినోడువుల్
మెండుగ వినియెడి దొరలను, దండికిఁగాఁ గొలువనీకు త్రిశిరగిరీశా! ౮౩

జానుగుకర్ణ దొరలకుఁ గను, జానుగుమే లొకనిఁగఱచి చక్కాడు దొరల్
పూని పలుకొంపముంతురు, దీనన్నను గొలువనీకు త్రిశిరగిరీశా! ౮౪

చిచ్చుం జొచ్చునె చెద లీ, దచ్చిరయొకల్ మెచ్చిమదినిఁ దలఁచిన వారిన్
వ్రచ్చునె నిచ్చలు గాములు, దిచ్చుమొగం బచ్చువడక త్రిశిరగిరీశా! ౮౫

జగములఁ దుదిరేయినిఁ దన, సెగకంటం గాల్చి మగుడఁ జేయుచుఁ గూల్చున్
జగజెట్టియగుచు నిక్కడి, తెగుదారియు నొక్కఁడీవ త్రిశిరగిరీశా! ౮౬

అన్నిట నుండుచు నెఱుఁగుదు, వన్నియు ననుమాటనిక్క మన నాయెదలో
నున్నవి నేల యొనర్పవు, చిన్నగ నీవెఱిఁగి జోకఁ ద్రిశిరగిరీశా! ౮౭

వలపిలు ములుచేనుంతుల, నలముచుఁ దెక్కలినిఁ బరాంతకచోగుణ్
దొలుకించి మంటివానలఁ, దెలియం బ్రోలడఁచిదోర్చు త్రిశిరగిరీశా! ౮౮

పారముని పాకజగముం, జేరి పొదల్ దెచ్చిపెంచి చేమంతినపల్
గూరిచి నినుఁ బూజించిన, తీరుంగని ముక్తియిడిన త్రిశిరగిరీశా! ౮౯

కనికనకఁ గనులు నలసటఁ, గనికరములఁ బెనఁగు నదను గని కరమునన్
గని కరమున ననుమనుప మ, దినిఁ దలఁచుచుఁ దెలతునిపుడె త్రిశిరగిరీశా!

కూరిమి నిను మ్రొక్కెడి చను, శేరులకొమ బిడ్డకుట్టు పెనఁగొననీకన్
జేరి తలిఁ బోలి ప్రోచిన, తీరెన్నఁగ నాదుతరమె త్రిశిరగిరీశా! ౯౧

రమ్మన్నరావు రానివి, పొమ్మనరాఁ గలవి యెందుఁ బోనేరవనన్
ఇమ్ముగనీ యరు లలవడఁ, ద్రిమ్మరి యెవియేనివచ్చుఁ ద్రిశిరగిరీశా! ౯౨

తెలివిచెడిమ్రందు నదనున, నలసట నిన్నెదను దలఁప నగుదునొ లేనో
వలపున నిపుడే తలఁచుచుఁ, దెలతును బెంద్రోవఁ జెందఁ ద్రిశిరగిరీశా! ౯౩

తెగులం బడి వగవఁగఁ జముఁ, డెగపునఁ బట్టీడ్చునప్పు డీవెనసి ననున్
దిగుచుచు నీలోఁ జేర్పుము, తెగడక నామనవి యింత త్రిశిరగిరీశా! ౯౪

చెడుగడు గుడిచెడి యడజడిఁ, గనపడి నీయడుగు లెడఁదఁ గడలెడ బెడఁగుల్
గొడవసుడివడఁగఁ దడయు నె, దిడుమని కడకడల లేక త్రిశిరగిరీశా! ౯౫

నిన్నొక్కటి వేఁడెద మఱి, నన్నిఁకఁ బుట్టంగఁ జేసి నలియింపక నీ
పొన్నజ్జ దమ్మిగెలపునఁ, దిన్నఁగ ననుఁ జేర్చిమనుపు త్రిశిరగిరీశా! ౯౬

పొట్టకును జెనఁటి దొరలను, నిట్టూర్పునఁ గొలువనీక నీయజ్ఞటనల్
పుట్టువుల మదినిఁ దలఁచుచు, దిట్టత నినుఁ గొలువఁజేయు త్రిశిరగిరీశా!
చెలిమిని యలుకం గూటమి, వలసట మెయిమఱచియరితి నైనను దలఁపం
గలవారి జముఁడు సెనకునె, తెలియఁడె నీయజ్ఞబలిమిఁ ద్రిశిరగిరీశా! ౯౮
మిసిమిసిక వెన్నెలు *తలమల,యునికిజోహో †రుడ్డమోమును త్తరిడింగి
శ్లన దుక్కణ టెంకణమిడి, తిని మనుపుము చెంగనాలు త్రిశిరగిరీశా ౯౯
చిన్నిదవు గట్టువిలుతుఁడ, చిన్నిపువుల్ గూర్చినికుచుఁజివురుటకుగులన్
జిన్నిపువుల్ వెట్టెద ననుఁ, దిన్నగమన్నింపుమన్న త్రిశిరగిరీశా! ౧౦౦

అష్టవిధకందము.

గర్భప్రథమకందము.

తలఁతును నెలడాల్ నిలువుఁగా, దలనెల నిలుపుని వెలిమల తలగలు నెలవుఁగా
నిలుపునిఁదలజాల్ బలియుని, నెలగలుగలుగను బలుకుల నెలవుఁగ గలయఁగా.

గర్భద్వితీయకందము.

నెలడాల్ నిలువుఁగ దలనెల, నిలుపుఁగ వెలిమల తలగలు నెలవుఁగ నిలుపుఁగ
దలజాల్ బలియుని నెలగలు, గలుగఁగ బలుకుల నెలవునిఁగలయఁగ దలఁతుఁగ.

గర్భతృతీయకందము.

తలనెల నిలుపుని వెలిమల, తలగలు నెలవుని నిలుపునిఁ దలజాల్ బలియున్
నెలగలుగలుగనుబలుకుల, నెలవునిఁగలయఁగ దలఁతును నెలడాల్ నిలువుఁగ.

గర్భచతుర్థకందము.

వెలిమల తలగలు నెలవున్, నిలుపునిఁ దలజాల్ బలియుని నెలగలుగలుఁగ
బలుకుల నెలవున్ గలయఁగ, దలఁతును నెలడాల్ నిలువునిఁదల నెలనిలుపుఁగ.

గర్భపంచమకందము.

నిలుపునిఁ దలజాల్ బలియుని, నెలగలు గలుగను బలుకుల నెలవున్ గలయన్
దలఁతును నెలడాల్ నిలువున్, దల నెలనిలుపుని వెలిమలతలగలు నెలవున్.

గర్భషష్ఠకందము.

తలజాల్ బలియుని నెలగలు, గలుగను బలుకుల నెలవునిఁ గలయన్ దలఁతున్
నెలడాల్ నిలువున్ దల నెల, నిలుపున్ వెలిమలతలగలు నెలవున్ నిలుపున్.

---

* తలమల=శిరగిరి=త్రిశిరగిరి, † ఉడ్డమోము=నాలుగు మోములుగల పలుక.

గర్భస ప్తమకందము.

నెలగలు గలుగను బలుకుల, నెలవున్ గలయన్ దలఁతును నెలడాల్ నిలువున్
దల నెల నిలుపుని వెలిమల, తలగలు నెలవుని నిలుపునిఁ దలజాల్ బలియున్.

గర్భాష్టమకందము.

పలుకుల నెలవున్ గలయున్, దలఁతును నెలడాల్ నిలువునిఁ దల నెలనిలుపున్
వెలిమల తలగలు నెలవుని, నిలుపున్ దలజాల్ బలియుని నెలగలుగలుగన్.

నెలడాల్ చంద్రజ్యోతివంటి కాంతిగల
నిలువున్ ఒడలుగలవానిని
తల తన శిరస్సునందు
నెల అర్ధచంద్రుని
నిలుపున్ దక్షప్రజాపతియొక్క శాపపీడితుఁడై రూపఱకుండునట్లు తన జటామకుటమందు స్థిరముగాఁ జెక్కి నిలిపిపెట్టుకొనినవానిని,
వెలిమల శ్వేతవర్ణమైన రజతాద్రియొక్క
తలకలు శిఖరమును
నెలవున్ తనకు వాసస్థానముగాఁ గలవానిని
నిలుపుని బ్రహ్మవిష్ణురుద్రాదులును సకలచరాచర ప్రపంచములును మహాప్రళయకాలమందు రూపఱి నశింపఁగాఁ దానొక్కఁడే కాలముఁ గర్మములుఁ దలఁగి స్థిరముగా నిలుచువానిని
తల శిరస్సునందు
జాలు గంగానదిని ధరించుకొన్న
బలియుని లోకైకవీరుని
పలుకుల సకలభాషలకును
నెలవున్ వాసస్థానముగా నుండువాఁడైన పరశివమును
నెలగలుగలుగన్ - ఇహమందు ధర్మాచరణమునకుఁ దోడుగానుండు సంపదలు నాకు సిద్ధించుటకును
కలయున్ పరమందు పశు పతి యనుభేద ముడిగి యద్వైతముగాఁ గలసికొనుటకును
తలఁతున్ హృదయమందు సదా ధ్యానించెదను.

EPILOGUE.

శ్రీచిల్లవారి కులజల, ధీచంద్రసుధీవిశాలు దీనార్తిహరున్
యాచకజనకల్పకు గృ, ధ్రాచలమణ్ముఖపదస్థితాంతఃకరణున్.
అతిరుద్ర సోమసవనము, నతులిత వస్తు ప్రదర్శ నాదులచే నీ
క్షితి 'రాజ' బిరుదమందిన, హితభాషణు వేంకటేశ్వ రెట్టమహీశున్.
ప్రంతలఁ బాపుచు మానిసి, బంతుల యెద్దడిని దోర్చి మన్నించుచు వే
ఱింతుల కూటమిఁ గోరఁడొ, కింతయు శ్రీవేంకటేశ్వ రెట్ట బిడౌజున్.
మనుపఁదగు మేరగలఁడని, వనటంబడనీక నాదు మనవియొకింతం
గొనికోర్కులొసఁగి మదిఁ జన, వెనసిన శ్రీవేంకటేశ్వ రెట్టక్షితిపున్.
మును *నల్లద్రావుఁడేటన్, మినుమణి విల్లందునాఁడు వింటికినేగన్
గనివనరి పొగలుచుండు మ, దిని దీమస మొదవఁ దలఁచి తేజితినిటులన్.
నాకున్ జననస్థలము పి, నాకియుఁ ద్రిశిరాఖ్యదనుజనాథుని కోర్కుల్
వీక నిడి గ్రావరంగముఁ, జేకొని త్రిశిరఃపురంబుఁ జేరివసించున్.
ప్రేమను మాతృనిధానం, బై మాతృసురూపమొంది యంగనఁబ్రోవన్
దా మహి సుగంధికబరీ, వాముండౌ మాతృభూతపరమున్ మదిలో.
స్తవమొనరించుచు భక్తిం, దవిలి శివున్ సంతతంబుఁ దలఁచిన హృదికిన్
శివబోధము దృఢశుద్ధియు, భవబంధవిముక్తి గలుగుఁ బరమునటంచున్.
అవివేకతమస్తరణిన్, భవసాగరతరణు శమనభంజకరణుఁ గై
రవపతిధరణుఁ జతుర్దశ, భువనైకశరణ్యు శేషభుజగాభరణున్.
కర్మత్రయపీడితతను, ధర్మత్రయ మణఁచి పరము దానను దెలివిన్
నిర్మలనిత్యానందవి, నిర్మాతునిఁ బొగడ నైతి నిష్కలపరమున్.
మును నాకలోకనాథుం, డనువుగ సేనాని సాయమందినవిధ మే
ననుపమకవివర్యులదయఁ, గొనిపొగడితినిందు గొనము గొందురు విబుధుల్.
సారగ్రాహరసజ్ఞులు, ధీరమతిం బరులతప్పుఁ దేఱరు కుకవుల్
క్రూరమతి లాతినేరము, లేటితమచిరాకుగుప్ప లెఱుఁగరొకింతన్.

శ్రీసోమాస్కందమూర్తయేనమః

---

* రాక్షససంవత్సరము, ధనుర్మాసము పెందటితేది.

శృంగారరసము.

కనకదండి గోపాలకృష్ణశాస్త్రిగారు—విజయనగరము.

రసశబ్దమునకు "రస్యతే ఆస్వాద్యత ఇతి రసః" అని వ్యుత్పత్తి. ఆస్వాదింపఁబడునదిగాన రస మని పిలువఁబడుచున్నది. ఈరసము విభావాదులచే స్థాయి వ్యక్తగఁ బఁపుష్ట మైనపుడే స్ఫూర్తిని జెంది సర్వజన హృదయాహ్లాదక మగును. ఈవిషయమే ప్రతాపరుద్రీయమున నిట్లు స్పష్టపఱుపఁబడినది.

"విభావానుభావసాత్త్వికవ్యభిచారిసామగ్రీసముల్లాసిత స్థాయిభావోరసః—"

ఇట్టిరసమే కావ్యమునకుఁ బ్రధానభూతమైనది. కనుక కవి తనకావ్యమున సర్వప్రయత్నములచేతను రసమునే ముఖ్యముగఁ బోషింపవలయును. ధ్వనికారుఁడు మన కీవిషయమునఁ బ్రమాణము.

కావ్యస్యాత్మా సఏవార్థః తథా చ దికవేః పురా
క్రౌంచద్వంద్వవియోగోత్థః శోక శ్శ్లోకత్వమాగతః. 1 ఉ. 5 కా.

"వాచ్యానాం వాచకానాంచ యదౌచిత్యేన యోజనమ్
రసాదివిషయేణైతత్ కర్మముఖ్యం మహాకవేః" 3 ఉ. 32 కా.

వృత్తికారుఁడుకూడ నీకారికావృత్తిలో స్పష్టముగఁ జెప్పియున్నాఁడు.

"అయమేవహిమహాకవేర్ముఖ్యవ్యాపారో యద్రసాదీనేవ ముఖ్యతయా కావ్యార్థకృత్య తద్వ్యక్త్యనుగుణేన శబ్దానా మర్థానాం చోపనిబంధనమ్"

ఇట్లు కావ్యమునకుఁ బ్రధానభూతమైన రస మాలంకారికులచే శృంగారము, హాస్యము, కరుణము, రౌద్రము, వీరము, భయానకము, బీభత్సము, అద్భుతము, శాంతము, నని తొమ్మిదివిధములుగ విభజింపఁబడినది. విద్యానాథునిశ్లోకము నిటఁ బ్రమాణముగనిత్తును.

"శృంగారహాస్యకరుణాః రౌద్రవీరభయానకాః
బీభత్సాద్భుతశాన్తాశ్చ రసాః పూర్వై రుదాహృతాః" రసప్రకరణము.

ఈ తొమ్మిది రసములలోను శృంగారరసము ప్రధానభూతమయిన దని చెప్పవచ్చును. ఏలన-నిదిచాలసుకుమారమైనదయిసర్వజనహృదయాకర్షముగ నున్నదిగనుక-సర్వప్రాణులకు శృంగార మనుభవమునం దుండుటచేతను నదియె సర్వజనులహృదయముల నాకర్షించుటకు సమర్థమై యున్నది. వీరాదు లన్ననో సర్వజనసామాన్యములు కావు. ఆయాయి పురుషులకే యనుభవవిషయము

లగును అందుచే సర్వజనసామాన్యము లనుటకు వీలులేదు. శృంగార మన్ననో నిత్యము నందఱకు ననుభవ విషయ మగుటచే నందఱకు నది యాహ్లాదకర మగుచున్నది. కాన శృంగార మీతొమ్మిదిరసములలోను బ్రధానమైన దనుటకు సందేహము లేదు. యీవిషయమునే ధ్వనికారుఁ డిట్లు చాటుచున్నాఁడు.

"శృంగారఏవ మధురః పరః ప్రహ్లాదనోరసః
తన్మయం కావ్యమాశ్రిత్య మాధుర్యం ప్రతితిష్ఠతి" 2 ఉ. 8 కా.

* వృత్తికారుఁడు కూడ నీవిషయమును దృఢపఱిచినాఁడు.

"శృంగారరసోహి సంసారిణాం నియమేనానుభవవిషయత్వాత్ సర్వరసేభ్యః కమనీయతయా ప్రధానభూతః"

రసవిరోధచర్చలోఁ జాల సుకుమారమైన దీరస మని చెప్పియున్నాఁడు. మఱియునిది యితరరసములకంటె మిక్కిలి కావ్యమునకు శోభాదాయక మనియు సర్వజనాకర్షక మనియుఁ గవి దానియందు శ్రద్ధకలవాఁడై యుండవలయు ననియుఁ జెప్పినాఁడు.

"విరోధ మవిరోధం చ సర్వత్రేత్థం నిరూపయేత్
విశేషతస్తు శృంగారే సుకుమారతరో హ్యసౌ" 3 ఉ. 28 కా.
"వినేయా నున్ముఖీకర్తుం కావ్యశోభార్థమేవవా
తద్విరుద్ధరసస్పర్శ స్తదంగానాం నదుష్యతి." 3 ఉ. 30 కా.
"అవధానాతిశయవాన్ రసే తత్రైవసత్కవిః" 3 ఉ. 29 కా.

సాధారణముగ నొకనిని సన్మార్గమునకుఁ ద్రిప్పవలయు నన్న వానిహృదయమున కాహ్లాదకరము లగువాక్యములచేఁ గదా వానికి నీతి గఱపవలయును. [illegible]టగువాక్యములచే వానికిఁ బ్రవృత్తి కలుగదు కనుకనే భాసశూద్రకకాళిదాసాదిమహాకవులు సర్వజనహృదయానందకము లగువాక్యములచే నీతి నుపదేశింపఁ బూని తమప్రబంధములు సర్వజనమనోరంజకములుగ నుండుటకుఁగాను వానిలో సర్వజనసాధారణమైన శృంగారమునే చొన్పినాడు.

ఇప్పటికి సంస్కృతప్రబంధములు నూటికి నెనుబది పైఁగా శృంగారరసపూరితము లగుటకుఁ గారణ మేమి? శృంగారరసము సర్వరసములకంటెను సర్వజనహృదయాహ్లాదకరమగుటయే. కనుక శృంగారరసమురసములలోనికెల్ల రాజ మని చెప్పుట యెంతమాత్రము నతిశయోక్తి కాఁజాలదు.

* ధ్వనికారుఁడు, వృత్తికారుఁడు వేఱని మఱొకవ్యాసమున నిరూపింపనున్నాము.

భోజుఁడు కూడఁ దన సరస్వతీకంఠాభరణమున శృంగారమునకే ప్రా
ధాన్య మిచ్చియున్నాఁడు. శృంగారమే యభిమత మైనరస మఁట. అట్టి శృంగా
రమందు కవి మగ్నుఁడైననాఁడే కావ్యము మనోరంజకముగనుండు నఁట లేని
చోఁ గావ్యము నీరసమేనఁట.

"రసోభిమానో హంకారః శృంగార ఇతి గీయతే
యోర్థః తస్యాన్వయాత్కావ్యం నీరసం సర్వమేవతత్."
"శృంగారీచేత్కవిఃకావ్యే జాతం రసమయంజగత్
సఏవచే దశృంగారీ నీరసం సర్వమేవతత్."

మఱియు నాలంకారికులందఱుఁగూడ దీనికే యగ్రస్థానము నిచ్చియు
న్నారు. శృంగారరసమునకుఁ బూర్తిగ విభావానుభావాదులను సోదాహరణ
ముగ వివరించుచు వీరాదులకు వానిని వివరించియుండలేదు. ఊహ్యము లనిరి.
ఏలన నిదియే సర్వజనాదరణీయముగాన దీనిని బాగుగ వివరించి యితరరసము
లకు వారె యూహించుకొనఁగల రని కనుక శృంగారమే ప్రధాన మైన దను
టకు సందియము లేదు.

రసముఁ జేర్కొనునప్పుడు గూడ "శృంగారహాస్యకరుణాః" అని మొద
టనే పేర్కొనఁబడిన దీశృంగారము కనుక దీనికే ప్రాధాన్య మిచ్చిరి యాలంకా
రికు లనుటకు సందియము లేదు.

కనుక సుకుమార మైన యీశృంగారరసము సర్వజనహృదయాహ్లాద
కర మగుటచేతను అన్నిరూపకములందుఁ జొన్పఁబడుటచేతను నాలంకారికు
లచే నగ్రస్థాన మీయఁబడియుండుటచేతను వీరము మొదలగు నితరరసముల
కన్న నిది యందఱికి ననుభవవిషయ మగుటచేతను రసములలో నిది రాజ మని
యనుట యతిశయోక్తి కాఁజాలదు.

గ్రంథస్వీకారము.

---

(1) బ్రహ్మపురాణము:—ఇయ్యది యష్టాదశ పురాణములలో మొదటి పురాణమున కాంధ్రానువాదము. బ్రహ్మాండపురాణము, వాల్మీకిరామాయణాది మహాగ్రంథముల రచించి ప్రసిద్ధి నొందియున్న కావ్యస్మృతితీర్థ బిరుదాంచితులు బ్ర॥ జనమంచి శేషాద్రిశర్మగారు రచియించినది. ఇతర పురాణములలో నుండు విషయములు పెక్కు లిందును గానవచ్చుచున్నవి. శ్రీకృష్ణావతార కథ నిందు విపులముగా నున్నది. ఓఢ్రదేశమును దద్దేశమున నుండు కోణార్క పురుషోత్తమక్షేత్రముల మాహాత్మ్య మిందు విశేషముగ వర్ణింపఁబడినది. 718 పుటల మూలము నైదాశ్వాసములును గలది. ప్రథమాశ్వాసము 33 అధ్యాయముల కథ 1562 పద్యములు. ద్వితీయాశ్వాసము 30 అధ్యాయముల కథ 1299 పద్యములు. తృతీయాశ్వాసము 27 అధ్యాయములకథ 1197 పద్యములు. చతుర్థాశ్వాసము 27 అధ్యాయముల కథ 1288 పద్యములు. పంచమాశ్వాసము 18 అధ్యాయముల కథ 772 పద్యములు. శర్మగారి కవితాధార యనర్గళమైనది. శైలి సుప్రసన్నము. మృదుపాకము. ఈపురాణము నిజముగాఁ బురాణశైలిం జదివి యానందించుట కెంతయు ననుకూలముగానున్నది. మచ్చునకుఁ బద్యములు.

చ. పరశివ సంశయంబు మదిఁ బాటిలు నేని మనుక్తియం దదే
వరుసను నిన్ను నీక్షణమె భర్తగ నే వరియించుదాన నా
దరమున ననుగ్రహింపుము నతంబును నీ మది నిల్పియున్న యీ
తరుణిని బ్రోవఁగాఁ దగదె దర్పకభంజన సోమశేఖరా! పుట180.ప.1519.

చ అనుపమతీర్థరాజమునయం దొగి స్నానము చేసి శ్రీహరిం
గనిన నరుల్ సుపర్వపురకన్యతరస్థలుల న్వసింతు రా
మనుజుల కాయమాలయముమాట వినంబడకుండు; నుత్కలం
బునఁదగుక్షేత్రవర్యమునఁబుణ్యదమైతగుదానియందునన్.232.పుట401ప.

ఈ పురాణము వెల రు 4-0-0. కడప మునిసిపల్ హైస్కూలునందుఁ బ్రధాన పండితులుగా నున్న శర్మగారి యొద్ద దొరకును.

---

(2) కావ్యామృతము:—అల్లంసెట్టి అప్పయ్య కవిగారు రచించినది. రెండు భాగములు ఇందు ధ్యానము, కవి, రాఘవప్రశంస, ప్రబోధము, జన్మము, కోకిలగానము- ఇట్లు ముప్పది విషయములగు పద్యములు 69 పుటలలోఁ జక్కని కాగితముల మీఁద ముద్రింపఁబడినవి. ప్రసిద్ధులగు ననేకులు పండితులుఁ గవులు దీనిపై నిచ్చిన సదభిప్రాయములు గూడ నిం దాదిని ముద్రింపఁబడియున్నవి. అప్పయ్య కవిగారు రచించిన యీదలి పద్యములు చక్కఁగా నున్నవి. చాలవఱకు లోకానుభవమున వ్రాసినవి. కొన్ని యందంపు వాడుకలో నున్న విషయములుం గలవు. విషయమునకుఁ దగిన రీతిని బద్యములు పదప్రయోగాదుల నొప్పుచున్నవి. వకుళమాలికలో శ్రీ రామకృష్ణ పరమహంసగారిసూక్తులు కొన్నిగలవు. ఆ పద్యములు చమవం దగినవి. కొన్ని పద్యములు మచ్చు చూపఁబడును.

గీ. అఖిల జగదంతరాత్మకుఁ డగు మహేశు, నర్థిఁ బ్రార్థింపు మెచ్చోటనైననీవు
చీమప్రకుక కొదనైనఁ జెవిని దార్చు,నట్టిదేవుండు వినఁడె నీయార్తరవము.

గీ. పొలము కడులోఁతుగా దున్నుకొలఁది సస్య
సమితిఫలియించుచుండు విస్తారముగను
బుద్ధి వికసించునంతకుఁ బూతమగుచుఁ
దివ్యతరమై జ్ఞానంబు తేజరిల్లు.

దీని వెల రు. 0-8-0 విశాఖపట్టణము జిల్లాలోని పొందూరులో విద్యార్వాక చమవుల నందికేశ్వరరావుగారి యొద్ద దొరకును.

---

(3) జ్యోతిర్వినోదిని:—కన్నడము. శ్రీ కంఠీరవ నరసింహరాజ పరిపోషిత కర్ణాటక వైజ్ఞానిక గ్రంథమాల కిది ప్రథమపుష్పము. మైసూరు దొరతనమువారి పవనశాస్త్రశాలాధ్యక్షులగు శ్రీయుతులు నంగపురం వేంకటేశ అయ్యంగారు బి. ఏ. గారు దీని యనువాదకులు. కర్ణాటక సాహిత్యపరిషద్గౌరవ కార్యదర్శులచే నాదరపూర్వకముగాఁ బంపఁబడినది. నామముచేతనే యీపొత్తమున నేమి యుండునో తెల్లమగుచున్నది. 287 పుటలు క్రౌను సైజు. ఆంగ్లగ్రంథము నుండి యనువదింపఁబడినను, ముక్కకు ముక్క చేర్పక కన్నడములో నే రీతిని రచించినఁ బరివర్తన మని తోఁచునో యారీతిని రచియింపఁబడినది.

సంతోషవిషయము:—కర్ణాటక సాహిత్యపరిషదధ్యక్షులు లయిన సర్ శ్రీ కంఠీరవ నరసింహరాజ ఒడయర్ బహద్దరు వారు కర్ణాటకులలోఁ బెక్కురలోఁ గల మూఢవిశ్వాసమును నజ్ఞానమును దొలఁగించి వారికిఁ బ్రకృతినియమముల విషయములలోఁ దెలివిని గలిగించుటకయి సులభగ్రాహ్యము లగు వైజ్ఞానికపుస్తకములను వ్రాయించి ముద్రించి ప్రకటించుటకయి 2500 రూపాయలు పరిషత్తునకు దయచేసిరఁట. ఆ ధనములో నుండి పరిషదుపాధ్యక్షులు లయిన రాజసభాభూషణ కర్పూర శ్రీనివాసరావుగారు, అనువాదకు లగు వేంకటేశ అయ్యంగారి యొద్దనుండి యీ జ్యోతిర్వినోదిని దీసికొని పరిషత్సభ్యులతో నాలోచించి 500 రూపాయలు బహుమాన మొసఁగి యీ రీతిం బరిషత్పక్షమునఁ బ్రకటించిరి. ఇట్టి గ్రంథములు మన యాంధ్రమునను వెలసి విజ్ఞానమును వెలయించుటకయి యాంధ్రులలో నుదారు లగు విత్తాధికులు భాషాసంస్థలకుఁ దోడ్పడుదురుగాక. ఆంధ్రసాహిత్యపరిషత్తు వెనుక నిట్టిదొక జ్యోతిశ్శాస్త్రసారమును బ్రకటించినది గాని యది జనాదరమునఁ గోరుచున్నది.

ఈ జ్యోతిర్వినోదిని, జ్యోతిశ్శాస్త్రసంబంధము లగు సమస్తవిషయములను దెలుపుచున్నది. దీని వెల రెండు రూపాయలు. బెంగుళూరు కర్ణాటక సాహిత్య పరిషత్కార్యాలయమున దొరకును.

---

(4) కష్టజీవి:—శ్రీయుత తంగిరాల రామనాథశర్మగారిచే రచియింపఁబడినది. నెల్లూరు, ఆంధ్రసాహితీగ్రంథాలయమున వెలువడిన మొదటి గ్రంథము. 500 పద్యములు.

క. శృంగారము వేదాంతము, సంగద్వితయంబుగాఁగ సమిత ప్రౌఢిన్
రంగారఁ గష్టజీవిన్, సంగతిఁ గాంచు రకు మిగుల సంతస మొదవన్.

గీ. రసికులకు రమ్యమై యించురసముఁ బోల్లు
పోల్కి ప్రతిపద్యమున మేల్మిఁ బొలుచునటుల
రసికురాంత్రకు రమ్యమై రసన జుంటి
తేనె చందాన సంత వర్ధిల్లునటుల.

గీ. రోగులకుఁ బుణ్యపాప మిశ్రోగ్రకర్మ
కాష్ఠములు గాల్ప శుచిరూపుఁ గాలునటుల
రోగినుల కపవిత్ర సంభోగమోహ
జలధి గడవంగ నావయై వెలయునటుల.

క. కవితాకంతాభరణుఁడఁ, బ్రవిమలమతి రామనాథ ప్రఖ్యాతాఖ్యుం
డవు నే విరచించితి మా,ధవగురు కరుణాకటాక్ష ధన్యాత్ముఁడ నై.

అని కవిగారు గ్రంథములోని సారమును దుదను దెల్పినటులుగా నీపద్య కావ్యము తనరుచున్నది. ప్రతిపద్యమును రసాస్పదముగ నున్నది. తెలుఁగుఁ బద్యంబుల నరగుణము లగు ననేక లోకోక్తులు గలిగి విడువక చదువ మనసు పుట్టించును. ధారగల కవిత్వము. ఉచితపదయుత రచనగలది. స్త్రీపురుషోప యోగము లగు నీతివాక్యములిందుఁ బెక్కులు గలవు. పద్యోపేతమైన యీ గ్రంథమునఁ గవిగారి నవీన మార్గము మెచ్చఁదగియున్నది. పాఠకులు చదివి యానందింతురు గాక. వెల రు 1. మచ్చు చూడుఁడు.

మ. తరుణీ వందురఁ బోకు మింములకుఁ జిత్తంబందు నెవ్వారికిం
జిరకాలంబును నుండఁబోవు తలఁపన్ శ్రీసంపదల్ వానిచే
గరువం బొందిన వారు మూఢు లిది నిక్కం బైనఁ గానిష్టు ప
త్వర విూచోటును బాసి పోవుదము కాంతారంబులం జేరఁగన్. 165

చ. ఘనకవితా ప్రతీతుఁ డగుఁ గావునఁ గమ్మని పల్కుఁ దేనియల్
చినుక నుదాహరించి తను చెప్పిన దంతయు వారు భక్తితో
విన మతబోధ సేసె నట వేలకువేల్గుమిగూడఁ జొచ్చి రో
య్యన నిజభక్తి మార్గగుల కబ్బెవె శిష్యపరంపరల్ ధరన్. 347

నెల్లూరు ఆంధ్రసాహితీ గ్రంథాలయము మేనేజరుగారియొద్ద దొరకును.

---

(5) సీమంతిని:—ఆంధ్రప్రచారిణి గ్రంథమాల-౭౧ పుష్పము. శ్రీవేంకటపార్వతీశ్వరకవులలో నొక రగు పార్వతీశ్వరకవిగారిచే వంగభాషలో, పాంచఖడీదేవుగారిచే రచియింపఁబడిన సతీసీమంతిని యనునవలనుండి తెనుఁగు చేయఁబడినది. ౨౦3 పుటలును 34 ప్రకరణములును గలది. వెల రు 1-8-0. పిఠాపురములో నాంధ్రప్రచారిణీ కార్యాలయమున దొరకును.

---

(6) విష్ణుపురాణము:—కలిదిండి భావనారాయణప్రణీతము. నాలు గంశములు. చెన్నపురి విశ్వకళాపరిషత్ప్రాచ్యపరిశోధనాలయ ప్రచురణములలో నాంధ్రగ్రంథమాలలో నిది మొదటిది. తెనుఁగుపురాణములలో నింత యథామాతృక మయినరచనయే కన్పట్ట దని ప్రకాశకులు తెల్పుచున్నారు. ఆంధ్రకవులలో మొదటనుండి వచ్చు నాచారమునే యీకవియు ననుసరించి

నాఁడు. తనకాలము నెచ్చటను దెలిసికొనుట కాధారములను గనఁబఱుప లేదు. ఇతర గ్రంథములో నొకయాధార మున్నను దానినిబట్టి యైనను బ్రకాశకులు కాలనిర్ణయము చేయుటకు సాహసింపఁజాల రైరి. వీరు, "కొన్ని వ్యాకరణములను బ్రమాణముగాఁ గైకొని యీగ్రంథమును బరీక్షించినచోఁ దప్పు లని చెప్పఁదగిన ప్రయోగములు కొన్ని పొడగట్టును, కాని మేము వానిని దప్పు లనక ప్రయోగవిశేషము లందుము. వేమన స్వతంత్రుఁడును బహుగ్రంథకర్తయునగు కవిని సమగ్రలక్షణమునకు విధేయుని జేయుట శాస్త్రవిరుద్ధము" అని వ్రాసిరి. కేశవ! అచ్యుత ! అనుటకు కేశవాచ్యుత యనుట తప్పుగాక విశేషమేమై, సతుల వేయినుండని అనుటకు సతుల వెయ్యిఁటిఁ గనియె ననునది తప్పుగాక విశేషమే యైనచోఁ బండితులు, విద్యార్థులు, స్వతంత్రులు, బహుగ్రంథపరిశీలకులుఁ గూడఁ జివరతప్పొప్పులపట్టిక వేయ నక్కఱయే లేదు. అవియును విశేషములే యనవచ్చును. విశ్వకళాపరిషత్తులోని పండితులుగూడ సమగ్రలక్షణములకు విధేయులు గావలయునా! దీనివెల రు 2-8-0. మద్రాసు యూనివర్సిటీ ఓరియంటల్ రిసర్చి ఆఫీసులో దొరకును.

మచ్చునకుఁ గొన్ని పద్యములు.

ఉ. సాగిలిమ్రొక్కి హస్తజలజంబుల మోడ్చి నృపాలసూనుఁ డ
ద్యోగులఁ జూచి యిట్లనియె నోమహనీయతరప్రభావభ
వ్యాగమవేదులార! ధ్రువుఁ డందురు నన్ను, మదీయపూర్వపు
ణ్యాగమనంబున న్మిము మహాత్ముఁ గంటి ఫలించెఁ గోరికల్. (ప్రథమ 272)

చ. ముసలహలాభిశోభితసమున్నతదోర్యుగుఁ డేకకుండలో
ల్లసనలసత్త్రపోలుఁ డచలస్వఫణాగ్రమణీగణప్రభా
ప్రసరణరంజితాఖిలధరావలయుండు లయుం డనంతుఁ డు
క్పసముగఁ దాల్చునీభువనపంక్తులతోడి యజాండభాండముల్. (ద్వితీ.72)

చ. వనజదళాక్ష, భక్తజనవర్గము డగ్గరఁ బోవరాదు, పో
యినయపుడే మదాంధదనుజేభఘటావిఘటీకృతప్రచం
డనిబిడరోషకేసరి భటా! హరిచక్రము విక్రమించినన్
మనతలలెల్లఁ బోవు ననుమానము లేదిది నీకుఁ జెప్పితిన్. (తృతీ. 103)

శ్రీరస్తు.

బాలసరస్వతీయపీఠిక.

దేశభాషలు సంస్కృతిగర్హితము లైన వని చెప్పుచు నయ్యవి హేయము లని విశ్వసించు దురాచారము నడఁగఁ ద్రొక్కి దేశభాష యగునాంధ్రమును బండి తాదరణపాత్రముగఁ జేసినవాఁడును దొలుదొలుత నాంధ్రమునఁ గావ్యరచన మునకు దారి చూపినవాఁడును నన్నయభట్టారకుఁడు. నన్నయభట్టునకుఁ బూర్వము కావ్యము లున్న వందురు గాని యందుఁలకుఁ దగినప్రబలప్రమాణ ములు కాన్పింపవు. నన్నయభట్టు భారతామ్నాయము నాంధ్రీకరించినట్లును, ఆంధ్రశబ్దచింతామణి యను నాంధ్ర వ్యాకరణమును రచించి శబ్దశాసనుఁ డను బిరుదము నందినట్లును నాంధ్రులకు విశద మయియే యున్నది.

చాలకాలము వఱకును నడఁగి యున్న యీయాంధ్రశబ్ద చింతామణిని, ఎలకూచి బాలసరస్వతి ప్రకటించి దానికిఁ డీకను వ్రాసెను. ఆంధ్రశబ్దచింతా మణిటీక నే గాక "భాషావివరణము, చంద్రికాపరిణయము, రాఘవయాదవ పాండవీయము మొదలగు కొన్నిగ్రంథముల నితఁడు రచించియుండెను. నన్న యాథర్వణుల పిదప నాంధ్రభాషయందు సమగ్ర మైనపాండిత్యమును సంపా దించినవారిలో నితఁడు ముఖ్యుఁ డనుటలో నతిశయోక్తి యుండనేరదు. "భా ష్యాది బహుశాస్త్ర పరిచయోదాత్తుఁడ" అని పీఠికలోఁ జెప్పినదానిని బట్టి యాంధ్రమందే గాక సంస్కృతమునందును దలస్పర్శి యగుపాండిత్య మితనికిఁ గల దని స్ఫుట మగుచున్నది. ఇతని రాఘవయాదవపాండవీయమునకు రాఘవ పాండవీయ హరిశ్చంద్రనలోపాఖ్యానములు మార్గదర్శకము లని చెప్పవచ్చును. ఈగ్రంథము భాషాస్వాతంత్ర్యమును బాండిత్యప్రకర్షమును వెల్లడి చేయును, గాని, రసమయకావ్యవ్యపదేశమునకు యోగ్యము గా దనుటలో విమర్శకులు విప్రతిపన్నులు కాఁజాలరు. ఇట్టి శ్లేషకావ్యములు భాషాసంప్రదాయముల ను భాషానియమములను దెలుపుటలో నెక్కువయుపయోగింపఁగలవు.

ఆంధ్రశబ్దచింతామణి సిద్ధునివలనఁ దనకు లభించినట్లు లీ కవి "శివ యోగివర్యునిచే దేవచోదనం బరిప్రాప్తమైన యాంధ్రశబ్ద చింతామణి" యని పీఠికలో వ్రాసియున్నాఁడు. అప్పకవిమాత్రము "ఆలోకనుతుఁడు మొన్నఁటి, కీలకసమ నామతంగ గిరికడ నొసఁగెన్, బాలసరస్వతులకు" (ఆ1-పద్య) అని

సారంగధరుఁడు బాలసరస్వతి కిచ్చినట్లు చెప్పెను. బాలసరస్వతి సారంగధరుఁ డిచ్చినట్లు వ్రాయలేదు. శివయోగివర్యుఁ డిచ్చినట్లు చెప్పెను. ఆశివయోగివర్యుఁడు సారంగధరుఁడే యై యుండు నని యప్పకవి యూహించి యుండును. సారంగధరకథ విశ్వసనీయ మైనను గాకపోయినను నీయాంధ్రశబ్దచింతామణి నన్నయభట్టుచే రచియింపఁబడినదె నని యింతవఱకు విమర్శకులచే నిర్ధరింపఁబడియే యున్నది.

బాలసరస్వతిచేత రచియింపఁ బడిన యీటీక పండితులచేఁ బ్రమాణభూతముగా గ్రహింపఁబడినట్లు "ఎలకూచి బాలసరస్వతి సకలభాషాకవి మహోపాధ్యాయ ప్రణీతాంధ్రవ్యాఖ్యానగ్రంథం బాధారంబుగా రచియింపఁబూని" అను నప్పకవివాక్యమువలన వెల్లడి యగుచున్నది. అహోబలపండితుఁడు:--"టీకా బాలసరస్వతీ కవికృతా శుద్ధాంధ్రవాగ్గుంభితా, సూత్రస్థితపదార్థమాత్ర కథన ప్రక్షీణశక్తి స్తతః, కస్తుష్యే ద్బువి పండితః కవివరః" అని యితనిటీక శుద్ధాంధ్రవాగ్గుంభిత మై (అనఁగా దోషరహిత మైన యాంధ్రవాక్కులచే) యొప్పుచున్నను సూత్రమందలి పదముల యర్థము మాత్రమే ప్రకటించుచున్న దని యు నందువలన నల్పశక్తిగల (అనఁగాఁ దక్కువ యుపయోగము గల) యీటీకవలనఁ బండితులు తృప్తిఁ బొందఁజాల రనియును జెప్పెను. ఈయహోబల పండితుని వాక్యమునందు సత్యము లేకపోలేదు. కాని, యీ టీక సమస్తాంధ్రవైయాకరణులకును మార్గదర్శక మై యున్న దని చెప్పుట కెంతమాత్రము సందేహము లేదు.

ఇతఁడు తనటీకను భాష్యమని "ఆంధ్రవ్యాకరణ భాష్యనిబంధనోత్సుకుఁడనై" అనువాక్యముచే వ్యవహరించియున్నాఁడు. సామాన్యముగా భాష్యలక్షణము-"సూత్రార్థోవర్ణ్యతే యత్ర వాక్యైః సూత్రానుకారిభిః। స్వపదానిచ వర్ణ్యన్తే భాష్యం భాష్యవిదో విదుః" అని చెప్పఁబడి యున్నను నిది భాష్యమను వ్యవహారమునకుఁ దగియుండలే దని చెప్పవచ్చును. సంస్కృతవ్యాకరణమహాబ్ధిని నాలోడించిన పతంజలికృత వ్యాఖ్యానమునకును దత్త్వప్రతిపాదక మగు శంకరాచార్యకృత బ్రహ్మమీమాంసా సూత్రవ్యాఖ్యానమునకును నట్టి యాఖ్య తగి యున్నది.

బాలసరస్వతీయము నందలి పీఠికలోని యైదవపద్యమునందు "తెలుఁగు వ్యాకరణంబు" అని కలదు. "సంయుక్తే సంస్కృతాద్యై స్స్యాత్తత్సత్త్వ మాంధ్ర

పదం లఘు” అనుదానినిబట్టి “తెలుఁగు” అనుపదములోని యంత్యవర్ణము గురువు కాదు. గురు ్వు కానిచో ఛందోభంగ మగును శ్రీనాథుని హరవిలాసములో “స్పష్టశేషుఁడు” (ఆ 2.ప.8) అని యేతాదృశప్రయోగమును గలదు. ఇవి ప్రమాదపతితము లని చెప్పుటయుక్తము. తెలుఁగువ్యాకరణము అనునది సాధువుగాఁ జేయవలయు నన్న “తెలుఁగౌ వ్యాకరణంబు” అని కాని, తెలుఁగుఁ వ్యాకరణంబు” అని కాని దిద్దవలయును. “తెలుఁగుఁ వ్యాకరణంబు”అను దానిలో నకారపుఁ బొల్లు వ్రాఁతపొరపాటువలనఁ బోయిన దేమో యనియు నూహింపఁదగును.

ఆంధ్రశబ్దచింతామణి చాలకాల మడఁగి యుండిన కారణముచేత దాని యం దనేకము లగు పాఠభేదములు సంభవించెను. బాలసరస్వతి గ్రహించిన పాఠ మొకవిధముగను, అప్పకవి గ్రహించినపాఠ మొకవిధముగను, గనఁబడుచున్నది. అహోబలపతి నన్నయభట్టీయమున ననేకపాఠభేదము లగపడుచున్నవనియుఁ దానుమాత్రము బాలసరస్వతి యంగీకరించినపాఠమునే స్వీకరింతు ననియు వాక్రుచ్చెను. దీనివిబట్టి యప్పకవీయపాఠములు యుక్తముగా లే వనుసంగతి సూచిత మగుచున్నది. సూత్రక్రమములోఁ గూడ భేదము లున్నవి.

“ఏతా స్సంజ్ఞా స్సర్వా జ్ఞాత్వా పశ్చాత్ప్రవర్తయే దత్ర”-.ఇది యప్పకవీయములో “స్థిరా ఇతరే” అనుసూత్రము తర్వాత నున్నయది. ఈసంజ్ఞలను దెలిసికొని యిందుఁ బ్రవర్తింపవలయు నని దీనియర్థము. ఇట్లు చెప్పుటవలనఁ బ్రత్యేకప్రయోజన మేమియు లేదు గావున బాలసరస్వతీయములో నిది లేకున్నను నిర్బాధకము.

“బాలేందుపరిధి” ప్రభృతిలిప్యుద్ధారకశ్లోకములు-ఇవి బాలసరస్వతీయములోఁ జూపట్టుట లేదు. అథర్వణాచార్యులు తనకాలమునకు మారిన లిపి ప్రకారము “పంచవర్గాద్యోవర్ణాః” అనుశ్లోకములచే సంస్కరించి యుండుటచే నథర్వణుని కంటెఁ బూర్వుఁడగు నన్నయభట్టు “బాలేందుపరిధి” మొదలగుశ్లోకముల రచించి యుండె నని యును నవి ప్రక్షిప్తములు కా వని యును దోఁచుచున్నది. “పంచవర్గాద్యోవర్ణాః” అను నథర్వణశ్లోకములు “బాలేందుపరిధి”అనుశ్లోకములకు శేషపూరకములు. అప్పటి లిపికి లిప్యుద్ధారకశ్లోకోక్త లిపికిని సరిపడకుండుటచేఁ గావలయు బాలసరస్వతి “బాలేందుపరిధి” మొదలగుశ్లోకములను విడిచియుండును అతనికి దొరకిన ప్రతిలో నవి లేవేమోయని కూడ ననుకొనవచ్చును.

“ఆద్యాయాః పఞ్చాశద్వర్ణాః ప్రకృతేస్తు తేదశోనాస్యాః సప్తత్రింశదిహా”

ఇది యప్పకవీయపాఠము. బాలసరస్వతీయములో “సప్తత్రింశదిహా”అను చోట “షట్త్రింశదత్ర’’ అని కలదు. అక్షరపరిగణనములోఁగూడ “యరయుగలయుగ సవహాశ్చ హాలః” అని యప్పకవీయములో నుండఁగా ‘‘యరలవసహాళంతు హాల్వర్గః” అని బాలసరస్వతీయములో నున్నది. “సప్తత్రింశ దిహా” అను పాఠమును గల్పించి యప్పకవియో మఱి యొకరో, నన్నయభట్టు, అలఘులకారమును (ళ) గ్రహించి యలఘు రేఫమును (ఱ) విడిచి యుండఁ డను నుద్దేశముతో ‘‘రయుగలయుగ” అని లఘ్వలఘు రేఫములను గూడ సూత్రములోనే స్థూలదృష్టితోఁ జేర్చి యుండవచ్చును. నీళ్లు మొద లగువానిలోని బహువచనమందలి ళకార మలఘులకారము. తల, నెల మొద లగువానిలోని లకారము లఘులకారము. ఇఁకఁ- దళుకు, బెళుకు-ఇత్యాది పదస్థ స్వతస్సిద్ధ ళకారములు వర్ణాంతరములు కాని యలఘులకారములు కావు. కనుక నీవర్ణాంతర మగు ళకారమే “యరలవసహాళంతు హాల్వర్గః” అనుదానిలో గ్రహింపఁబడెను. అలఘు రేఫము గ్రహింపఁబడనియట్లే యలఘులకారమును గ్రహింపఁబడలేదు. ఈగూఢాశయముఁ దెలిసికొనలేక యెవరో పైపాఠమును గల్పించి యుందురు. “షట్త్రింశ దత్ర” అనుపాఠమునందే సామంజస్యముగనుపట్టుచున్నది.

‘‘వికృతిపదాదౌ ప్రథమా స్తస్థ తృతీయానునాసికా న స్తః’’

ఇయ్యది బాలసరస్వతీయములో లేదు. ఇదియుఁ బ్రక్షిప్తపాఠమే. ఈపాఠమున కనుసారముగా “అద్యః క్రియాసు భూతార్థ ద్యోతిన మాద్యగం వినా సర్వః” అను పాఠములోని ‘‘ఆద్యగం వినా”అను దానిని దొలఁగించి “భూతార్థ సముద్ద్యోతినం వినా సర్వః’’ అను పాఠమును గల్పించుటలో నన్నయమతమున నాదియందు యకారము లేదనియు నన్నయయే యచ్చతెనుఁగు పదముల మొదట యకారణకారము లుండ వని చెప్పె ననియు వారి యభిప్రాయము. కాని, వారికల్పనమున కనుసారముగ “సర్వత్రాప్యత్ర ఖార్యాం యస్యత్ర తత్ప్రకృతికేభ్యః” ఆదియందు యకారము సంగీకరించిననే కాని యీసూత్రము కుదురదు. కనుక నాదియందు యకార మున్నదనియే నన్నయయభిప్రాయము. మఱియు నాదియందు యకారము సంగీకరించి యుండుటచేతనే యథర్వణుఁడును “వికృత్యాది గతో యోత్ర స్యాచ్ఛబ్దాన్తర యోగతః, ప్రాణమాత్రావశేష స్స్యా దత్ర శ్రీకవిసమ్మతేః” అని చెప్పియున్నాఁడు. “వికృత్యా

దాథవే న్నణః" అని యథర్వణుఁడు చెప్పుటచే నన్నయభట్టు ణకారమునుగు ఱించి చెప్పినట్లు కూడ స్పష్టపడుచున్నది గదా. నన్నయభట్టు చెప్పియుండిన నథర్వణుఁడు పునరుక్తముగాఁ జెప్పియుండఁడు.

"అయిగవుగాదేశౌ స్త్రః క్రమేణ వక్రతమయో ర్వా"-ఇది యప్పకవీయ పాఠము. దీనికి బాలసరస్వతి "వాయి రవు ర్వక్రతమా" అను పాఠము నంగీకరించెను. పైనివ్రాసిన యప్పకవీయపాఠములో - ఐ, ఔ లకు అయి, అవులు వచ్చునని యర్థము చెప్పితీఱవలయును. "వాయిరవుర్వక్రతమా" అనుపాఠములో అయి, అవులకు-ఐ, ఔలు వచ్చునన్న యర్థము గూడఁ జెప్పవచ్చును. పైసూత్రములో బాలసరస్వత్యప్పకవులు వక్రతమములను స్థానులుగను, అయి, అవుల నాదేశములుగను జెప్పి-ఐన, అయిన, ఔర, అవుర, యని యుదాహరించి యున్నారు. ఇట విమర్శింపఁగా, ఐన, ఔర, యనునవి యగుధాతువు మీఁదనైన రూపములు. "క్వచి ద్గకా కో వః" అని వకారము రాఁగా, "అవు" నని యగును. అయి, అయిన, యనురూపములు నగుధాతురూపములే. కావున, అయిన, అవుర, అనునవియే ప్రకృతులు. ప్రకృతుల కాదేశములు చెప్పఁదగును, గాని, వికృతములకుఁ జెప్పుట తగదుగదా. పోనీ, "ఔ" ధాతువే ప్రకృతి యందమన్నఁ దెలుఁగున నుదంతధాతువులే కాని యితరములు లేవు. ఆంధ్రభాషాసంప్రదాయవిరుద్ధముగా నీధాతువు నొక్కదానినే యాకారాంతముగా నంగీకరించుట యుక్తము గాదు. కాన, అయి, అవులే ప్రకృతులనియు-ఐ, ఔ లే యాదేశము లనియుఁ జెప్పవలయును. అందుచేత "వాయి రవు ర్వక్రతమా" అను పాఠమే శబ్దశాసనుల సమ్మతమై యుండును. అయినను నీసూత్రము దగ్గఱఁ బూర్వవ్యాఖ్యాత లందఱును బొరపడియున్నారు. అహోబలుఁడు మాత్రము రెండువిధములుగను వ్యాఖ్యానముచేసెను.

" అద్యః క్రియాసు భూతాద్యర్థ సముద్ద్యోతినం వినా సర్వః" ఇది యప్పకవీయ పాఠము. బాలసరస్వతీయములో " భూతార్థద్యోతిన మాద్యగం వినా సర్వః " అని కలదు. " వికృతిపదాదా ప్రథమాంతస్థ తృతీయానునాసికౌ న స్తః " అనుదానినిబట్టి యీకారికలోని " అద్యగం " అనుదానిని దీసివేసి " భూతాద్యర్థసముద్ద్యోతినం " అని దిద్దంబడెనని పూర్వము చెప్పియుంటిని. "సర్వత్రా ట్వత్త్వార్యం యస్య ద్రుతప్రకృతికేభ్యః " అను దానిని దీసివేయ మఱచుటచేఁ బూర్వపరవిరోధము ప్రాప్తించినది. "అద్యగం" అను దశముచే నా

దియందు యకారసిద్ధి గలుగుచున్నది. కాననే "సర్వత్రా జ్వత్త్వార్యం" అను సూత్రముచే నచ్చార్యము విధింపఁబడియెను. లేకున్న నీసూత్రము వ్యర్థము. మఱియు "అద్యః క్రియాసు" అనుసూత్రమునకు "యెనఁడు, యోయెన్" ఇత్యాదులం దెత్వమే కాని యత్వము (అ) గా దని సందేహనివారణమే ప్రయోజనము. కాని, యకారము మీఁద నెచ్చటెచ్చట నెత్వము కలదో చెప్పుటకుఁ గాదు. కానఁ "బోయెడి" ఇత్యాదుల నీసూత్రముచే సాధింపవలసిన యవసరము లేదు. మఱియు నత్వవిధానమే యైనచోఁ "జెయువు"-ఇత్యాదుల నుత్వాదులు దుష్టము లనవలసివచ్చును. లోకముగోఁ-బోయెన్-ఇత్యాదులం దత్వభ్రాంతి గలుగుచుండుటచేతనే "అయ్యో! నాసుతు గ్రగ్గ యెత్తుకొనిపోయన్" (వేంకటనాథుని పంచతంత్రము) ఇత్యాద్యపప్రయోగములు సంభవింపవలసి వచ్చెను. కాన నప్పకవిపాఠము కల్పిత మనక తప్పదు.

"క్వచిదపి నస్త ఉదోతా దన్త్యోష్ఠ భవస్య వికృతిశబ్దాదౌ"-ఇదియుఁ గల్పితమే. ఇది బాలసరస్వతీయములో లేదు. నన్నయభట్టెచ్చటెచ్చట సంశయము గలుగుచుండునో యచ్చటచ్చటనే ప్రత్యేకవిధి చేసియున్నాఁడు. తెలుఁగుపదముల మొదట లేనివర్ణములం జెప్పుట యతని యుద్దేశము గాదు. అట్లే చెప్పఁ దలఁచుకొన్నచో "ళ" మొదలయినవి కూడ మొదట నుండవని చెప్పియుండును.

"శుభవర్ణాః శుభశబ్దాః" ఇది మొదలుకొని "సర్వే లఘ్వక్షరా ఇతి జ్ఞేయాః" అనునంతవఱకు నివి బాలసరస్వతీయములో లేవు. ఛందశ్శాస్త్రము ను ముఖ్యముగాఁ జెప్పఁ దలఁచినవాఁ డగుటచే నప్పకవియో మఱియొకరో వీనిని జేర్చి యుందురు. ప్రధానముగ వ్యాకరణవిషయములఁ జెప్పఁ దలఁచుకొన్న నన్నయభట్టు వ్యాకరణమున కుపయోగింపని ఛందశ్శాస్త్రవిషయముల నింతగాఁ జెప్పి యుండఁడు. బాలసరస్వతీయములో "ఇంద్రాద్యా అపిచ గణాః" అని ఛందస్సును గుఱించి యొకశ్లోకము మాత్రము గలదు. ఇది నన్నయ చెప్పి యుండును. ఇట్లు చెప్పుట యతనికి సహజ మై యున్నది.

"ధాతుపదసమ్భవానాం విశేషణానా ముత స్తథాను మచి" ఈయప్పకవీయపాఠమును బ్రక్షిప్తమే. నన్నయభట్టుమతమునఁ దద్ధర్మక్రియలును దద్ధర్మక్రియాజన్యవిశేషణములును ద్రుతాంతములు. కావుననే, "నహ్యత్ర ద్ధర్మోక్తః" అనుదానిచే "రక్షించు నంబ" ఇత్యాదుల సంధి నిషేధింపఁబడినది. రద్ధర్మ మనఁ గద్ధర్మక్రియయుఁ దజ్జన్యవిశేషణమును.

"బో రద్భుతశబ్దార్థే"—ఇది బాలసరస్వతీయములో లేదు. నన్నయభట్టు లక్ష్యసాధనమును దిక్ప్రదర్శనముగ మాత్రము చూపియున్నాఁడు. అందును సామాన్యము లగువానినే చూపెను గాని ప్రత్యేకముగ నొక్కొక్కశబ్దమును సాధించినట్లు గన్పట్టదు. ఎక్కడనయిన సాధించినను నావ మొదలగు సంస్కృతసమరూపములను మాత్రము సాధించెను. కాన నొక్క యబ్రమను శబ్దముయొక్క నిష్పత్తికై సూత్రరచన చేసియుండఁడు. "అన్యేషాంచప్రయోగమహితానాం" అనుదానిచే నీరూపముకూడ సిద్ధించును. పోనీ, యీరూపమును సాధించెననుకొందమన్నను సజాతీయము లగు కప్రము మొదలగురూపముల నేల సాధింపలేదు దానికిఁ గూడ నొకసూత్రము వ్రాయవలయును గదా! కావున నబ్రము కప్రము మొదలగునవి " అన్యేషాం చ ప్రయోగమహితానాం " అనుదానిచేతనే సాధించుకొనవలయు నని నన్నయ యభిప్రాయమై యుండును, గనుక, నిదిప్రక్షిప్తము.

" వికృతిపదే లాటోరపి " ఈయప్పకవి పాఠమును బ్రక్షిప్తము— ఈ సూత్రమున కుదాహరణములు- అట్లు, ఇట్లు, ఎట్లు- ఇవి " డలటాముదితాం లుక్స్యాత్ " అనుదానిచే సిద్ధించును.

" నుమ్యోత్వో హ ల్యథర్వణాచార్యమతాత్ "- ఇది బాలసరస్వతీయములో లేదు. అథర్వణాచార్యుఁడు నన్నయతర్వాతివాఁ డగుటచే నన్నయయథర్వణ మతప్రదర్శనము చేయుట సంభవింపదు. కాన "నుమ్యోత్వః పరుషాణాం "అను బాలసరస్వతీయపాఠమే సరి యైనది.

" లోపో వాస్యా త్తేషా మితశ్చ తద్వ త్త్రివిక్రమ మతేన "- అని యప్పకవీయములో మాత్ర మున్నది. దీనియర్థము "డలటా ముదితాం తస్యచవా లుక్ " అనుదానిచేతనే సిద్ధించుచుండ నిట్లు పునరుక్తముగ నన్నయ సూత్రము రచియించియుండఁడు. త్రివిక్రమ మత ప్రదర్శనమే ఫల మన్నచో "డలటా ముదితాం" అనునది యనావశ్యకము.

ఇట్లు ప్రక్షిప్తపాఠము లసంగతముగ నప్పకవీయమునఁ జూపట్టుచున్నయవి. బాలసరస్వతి గ్రంథము నాధారముగఁ దీసికొని కూడ నప్పకవి యేల పొరపడెనో తెలియదు.

పూర్వవ్యాకరణకర్తలు తఱచుగఁ దాము ప్రమాణముగ గ్రహించిన వ్యాకరణగ్రంథములనుండి తదుదాహృతలక్ష్యములనే యుదాహరించుచు నిత

రవిషయములందుఁ గూడ వారి ననుసరించుట యొక యాచారమై యున్నది. అట్టియాచారముచొప్పుననే యప్పకవ్యహోబలపండితులు బాలసరస్వతిటీకనే చాలవఱ కనుసరించి యున్నారు.

"కేవలతయా నుసర్ప త్యుభేచ యేయం యథా తథా భాషా"- కొన్ని తెలుఁగుమాటలు సంస్కృతమునకే ప్రత్యేకముగాఁ దద్భవతత్సమము లౌను. అది యెట్లంటేని సముద్రమునకు సంగ్రము, చంద్రునకుఁ జందురుఁడు, మొదలైనవి-ప్రాకృతమున కైన సముద్దము, చందుఁడు, అసిరావలయును. అని బాలసరస్వతి. సంజ్ఞా. 3 శ్లో.

" తెలుఁగు లొక్క కొన్ని దేవతాభాషనె, తద్భవంబు లగుచుఁ దనరుచుండు
ధరణిఁగొన్నిప్రాకృతముననే యగుచుండుఁ, దెలియవలయువాని తెలుఁగులెల్ల.
"ప్రాకృతమునంటకనిలింపభాషనయ్యెఁ, దజ్జముసముగ్రమునకుసంద్రంబటంచు
నాకసవ్భాష నంటక ప్రాకృతమున, నైనచో దానిని సముద్ద మనఁగవలదె.
(అప్పకవీయము 1ఆ-192 ప.)

ఇంక లక్ష్మికి లచ్చి ఖడ్గమునకు కగ్గము మొదలయినవి సంస్కృతమును ముట్టక ప్రాకృతమునకే తద్భవములైనవి- (బాలస-సంజ్ఞా- 3. శ్లో.)

క. నాకులభాషను ముట్టక, ప్రాకృతమున లక్ష్మిదాఁ బరఁగు లచ్చియనన్,
నాకోక్తి యైన లక్ష్మికిఁ, బ్రాకటముగ లక్కిమి యని పలుకఁగవలదే-
(అప్పక. 1 ఆ. 193.)

"వించున్నాము, ఘటింపఁగలఁడు, చనఁడు- అనెడివి త్రిజర్థ్యములు కాకున్నను బ్రథమాసమానములు గనుక సున్నలోనివే గానే తెలియునది-" (బాలస- సంజ్ఞా- 14 శ్లో.)

గీ. నవ్వుచున్నాఁడు వచ్చుచున్నాఁడు వాఁడు
మనఁగలఁ డటన్నఁ ద్రిజర్థ్యమంబు లెందుఁ
గాకయును బ్రథమలలోనఁ గలసి సరసి
జాతనేత్ర కళాప్రదేశంబు లగును- (అప్పక-5 ఆ. 30ప.)

"వించున్నాఁడు, ఘటింపఁగలఁడు, చనఁడు, ఇత్యాదీనాం త్రిజర్థ్యమత్వాభావేపి ప్రథమాసమత్వేన సంగ్రహాణ మితి జ్ఞేయః"- (అహోబల 171 పుట.)

"తస్యస్యాచ్చ పూర్ణబిన్దు రపి"-"బిన్దురపి" యని యపి శబ్దము పెట్టినందుచేతఁ గొన్నిచోటులరాదు- చనుచు, ఎన్నుచు, పూనుచు-(బాలస-సం-8 శ్లో)

క. చనుచును, బూనుచు, నెన్నుచు, ననుకొన్నిటఁదక్క- (అప్పక- 5-182 (

అపిశబ్దాత్, చనుచున్, ఎన్నుచుఁ, పూనుచు న్నిత్యాది నైవ తత్సా ర్వ మితి జ్ఞేయం- (అహో. 196 పుట.)

"మహతోనితా విభక్తౌ టాదా వచనద్వయే క్రమేణ స్తః-" తృతీయా డా యనక టాదా యని యేకవచనప్రధానముగా నిర్దేశించినాఁడు గనుకనీ కార్య మేకవచనములకే యవశ్యము. బహువచనములకును అమహత్తులకును లాగమము వచ్చు నని జ్ఞాపకము. (బాలస. అజన్త- 6. శ్లో.)

అత్రేయం చిన్తా విభక్తా విత్యేకవచనే నాయ మర్థోజ్ఞాప్యతే నేరేవ వకత్వార్థస్య నుహాతినియమః, బహుత్వార్థకస్య లస్యతు అమహతోపి టాదివి భక్తౌ ప్రాప్తి రస్తీతి, "అన్నలతోనరిగ దయ్య యడవులకు" నిత్యాదీ న్యాచా ర్యస్య ప్రయోగశతాని— (అహో. 261 పుట.)

ఔపవిభక్తికలీనా మిల్లుక్ తథైవ డుశ్చస్యాత్- పెండిలి, ఔపవిభక్తిక ము గాకున్నను వచ్చెను. పెండిండ్లు— (బాలస-అజన్త-19 శ్లో)

పెండిలి, పెండిండ్లు- అనౌపవిభక్తికత్వేప్యత్ర ప్రవృత్తిః- (అహో. 341 పుట)

ఇద మద సేత ద్యత్ర చ్ఛబ్దాశ్శబ్దాన్తరాన్వయే బహుళం
హ్రస్వం ప్రపద్య దీర్ఘా ద్విత్వ ముపర్యక్షరస్య జనయన్తి-
శబ్దాంతరము లేకున్నను, ఏది, ఎద్ది, అనుచోట వచ్చును. (ద్విత్వమని భావము) (బాలస- హలం- 9 శ్లో.)

బహుళగ్రహణా దేకాక్షరేపి ద్విత్వం, ఎద్ది, అద్ది, ఇద్ది, ఇత్యాది. (అహో- 401)

పునరాగమః క్రియాణాం- క్రియాణాం= క్రియలకు, పునరాగమః= విశేషాగమమువచ్చును, ఇక్కడఁ బునశ్శబ్దము విశేషార్థవాచకము- ఉదాహ రణము- "అవధరింపుమా" అనుచోట, అవధారు అనిపదము- (బాల-క్రి14శ్లో)

పునరాగమః క్రియణా మిత్యుక్తేః పున రపూర్వే విశేషే. చేతి పున రవ్యయార్థవిజ్ఞానాత్. విశేషాగమః క్రియాణా మితి తదర్థః అత ఏవ అవధా రు దేవి ఇతి రూపం నిర్బాధం, అవధరిఁపుము ఇతి తదర్థః. (అహో. 468 పుట.)

సొవుడు, అడ్డనుగుడు- ఇత్యాదిరూపములు వర్తమానార్థమందు, ఇం చుగాగమము లేకయే "లటి డుజ్ స్యాత్" అని డుజ్జు వచ్చిన నయిన వని తెలి సికొనునది. (బాలస- క్రియా. 53 పుట.)

అనవుడు, అడ్డమగుడు- ఇత్యాది తత్ప్రియోగాత్ అనేనైవ సూత్రేణ (వ్యతిరేకార్థేల్యటి లటిడుజ్ స్యాత్ అనుసూత్రముచే) తత్రవర్తమానార్థేడుజ్ భవతీతి ధ్యేయం (అహో-477 పుట) "అనవుడు- ఇత్యాదికము సందర్భపూర్ణమై కనిపింపదు." అని పరిష్కర్తలు వ్రాయుట యవిచారమూలకము. (చూడు. అహో. 477 పుట)

ఇట్లే యనేకస్థలములందు బాలసరస్వతిని, అప్పకవ్యహోబలు లనుసరించి యున్నారు.

అహోబలపండితుఁడు బాలసరస్వతి చేసినవ్యాఖ్యనే యవలంబించుచు నథర్వణకారికల నాయాచోటులఁ బ్రమాణముగాఁ జూపుచు నితరవిషయవిమర్శనము నెక్కుడుగఁ జేసియున్నాఁడు. కాని బాలసరస్వతి చేసిన వ్యాఖ్యానమును దిరస్కరింపలేదు. బాలసరస్వతికి నహోబలపండిత ప్రభృతులకును వ్యాఖ్యానములో విప్రతిపత్తి లేకున్నను లక్ష్యములలో మాత్ర మక్కడక్కడ విప్రతిపత్తి చూపట్టుచున్నది. బాలసరస్వతి "జూదశబ్దము శౌరసేనికే తద్భవము "(సంజ్ఞా 3 శ్లో)'' అని జూదశబ్దమును శౌరసేనీతద్భవముగా వ్రాసెను. ఇట నహోబలపతి జూదశబ్దము శూరసేన తద్భవము గాని శూరసేనతద్భవతద్భవము గాదని ''ఏవంస్థితే జూదశబ్దః శౌరసేనీతద్భవ ఇతి సరస్వత్యోక్తం తద్విచారమాంద్యే నైవ. ఏవ మన్యేపిజ్ఞేయాః" (అహో 271 పుట) అని ఖండించియున్నాఁడు. ''దస్తస్య శౌరసేన్యా మఖ్రేరచో స్తః'' అను సూత్రముచే శూరసేనభాషాభవమైనపుడు దకారము విధింపఁబడినది. ద్యూతశబ్దమునకుఁ బైసూత్రముచేఁ దకారమునకు దకారము. ''ద్యర్యోర్జః'' అను సూత్రముచే ద్యకారమునకు జకారము. ప్రాకృత ప్రకాశములోఁ గూడ ''త్యధ్యద్యాం చఛజాః (ప్రాకృత. ప్రకాశ. 2. పరిచ్ఛే. 27 సూ.) అనుసూత్రముచే ద్యకారమునకు జకారమును, శౌరసేనీ (ప్రాకృ. ప్రకాశ. 12. పరి. 1) అను నధికారములోని ''అనాదావయుజో స్తథయోర్దధౌ" (ప్రా. ప్రకాశ. 12 పరి. సూత్రము 3) అను సూత్రముచేఁ దకారమునకు దకారమును విధింపఁబడెను. ఇట బాలసరస్వతి శూరసేనతద్భవమనుటకుబదులు "శౌరసేనికే తద్భవము'' అని పొరపాటున వ్రాసె నని తోఁచెడిని. జూదశబ్దము ప్రాకృతభాషా భేద మగు శౌరసేనియం దుండును. దానిని దత్సమముగాఁ దెలుఁగులోనికిఁ దీసికొనవలయు నని యహోబలుని యభిప్రాయమై యుండును.

ఔపవిభక్తికసంజ్ఞావర్ణా ప్టింట్యాదయో భవన్తీహ
రుల్వాదే ర్నామ్నాం స్యు స్తేహి విభక్తౌ సమాసేచ.

అను సూత్రములో బాలసరస్వతి "త్రాకునందు, విభక్తియందు లేదు. (ఔపవిభక్తిక మని భావము) త్రాటిచెట్టు సమాసమునఁ గలదు." అని చెప్పెను. త్రాడు అనుచో రేఫ మచ్చుపొరపాటు. తాళార్థకశబ్దము "తాడు" అనియే యుపలభ్య మగుచున్నది. ఇచ్చోటనే యహోబలపతి "తాటికి, తాటిచెట్టు" అని విభక్తిసమాసముల రెంటను ఔపవిభక్తికము వచ్చు నని చెప్పియున్నాఁడు. వ్యవహారములోఁగూడ నౌపవిభక్తికము వినఁబడుచున్నది. ఒక విభక్తిలో నౌపవిభక్తికము వచ్చి మఱియొకదానిలో రాకపోవుటయుండదుగదా. కనుక బాలసరస్వతి యట్లు వ్రాయుట ప్రామాదిక మనియో లేక యప్పటి తన వ్యవహారమును బట్టి చెప్పె ననియో యనవలయును.

"నిత్యందారాదేశ్చ స్యాల్లో ర్లులయో రురౌచతత్రస్తః."

అనుసూత్రములో బాలసరస్వతి "అంద్రు, జవరాంద్రు, కోడంద్రు" అని యుదాహరించి "వాంద్రు, వీంద్రు, విలుకాంద్రు" అనుస్థలముల డకారము మును పేయున్నది. దారాదులలోనివిగనుక రురలువచ్చెను" అని వ్రాసెను. అహోబలపతిమాత్రము దారాదులకు "అంద్రు, జవరాంద్రు, చెల్లెంద్రు, కోడంద్రు" అని యుదాహరించి "అత్రాథర్వణః ప్రాహ- నిత్యం లులౌ రురౌ స్యాతా ముల్లోపో బహులతా డుజః- వాంద్రు, వీంద్రు, అల్లుంద్రు, గండంద్రు" అని యుదాహరించెను. విలుకాంద్రు అనుచోట "కాఁడు గ్గాఁడు ర్భవే దీఁడు రస్తిత్వాద్యర్థయో స్త్రయోః పుంసి రురౌ మతౌ" అనుదానిచే "విలుకాంద్రు" అగు నన్న యుద్దేశముతో "వన్నెకాంద్రు" అని యుదాహరించెను. అథర్వణుఁడు ప్రత్యేకముగాఁ జెప్పుటచే వాండ్రు మొదలగునవి దారాదులలోఁ జేరవు. అలు- అనుదానికిఁ జెల్లెలు, కోడలు, మఱఁదలు-ఇత్యాదులు సజాతీయములు కాని, వాఁడు వీఁడు-ఇత్యాదులు కావని విమర్శకులకుఁ దోఁచకమానదు. ఇట బాలసరస్వతి లక్ష్య సాధనమే ప్రధానముగా నెంచినట్లు తోఁచుచున్నది.

ఎచటనెచట నన్నయ యేయభిప్రాయముతో సూత్రరచనము చేసియుండెనో యచటనచట బాలసరస్వతి యాయభిప్రాయమునే వ్రాసి యున్నాఁడు. "సర్వత్రాజ్యక్షార్యా యస్య ప్రకృతప్రకృతికేభ్యః లుక్సం శ్లేషౌ నాది" అనుచోట బాలసరస్వతి "కలిగనెమ్మె, పికికినెఱ అని యుదాహరించి "కలిగన్యెమ్మె" అను

సంశ్లేషము గాని "కలిగెమెన్ని" అనులోపము గాని లేదాయెను. ఆద్యగయ కారము గనుక యెత్వము వచ్చినది. ఓయీ యెత్వమురాఁ జెప్పనేల? అజ్వ త్తార్యము వచ్చు నననేల? ఆదియందు యకారములేదు. అచ్చే యనినఁ జాలదా యంటేఁ జాలదు. ప్రయోజనాంతరము లేకున్నను నుచ్చారణ విరోధ మగుచున్నది. కనుక యెకార మకారము కానేరదు." అని (బాలసరస్వ. సంధి 9 శ్లో) నన్నయ్య యేయభిప్రాయముతో "అద్యః క్రియాసు భూతార్థద్యోతిన మాద్యగం వినా సర్వః" అని సూత్రించి, "సర్వత్రాజ్వ త్తార్యాం యస్య ద్రుత ప్రకృతికేభ్యః" అను సూత్రమును వ్రాసెనో స్ఫుటముగాఁ దెలియఁబఱిచెను. కాని యిట "సర్వత్రాజ్వత్తార్యం యస్య" అని యొకసూత్రముగను, "ద్రుత ప్రకృతికేభ్యః లుక్సంశ్లేషౌ నాది" అని యొకసూత్రముగను జేయుట నన్నయాభి ప్రాయ మగు నని తోఁచెడి. అపుడు "అతఁడు + యెవఁడు = అతఁడెవఁడు-ఇత్యా దులందు నజ్వత్తార్యము సిద్ధించును. ఇటులే బాలసరస్వతి నన్నయాభిప్రాయ ముల సరిగా వెల్లడిపఱిచి యున్నాఁడు. విస్తరభీతిచే మచ్చున కీయొక్క యుదాహ రణమే చూపఁబడినది.

కాని యితని టీకయందు స్ఖలిత్యములు చూపట్టుచున్నవి. అహమాదీనాం ద్విత్వం లోపో నను ఆదికే విసర్గస్య" అనుదానికి "అహం మొదలైనవి యనుకరించునప్పుడు వానియంత్యములకు ద్విత్వము వచ్చును. సున్నకు ద్విత్వము రానేరదు గనుక మకారము చేసికొనునది. అహమ్మని, కిమ్మని, ఝుమ్మని (బాలస. సంధి-శ్లో 5) అని వ్రాసెను. సంస్కృతమునందుఁ బదములచివర సున్నయుండదు. సంస్కృతవ్యాకరణమున "మోనుస్వారః" అను సూత్రముచే హల్లు పరమగునపుడు మాంతపదములకు బిందువు విధింపఁబడి నది. కాన హల్లు పరముగా నున్నపుడే సున్నయుండును. అహమ్ + అని యున్న ద్విత్వము వచ్చి "అహమ్మని" అని యగును. కాన "సున్నకు ద్విత్వము రానేరదు. కనుక, మకారము చేసికొనునది." అని వ్రాయుట ప్రామాదికము. "అహమ్, కిమ్ అను సంస్కృతపదములనే యనుకరించుచుంటిమి గానఁ జివర మకారమే యుండును.

అజంతపరిచ్ఛేదములోని "డు ము వు లవః ప్రథమాస్యాత్" అను శ్లోక ములఁ దెనుఁగు పద్యములుగ వ్రాయుచు "ఓయీ త్యామ స్త్రగాంచ విక్ృతౌ స్యాత్" అను దానికి "ఓయి యనఁగ సంబుద్ధి యాంధ్రోక్తులందు" అని తెలిఁ

గించెను. మూలములోని యామన్త్రపదమునకు సంబుద్ధి యనుపదమును వాడెను. ఆమన్త్రణమనుపదము సంబోధనమునకు వర్తించునుగాని "సంబుద్ధి"యను పదముమాత్రము "ఏకవచనం సంబుద్ధిః" సంబోధనే ప్రథమాయా ఏకవచనం సంబుద్ధిసంజ్ఞంస్యాత్, అను సూత్రముచేత సంబోధనప్రథమావిభక్తియొక్క యేకవచనమునకు మాత్రము సంజ్ఞ కాని ప్రథమావిభక్తి కంతకును సంజ్ఞ కాదు. అథర్వణుఁడును "వికృతా వస్త్ర వాలోప స్సంబుద్ధ్యోయుపదే తు యేః" అని సంబుద్ధియందలి యోయిపదముయొక్క "యి" యనువర్ణమునకు లోపము చెప్పెను. ఇచ్చట ను బయిరీతిగనే సంబుద్ధిపదము వాడఁబడినది. యిలోపమును బొందిన యోయిపదమునకు "ఓరాములార, అని బహువచన ముండి యోయిపదమునకు లేదనుట యుక్తము గాదు. రిసివర్ణములు, వచ్చినప్పుడు నిల్లే కనుకనే; "ఓరీ దుష్టనిశాటులార! అను మొదలగు రూపములు సాధువులు. "ఓయి రాములార" అనియు ననవచ్చును. వైయాకరణసంప్రదాయమున రూఢ మగు "సంబుద్ధి" పదమునే గ్రహింపఁ దగును గాని సామాన్యముగా క్తిన్ప్రత్యయాంత రూపమును గ్రహించి వ్యుత్పత్త్యర్థమును మాత్రము గ్రహించుట యుక్తము గాదు. వ్యుత్పత్త్యర్థమునే గ్రహింతు మని యాగ్రహము యినచో దోషము లేదు.

"ఇకుపోత్తమోత్తమానాం బహువచన ఉపోత్తమే త ఉద్భవతి"- దీనికుదాహరణములు. బలుములు, కలుములు, చెలుములు ఆయెను. రెండవయుకారము "ఉద్బహుత్వే" అని వచ్చినది. ఇట్టిలాగుననే వెలుములు, మొలుములు మొదలైనవి. ఇది ప్రాయికలక్షణము. అటు గనుక ఇరులు, విరులు ఇత్యాది స్థలములందు లేదు." అని బాలసరస్వతి వ్రాసెను. ఇట బాలసరస్వతి యుపోత్తమ పదమున కర్థము చేసికొనుటలోఁ బొరపాటు పడినట్లు తోఁచుచున్నది. "త్ర్యాదీనా మంత్య ముత్తమం" "తస్య సమీప ముపోత్తమం" అనుదానిని బట్టి మూఁడచ్చులుగల పదములలోఁ జివరి యచ్చు- ఉత్తమము. ఆచివరి యచ్చునకు సమీపముగా నున్న వెనుకటి యచ్చు- ఉపోత్తమము. (ఇట హల్లులు పరిగణింపఁ బడలేదు.) ఇకార ముపోత్తమముగను నుత్తమముగను గల పదములకు బహువచనము పర మగునపుడు, ఉపోత్తము మగు నికారమునకు నుకార మగునని సూత్రార్థము. విరి శబ్ద మట్టిదిగాదు గనుక నీసూత్రమునకుఁ బ్రవృత్తియే లేదు. మఱియు బాలసరస్వతి "ఇరులు" అని యుదాహ

రించుటలో నతనియుద్దేశ మేమో తెలియదు. చివరి లు వర్ణమును జూచి బహువచన మని భ్రాంతిపడి యుండవలయును. ఇరులు అనునది ఇరి యను శబ్దమునకు బహువచన మందమన్న నట్టిశబ్ద మెచ్చటను గనుపట్టదు. ఇరు లనునది చీఁకటి యనునర్థమున నేకవచనాంతశబ్దము. "ఇరులున నొంటిఁబోఁ బరసతి నెట్టుట (విజ్ఞా- ప్రా. కాం.) ఇచట నవర్ణక మేకవచనముగనే వచ్చును.

ఈటీకలో నొకటిరెండుచోటుల సరిగా భావము వ్యక్తము కాకపోవుటయు నక్కడక్కడఁ బ్రమాదము లుండుట యుఁ జూపట్టుచున్నది. "నిత్య ముత్తమపురుష క్రియా స్వితః" అనుసూత్రమున- చనిరపురులు, ప్రోచిరమరులు అని యుదాహరించి "ఉత్తమపురుషకైన గొలిచితి నంబను విడిచితి మన్యులను అన్నది (అన్నవియనియేమో) కిమాది గనుక క్రియాగ్రహణమున నంట లేదు- నిత్యం అన్నాఁడు గనుక క్రియాగ్రహణ మనిత్యము" అనువాక్యములను వ్రాసెను. పైవాక్యముల భావ మిట్లు క్లిష్టముగా గ్రహించునది- "నిత్య ముత్తమపురుష క్రియా స్వితః" అనుసూత్రముచేఁ బ్రథమ మధ్యమ పురుష క్రియలకు దీనిచే సంధి విధింపఁబడినది. ఉత్తమపురుషమునకు "ప్రాయస్తు స్యా త్కిమాదికస్యేతః" అనుసూత్రముచే సంధి ప్రాయికముగా వచ్చును. అనఁగాఁ గొలిచితి నంబను, విడిచితి మన్యులను- అను నుత్తమపురుష క్రియారూపములు కిమాదిలోఁ జేరినవి గనుకఁ గ్రియాగ్రహణమున ననఁగా నుత్తమపురుష క్రియాగ్రహణములో, "నిత్య మరుత్తమపురుష క్రియా స్వితః"అనుసూత్ర మంట లేదు. అనఁగాఁ బ్రవర్తింపలేదు నిత్యా అన్నాఁడు గనుక క్రియాగ్రహణ మనిత్య మను మాటకుఁ బ్రథమ మధ్యమ పురుషలలో నిత్యం అన్నాఁడు గనుక నుత్తమపురుష క్రియాగ్రహణ మనిత్యము. అనఁగా నుత్తమపురుషము అనిత్యసంధి విషయకమని భావమై యుండును.

క్రియాపరిచ్ఛేదములో 47 వ పుటలో "త్రివిధానా మించుగాగమః" అన్నాఁడు గనుక కొన్ని దేశ్యక్రియలమీఁదను ఇంచుగాగమము రాదు. వచ్చుచున్నాఁడు, కనుచున్నాఁడు, వ్రాయుచున్నాఁడు. ఇత్యాదులు చూచుకొనునది. 'అని బాలసరస్వతి వ్రాసెను. 'త్రివిధానా మించుగాగమః' అనుదానిచే మూఁడు విధములైన సంస్కృతధాతువులకే యించుగాగమము వచ్చును గాని దేశ్యక్రియలకు సార్వత్రికముగ నించుగాగమము రాదు గనుక "కొన్ని దేశ్యక్రియలమీఁదను ఇంచుగాగమము రాదు" అను వాక్యములో "కొన్ని" అనునది కుదురదు.

కొన్ని యనుచోట నన్ని యని యుండవలయు నేమో. "హేతుమతి చ" అను నుత్తరసూత్రముచేత హేతుమణ్ణిచ్చులయందు, అంధ క్రియలయందైనను గాని యించుగాగమమే వచ్చుచున్నది. అను ముందు వాక్యములోని "అంధక్రియలయందైనను అనుదానిచే స్వార్థమున నించుక్కు రా దనియుఁ బ్రేరణార్థమందించుగాగమము వచ్చుననియు స్పష్ట మగుచున్నది గదా! కాన నిచ్చటను "అన్ని" యనుపద ముండవలయు నని తోఁచెడిని. అన్ని దేశ్యక్రియలమీఁదను రా దనఁగా నే దేశ్యక్రియమీఁదను రా దని భావము.

పరిణతి క్రియలను జెప్పుచు బాలసరస్వతి "అథ భూజ్యాదిః పరిణతిః" అన్నాఁడు గనుక, భూసత్తాయాం, జిజయే మొదలైన యజంతహలంత ధాతువులకు (హలంతధాతువులు పరిణతి ధాతువులలోఁ జేరవు గాన నొక్క యజంతధాతువులకే యని చెప్పవలయును. కనుక, హలంతధాతువుల కనుట ప్రామాదికము) వర్తమానార్థ వివక్ష గలుగుచుండఁగా "వర్తమానే లట్" అను వ్యాకరణసూత్రముచేత లట్ప్రత్యయము వచ్చి "కర్తరి శప్" అని శ ప్ప్రత్యయము వచ్చి ''సార్వధాతుకార్ధధాతుకయోః" అని గుణము వచ్చి "ఏచోయవాయావః" అని అవాదేశము వచ్చిన "భవ" అని యుండ-అనియు వ్రాసి "సా పరిణతి రయవరన్వితైవ భవేత్" అన్న సూత్రముచేత అవ్ అని యంతమునఁ గలది గనుక పరిణతి సంజ్ఞ గలుగుచుండఁగా నుపకృతి ధాతువులయందు వలెనే యించుగాగమము అనుబంధకము డుబ్ మొదలైనవి యన్నియు వచ్చిన నుపసర్గపూర్వకమైన భవించుచున్నాఁడు, (బాలస- 47 పుట) అని వ్రాసెను. పైని వ్రాసినట్లు శప్ప్రత్యయము గుణము అవాదేశమును వచ్చిన "భవ'' అని యజంతమగును గాని హలంతము గాదు. మఱియు "సాపరిణతి రయవరన్వితైవభవేత్" అను సూత్రముచే యోగ్యతను బట్టి అయ్, అవ్, అర్- అనునవి వచ్చు ననియు నవి పరిణతిసంజ్ఞ కలిగి యుండుననియుఁ జెప్పఁబడెను. శబాదులు వచ్చినచో "భవ" యని యగును గదా! అపుడు, "సా పరిణతి—" అనుదానిచే అవ్ చేరిన ననిష్టరూప మగును. పోనీ, శబాదులు వచ్చినదానికే యిటఁ బరిణతినామమును వాడుద మన్న నప్పుడు సూత్రములో 'అయావారాన్వితైవ' అని యుండవలసి వచ్చును. కాన, వర్తమానార్థ వివక్ష" అనునది మొదలుకొని అవాదేశము వచ్చిన భవ అని యుండ, అనునంతవఱకు నున్న వాక్యములు యుక్తములై కాన్పింపవు. కాన నావాక్యములను దీసివైచిన మిగిలినవాక్యములు పరస్పర విరోధము లేకయుండును.

బాలసరస్వతి తనటీకలో నక్కడక్కడ నధర్వణకారికల నుదాహరించి యున్నాఁడు. అందుఁ గొన్ని యహోబలపండితీయము మొదలగు గ్రంథములలోఁ గన్పట్టుట లేదు. రేఖాద్వయ [ ] ఘటితపాఠములో "అధర్వణాచార్యులను "అకర్మకేషు తు స్వార్థేంచుకో లోపో విధీయతే" అన్నాఁడు గనుక నింముగాగమ మకర్మకధాతువులమీఁద రాదు. ఇఁక నేమనిన నిల్లుగాగమము వచ్చును- (మూ 47 పుట) అని కలదు. ఈకారికను అధర్వణకారికావళి టీకాకర్తయగు ద్వితింత్రిణీ (రెండు చింతల) సీతారామకవిగారు కూడ వ్రాసి టీక చేసియున్నారు. తద్గ్రంథపీఠికలో బ్రహ్మశ్రీ వజ్ఝల చినసీతారామశాస్త్రిగారు ఇది యధర్వణకారిక కానేర దనియు నహోబలపండితులు వ్రాసిన వాక్యమనియు వ్రాసియున్నారు. అహోబలపండితీయములో "అకర్మకేషు తు స్వార్థేంచుగాగమ లోపో విధీయతే'' అని యున్నది. కాని పై బాలసరస్వతీయములోఁ గూడ నీకారిక యుండుటంబట్టి సీతారామస్వామిశాస్త్రిగారి యూహ కాధారమేమో తెలిసికొనవలసి యున్నది.

సంశ్లేషమన నేమి ?—

ఈ విషయమును గూర్చి పూర్వాధునాత నాంధ్రవైయాకరణులకు మతభేదములు చూపట్టుచున్నవి. నన్నయభట్టు గాని యధర్వణుఁడుగాని సంశ్లేషమును గూర్చి తమ యభిప్రాయములను స్ఫుటముగా నెచటను దెలుపలేదు. బాలవ్యాకరణకర్త లగు చిన్నయసూరిగారు "సంశ్లేష మనఁగా మీఁదిహల్లుతోఁ గలియుట" అని వ్యాఖ్యానము చేసి యున్నారు. బాలసరస్వతి "అలుకిచి సంశ్లేషస్స్యాత్" అను సూత్రములో, సంశ్లేషశ్చపైయక్షరముతో సంయోగమును అగును. అని సంశ్లేష పదార్థమును వివరించి చిన్నయసూరికి మార్గదర్శకుఁ డయ్యెను. ఇట నాధునికులు కొందఱు ''ద్రుతము పూర్వాచ్చు సత్తి యుండుట సంశ్లేష మని చెప్పుచున్నారు. అనఁగా, వచ్చెన్ + ఎతఁడు అనుపదములకు సంధి చేయునపుడు వచ్చెన్ అనుదానిలోని ద్రుతము "చ్చె" అను దానితో సత్తి యుండ దనియుఁ (సంశ్లేషము రా దనియు) బరాచ్చుతోఁడనే యుత్తి యుండుననియుఁ జెప్పుచు "లుకసంశ్లేషౌ నాచి" అను సూత్రమును వారు సమన్వయించుచున్నారు. ''లుకసంశ్లేషౌ నాచి" యనుసూత్రము ''సర్వత్రాజ్వత్కార్యం యస్య" అను సూత్రముచే సిద్ధించిన యర్థమునే తెల్పుచున్నది. అంతట గః యకారమున కజ్వద్భావము వచ్చును. గాన నజ్వద్భావమును బొం

దిన యకారము పరముగా నున్నపుడు ద్రుతమునకు లుక్సంశ్లేషములు రా వని భావము చెప్పుకొనవలయును. యకార ము చ్చగు నని చెప్పక యచ్చువంటి దగు నని చెప్పుటచే నొకవేళ భూతపూర్వగతి నాశ్రయించి "లుగ్వా ద్రుతప్రకృతికా త్పరత స్సరళే స్థిరేచ నస్య స్యాత్"-అలుకిచ సంశ్లేష స్యాత్" అను వానిచే లోపసంశ్లేషములు చేకూరెడు నేమో యనునుద్దేశముతో నైనను "లుక్సంశ్లేషా నాచి" యను సూత్రమును వ్రాసె నని చెప్పుకొనవచ్చును. కాన, లుక్సంశ్లేషానాచి,యనుసూత్రములోనిసంశ్లేషపదము,అలుకిచ సంశ్లేషస్యాత్, అను సూత్రములోని సంశ్లేషపదానువాదము. కాఁబట్టి, అలుకిచ సంశ్లేషస్స్యాత్తను దానిలోని సంశ్లేషపదార్థ మెట్టిదో తెలిసికొనవలసి యున్నది. ద్రుతము పూర్వాచ్చు నత్తి యుండుటయే సంశ్లేషపదార్థమైనచో నీసూత్రము వ్యర్థము. వచ్చెన్గోవు- ఇత్యాదులు సంహితచేతనే సిద్ధించును. సంహిత వివక్షింపనిచో వచ్చెఁ గోవు అనియే యుండును. మీఁదివర్ణముతోఁ గూడుకొనుట యని చెప్పిన నీసూత్రము సార్థకము. ద్రుతము ''ను''స్వరూపము కూడ నగును గనుక సంశ్లేషవిధి యావశ్యకము. ద్రుతము "ను"స్వరూపము కూడ నగు ననుటకు నీసూత్రమే ప్రమాణము. ఈసూత్రము సిద్ధార్థబోధక మని ద్రుతము నకారపుఁ బొల్లే యనుట సమంజసము గాదు. ప్రస్తుతమున, వచ్చెఁ + ఎతఁడు-ఇత్యాదులందు సంహితచేతనే, వచ్చెనెతఁడు- ఇత్యాదులు సిద్ధించుచున్నవి. కానఁ "బైయక్షరముతో సంయోగము ను" అని బాలసరస్వతి వ్రాసినయది, సమంజసముగా నున్న దని తోఁచుచున్నది. అథర్వణాచార్యులు ను "ద్రుతస్య హలి బిందుః స్యాత్ శ్లిష్టత్వంచ క్వచి త్స్వతా" అనుచో నీసంగతిని సూచించి యున్నాఁడు. ద్రుతమునకు హల్లు పరముగా నున్నపుడు బిందువును శ్లిష్టత్వము నొకచో స్వత్వము నగు నని యర్థము. హల్లు పరముగా నున్నపుడు శ్లిష్టత్వ మనఁగా హల్లుతో నని భావము. పూర్వములో నైనవెడలఁ దిరుగఁ జెప్పుట యేల ? ఇట సహృదయులగు విమర్శకులే ప్రమాణము.

రాముకు- అనురూపమును గూర్చి నన్నయ ప్రసంగించెనా- "టాదివిభక్తౌ నిర్నే త్యేకే" అను సూత్రవ్యాఖ్యానమున బాలసరస్వతి "తృతీయాదివిభక్తులు పరమైయుండిన న్యాగమము లేదు. ఇట్లని కొందఱు పెద్ద లనిరి" అని వ్రాసి తదుదాహరణముగా- రాముచేత, రాముకొఱకు, రామువలన, రాముకు, రామునందు అని యుదాహరించెను. అహోబలుఁ డీ సూత్రమునకు వ్యాఖ్యాను

వ్రాయుచు "టాఙవిభక్తౌ పరతో నివర్ణకో నేతి వదన్తి కేచిదాచార్యాః, రాము చేతన్, రామునకున్, రామునకై, రామువలనన్'—అని యుదాహరించి రాముకు అని మాత్ర ముదాహరింపక "ఇత్యాది" అని వ్రాసి తప్పించుకొనియెను. "నః కౌ" అను సూత్రవ్యాఖ్యానమున నేరపవాదః నామ్నః కౌ పరే నః స్యాత్, రామునకున్, కృష్ణునకున్ ఇత్యాది యని చెప్పి "నః ప్రాయస్స్యా దృకారాచ్చ సర్వపండిత సమ్మతే" అను నథర్వణకారికకు "న" యను నాగమము నిత్యమని యుఁ, బ్రాచేతసుకు- ఇత్యాది భాస్కరోక్తులు నిర్మూలము లనియు వ్రాసి యసందర్భముగాఁ బ్రామో గ్రహణమున ఉదంతములకంతెను నగు నని ఫలము చెప్పెను. న్యాగమమునకు, న అనునాగమము- అపవాద మని చెప్పి "నః కౌ" అనుసూత్రము నిత్య మనునభిప్రాయముతో నహోబలపతి వ్యాఖ్య వ్రాయుటచే సర్వలాక్షణిక సమ్మత మగుః రామునికి ననురూపము సిద్ధించుటలేదు. తానుగూడ "టాదివిభక్తౌ నిర్నిత్యేకే" అనుసూత్రముక్రింద (262 పుట) రామునికి అనురూపము సాధించి యుండెను. అందుచే రామునికి అనునది యు సాధు వనఁ దగదు. కొందఱ మతమున న్యాగమము రాకుండుటచే నెట్లును రాముకు- అనురూప మగుచునే యుండెను. ప్రాచేతసుకు- ఇత్యాదుల ఖండించుట యెట్లు సరిపడును. నన్నయాభిప్రాయమున "నః కౌ" అనునది యనిత్యమై యుండును. లేక యథర్వణుని వివరణమును బట్టి ప్రాయికమై యైన నగును. న అనునాగమము రానపుడు న్యాగమమును, న్యాగమము కొందఱిమతమున రాదు గనుక రాముకు అనురూపమును గలుగుచున్నది. రాముచేత నిత్యాదు లితరమత సిద్ధములైనను గ్రహించి రాముకు అనుదానిని గ్రహింపకుండుట యుచితముకాదు. ఎట్లయినను నన్నయభట్టు రాముకుఅనుదానిని గూర్చిచెప్పె ననియే యనఁదగు. బాలసరస్వతి రాముకు అని యుదాహరించుటలో విశాల దృష్టి చూపెను.

నిలలు ప్రకృత్యవయవములా విభక్త్యవయవములా ?

నన్నయభట్టు "మహతో నిలా విభక్తౌ టాదా వచనద్వయే క్రమేణ స్తః" అను సూత్రముచేతఁ దృతీయాదులు పర మగునపుడు నిలలు విధించెను. వీనిని విభక్త్యవయవము లని చెప్పినచో "తమ్మునినెయ్యము, తమ్ములనెయ్యము అనుచో సమాసమున, "లోపశ్చ విభక్త్యాదే శ్శబ్దేషుస్యా త్సమాసకాంగేషు" అనుసూత్రముచే యొక్కకు లోపము గలిగి తదవయవమైన నిలలు లోపించి

తమ్మునెయ్యము- అనియే కాని తమ్మునినెయ్యము, తమ్ములనెయ్యము అనురూపము లుండకపోవలసి వచ్చును. ప్రకృత్యవయవ మైన యెడలఁ గేవలవిభక్తి లోపించును, గాని, నిలలు లోపింపక తమ్మునినెయ్యము, తమ్ములనెయ్యము అనునవి సిద్ధించును తమ్మునెయ్యము అనునది "లుక్చస్యాత్" (అజన్త. ౫ శ్లో) అనుదానిచే సిద్ధించినరూపము చిన్నయసూరి నిగాగమ మని ప్రకృతికి విధించుకొని లడాగమ మని విభక్తికి విధించుకొని "సమానవిభక్తికి లోపం బగు లట్టు వలెఁ గాదు." అని ప్రత్యేకముగ సూత్రించుకొనియెను. బాలసరస్వతి "విభక్తి లోప మైనను దదాశ్రిత మైన నిలలకు లోపము లేదు. (హలన్త ౧౭ శ్లో) అని వ్రాసెను. "నిమిత్త స్యాపాయే నైమిత్తికస్యా ప్యపాయః" అను పరిభాషను మనసులో నుంచుకొని తదాశ్రితమైన నిలలకు=విభక్త్యాశ్రిత మైన నిలలకు అనఁగా విభక్తి నిమిత్తకము లగు నిలలకు లోపము లే దని వ్రాసెను. కాని పై పరిభాష ప్రామాణికసమ్మతముగాదు. (చూ పరిభాషేందుశేఖరము-అకృతవ్యూహ పరిభాష) అదియుంగాక సంస్కృతములోని సర్వన్యాయములును దెలుఁగునకు వర్తింపవు. "మహతోనిలౌ..." అనుసూత్రముచేఁ దృతీయాదులు పరముగా నుండఁగాఁ బూర్వమందున్న మహద్వాచకపదమునకు నాగమముగా విధింపఁబడెను గాన నిలలు ప్రకృత్యవయవము లగును. కాఁబట్టి విభక్తికి లోపము గలిగినను నీయాగమములు లోపింపవు. చిన్నయసూరి విధించిన నిగాగమమునకుఁ గూడ నిదియేపద్ధతి.

మిగిలినపరిచ్ఛేదములకంటెఁ గ్రియాపరిచ్ఛేదములో నెక్కుడుగఁ బాఠభేదము లగపడుచున్నవి. అందుఁ బూర్వపరవిరోధములు లేవు కాని యొక ప్రతిలో నొకసూత్రమునకు వివరణము లేదు, దానికే మఱియొక ప్రతిలో వివరణము చేయఁబడియున్నది. ఒక ప్రతిలో సూత్రార్థమే కాక యితరవిషయములఁ గూర్చి స్పష్టముగ వ్రాయఁబడియున్నది. ఒక ప్రతిలో- 45 వ పొరట మొదలు 50 వ పొరటవఱకు నుపకృతి పరిణతి సంవృతి ధాతు ప్రక్రియ విశదీకరింపఁబడియున్నది. "వ్యతిరేకాదా భావినిచాత్స్యాత్"అనుసూత్రములోని భావినియనుపదమునకొక ప్రతిలో"భవిష్యదర్థమందును"అనియు వే ఱొక ప్రతిలో"అస్త్యనుబంధకమత్తైన భవిష్యదర్థము పర మగుచుండఁగాను" అని యర్థము వ్రాయఁబడి యున్నది. ఇటఁ దాత్పర్య మొక్కటియే.

ఒక ప్రతిలో (52 పొరట) "అద్యఃక్రియాసు భూతార్థద్యోతిత మాద్యగం వినాసర్వః"- అని చెప్పినాఁడు గనుక భూతార్థద్యోతితక్రియయందు యకార

మున కెత్వము వచ్చుచున్నది." అని "అద్యః క్రియాసు" అను సూత్రముచే నెత్వము వచ్చు నని వ్రాయఁబడెను. పోయె- ఇత్యాదులందు "ప్రథమైకస్యైద్భ్వ వేచ్ఛ భూతార్థే" అనువానిచే నెత్వము వచ్చును గాని "అద్యః క్రియాసు" అనుదానిచే రాదు, "అద్యః క్రియాసు" ఇది సందేహనివారణార్థ మని ముందు వ్రాసి యుంటిని. కాన నీపాఠము యుక్తముగాదు.

రేఖాద్వయ ఘటిత మగు ప్రతిలో "పునరాగమః క్రియాణాం పర్యాప్తో మస్త్వేతు సంకేతః" అను సూత్రమునకు వ్యాఖ్య వ్రాయఁబడి, అవధారు, అని యుదాహరింపఁబడియెను. ఇతరమగు ప్రతిలో వ్యాఖ్య చేయఁబడక "ఉత్తర సూత్రము సంప్రదాయవేద్యము" అని వ్రాయఁబడియున్నది. అహోబలుఁడు రేఖాద్వయఘటిత మగు ప్రతిలోని వ్యాఖ్య ననుసరించి యుండె నని చెప్పియుంటిని. దీనిని బట్టి రేఖాద్వయఘటిత మగు పాఠమే సరియైనదని తోఁచుచున్నది.

టీకా సహితముగ నాంధ్రశబ్దచింతామణి సరియగుపాఠములతో నిదివఱకు వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండు సన్సువారిచేఁ బ్రకటింపఁబడియున్నది. ఆటీక బాలసరస్వతి చేసిన టీకయే యని చాలమంది భ్రాంతిపడియున్నారు. ఆంధ్రసాహిత్యపరిషత్తువారు సంపాదించి ప్రకటించిన దీనిని బట్టి యది బాలసరస్వతికృతము కా దని తేలుచున్నది. బాలసరస్వతి టీక యేదియో సరిగాఁ దెలియక ప్రఖ్యాతిని బట్టి మాత్రము బాలసరస్వతి టీక యొకటున్న దని యనుకొనుటయే కాని ప్రత్యక్షముగాఁ జూడని యాంధ్రలోకమునకు మహోపకారముగా దీనిని బ్రకటించిన యాంధ్రసాహిత్యపరిషత్తున కాంధ్రలోక మెంతయుఁ గృతజ్ఞత చూపవలసియున్నది.

చర్ల నారాయణశాస్త్రి.

శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటు కార్యాలయ ప్రధానపండితుఁడు.

— మనవి. —

ఈబాలసరస్వతి టీకతోడి యాంధ్రశబ్దచింతామణి ప్రతులు రెండు సంపాదింపఁబడినవి. అం దొకటిపరిషత్పుస్తకభాండాగారములోని 4095 సంఖ్యగలది. ఇది కొంతకాలముక్రిందట బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారును శ్రీమాన్ రాళ్లపల్లి గోపాలకృష్ణశర్మగారును అనంతపురమండలములో సంగ్రహించిన గ్రంథసంచయములోనిది. వీరి కిది బూదేడు కృష్ణాపురాగ్రహారములో శ్రీమాన్ వీరరాఘవాచార్యులుగారియొద్దినుండి లభించినట్లు తెలియవచ్చుచున్నది. ఇందున్న పీఠికపద్యములు వెనుకనే పరిషత్పత్రికలోఁ బ్రకటింపఁబడి కొంత ముచ్చటింపఁబడియున్నవి. రెండవ ప్రతి పిఠాపురము సమీపమునందలి చెందుర్తిగ్రామములో బ్ర॥ క్రొత్తపల్లి గంగయ్యగారి తాళపత్రగ్రంథములలోఁ గనిపెట్టఁబడి యెరవు తేఁబడినది. ఇందుఁ బీఠికపద్యములు లేవు. దీనినే బ్ర॥ నారాయణశాస్త్రిగారు లేఖాద్వయఘటితమగు ప్రతియని పీఠికలో నుగ్గడించుచువచ్చిరి. ఈరెండు ప్రతులనుబట్టి యొక్క ప్రతివ్రాసి యారీతిగాఁ బ్రకటింపఁగలిగితిమి. దీనిని బ్రకటించుటలో, కాకినాడ శ్రీపిఠాపురము రాజావారి కళాశాలలోని పండితులు, విద్వాన్, శ్రీమాన్ తిరుమల పెద్దింటి రాఘవాచార్యులుగారు మాకుఁ జాలఁ దోడుపడిరి గావున వారికిని, మాకోరికను ద్రోసివేయక విపులవిమర్శనముతోఁ బీఠికవ్రాసియిచ్చి గ్రంథమునకు వన్నెతెచ్చిన బ్రహ్మశ్రీ చర్ల నారాయణశాస్త్రిగారికి ననేకనమస్కారములు. మా ప్రమాదమున నక్కడక్కడ సంభవించిన లోపములను సవరించుకొని మమ్ము మన్నింపఁ బాఠకుల వేఁడుచున్నారము.

పరిషత్కార్యదర్శులు.

షోడశకుమారచరిత్రము.

పీఠిక.

ఇది యెనిమిదియాశ్వాసముల పద్యకావ్యము. కాని, మాకు దొరకిన ప్రతులలోఁ దృతీయచతుర్థాశ్వాసములు లేవు. ప్రథమాశ్వాసమునఁ గృత్యాది లేదు. అచ్చటచ్చట గ్రంథపాతములు గలవు. మొదటి రెండాశ్వాసములు గల ప్రతి యొకదానిని చెన్నపురి బ్ర॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పంపిరి. ఈతాళపత్త్ర ప్రతిలో నీరెండాశ్వాసములును ౧౭౭వ పత్త్రము మొదలు ౧౯౯వ పత్త్రమువఱకుమాత్రమే యున్నవి. మొదటి ౧౭౩ పుటలలో నేమి వ్రాయఁబడి యుండెనో యాభాగమిందు లేదు. రెండవప్రతి, ౫-౬-౭-౮ యాశ్వాసములు మాత్రమే కలిగి ౨౦౫-వ పత్త్రము మొదలుకొని ౨౭౮ పత్త్రములు సంఖ్య వేయఁబడియున్నది. దీనిని, కాకినాడ, మ॥ దుగ్గిరాల వేంకటసూర్యప్రకాశ రావుపంతులు బి. ఏ., గా రిచ్చిరి. మొదటి ౨౦౪ పుటలలో షోడశకుమార చరిత్రము ౧-౨-౩-౪ ఆశ్వాసములు మొదలైనవి వ్రాయఁబడి యుండవలెను.

శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులవారు శబ్దరత్నాకరములో నిందుండి కొన్ని యుదాహరణముల నిచ్చి యున్నారు. వారిచ్చిన ప్రయోగము లీముద్రిత ప్రతిలో నున్నవియే. వారికిని బూర్ణగ్రంథము దొరకెనో లేదో యని సందేహము కలుగుచున్నది.

కవి, వెన్నెలకంటి అన్నయ్య. సీతారామాచార్యులవారు, ఎల్లన్న యని తలఁచినారు. ఆధార మూహ్యము. ఆంధ్ర విష్ణుపురాణకర్త యగు వెన్నెలకంటి సూరయ్య గోత్రమును నీ యన్నయ్య గోత్రమును హారితసగోత్రమే. అన్నయ్య సూరామాత్యుని పుత్త్రుఁడు, సూరామాత్యుని తండ్రి యన్నయ్య యనియు, కవి యన్నయ్య తన కృతిని దండ్రియగు సూరామాత్యునకే యంకితము చేసెననియు—

ద్వితీయాశ్వాసాదిని— సుకవిస్తోమ నుతౌన్నత్య యన్న సూరమాత్యా
పంచమాశ్వాసాదిని— సూచిత మాహాత్మ్య యన్న సూరామాత్యా.
షష్ఠాశ్వాసాదిని— రసిక, వ్యాపార విహార మంత్రి యన్నయసూరా.
సప్తమాశ్వాసాదిని— శోభితషాడ్గుణ్యా యన్న సూరవరేణ్యా.
అష్టమాశ్వాసాదిని— శోభిత పాండిత్య యన్న సూరామాత్యా.

అను మాటలం బట్టి తెలియ వచ్చుచున్నది. విష్ణుపురాణకృతికర్త సూరామాత్యుఁ డీయన్నయతండ్రి యనుకొందమన్న నాతనితండ్రి యమరనా

మాత్యుఁ డని కలదు. కవులచరిత్రములో నీయన్నయ్యపేరు నీషోడశకుమార చరిత్రమును లేవు.

జక్కనకవి విక్రమార్కచరిత్రమును సిద్ధనమంత్రికిం గృతి యిచ్చెను. సిద్ధనమంత్రి పెద్దతండ్రి వెన్నెలకంటి సూర్యుఁ (భాస్కరుఁ) డని గ్రంథమునం దెలుపఁబడినది. (౧-౬) ఈసూరనమంత్రి రెడ్డి వేమనరపాలునిచే నగ్రహారముఁ గొనియె నఁట. మఱియు ననపోతారెడ్డికి వెన్నెలకంటి వంశజుఁ డగు మఱియొక కవి కృతుల నిచ్చె నని విష్ణుపురాణములోఁ గలదు. వీరికిని అన్నయ్యకు నేట్టిసంబంధమైన నున్నదో లేదో తెలిసికొనుటకుఁగాని మఱి యేవిషయమును దెలిసికొనుటకుఁగాని కృత్యాది పద్యములు దొరక లేదు.

కవికాలము:—ఇందుఁ గవి తనకృతిభర్త యగునన్నయ్యను, కృష్ణకందార, భోజ, జగదేకమల్ల, సోమేశ్వరులతోఁ (7-128) బోల్చియున్నవాఁడు. భోజుఁడు ధారానగరాధిపతి. జగదేకమల్లుఁడు పశ్చిమచాళుక్యచక్రవర్తి. వీరు పదునొకండవ శతాబ్దమువారు. సోమేశ్వరుఁడు భూలోకబిరుదాంకితుఁడగు పశ్చిమ చాళుక్యచక్రవర్తి (A. D. 1126-38) ఇతఁడు సంస్కృతమున నభిలషితార్థచింతామణి యను మానసోల్లాసమును రచించెను. ఇతనికి సర్వజ్ఞభూపుఁడను బిరుదు కలదు. కృష్ణకందారుఁడు యాదవరాజు. జైత్రపాలుని తనయుఁడు. పదుమూఁడవశతాబ్దమున సూక్తిముక్తావళికర్త యగు జహ్లణకవిని వేదాంతకల్పతరుకర్త యగు నమలానందుని బోషించెను. కాననీగ్రంథముపదుమూఁడవ శతాబ్దానంతరము రచియింపఁబడి యుండును.

గ్రంథాకృతి:—ఈకవి దశకుమారచరిత్రమును మనస్సున నుంచుకొని యీ షోడశకుమారచరిత్రమును రచియించెను. కొన్ని కథలను కథాసరిత్సాగరాదులనుండి సంగ్రహించి తన కవితాచమత్కృతిచే రసపుష్టిని వర్ణనాధిక్యతను గలిగించి జనమేజయుని రెండవ కుమారుని గథానాయకునిగఁ జేసి- అతనికిఁ దోడుగ నతని మంత్రితనయులను, బురోహితపుత్రులను, దండనాథసుతులను, బదేనుగురనుగూర్చి కథసాగించినాఁడు.

కవిత్వము నిర్దుష్టమైనది. ఉభయభాషాప్రౌఢి మెఱయుచున్నది. శైలి మంచన కేయూరబాహు చరిత్రమును, జక్కన విక్రమార్కచరిత్రమును, కేతన దశకుమారచరిత్రమును బోలుచుండును. పద్యములు హృద్యములై ధారాశుద్ధిగలవిగా నున్నవి. ఎవ్వరియొద్ద నైన సంపూర్ణప్రతి యున్నచో దయతోఁ బంపి రెండవకూర్పులో నీషోడశకుమారచరిత్రమును బూర్ణముగాఁ బ్రకటించుభాగ్యమును వా రాంధ్రసాహిత్యపరిషత్తునకుఁ గల్గింతురుగాక.

దురితంబుల నన్నింటిం, బరిమార్పెడినీదునామమంత్రంబదియే
  సరణి న్నాకు లభించునొ, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౭౩

దరిలేనిపాపచయముల, నిరతం బాచరించినాఁడ నే ననఘాత్మా!
  కరుణ నవి క్షమింపవ శ్రీ,తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౭౪

ధరలోఁ బుట్టెడియపుడే, పరమేష్ఠి లిఖించె నాదుఫాలమునం దే
  సరణినిఁ గలదో యెఱుఁగను, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౭౫

తరులపయిఁ బెన్నెల, ప్రస్తరముపయిం గురియువాన సరియయ్యెను నీ
  కరుణ యెటనేనిఁబఱపుటఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౭౬

హరనుత! పీడను నీదగు, చరణద్వంద్వంబుఁ జిత్తచాంచల్యములే
  దరయఁగఁ బరీక్ష సేయుము, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౭౭

ధరలోఁ బుట్టువు లెన్నో, మరణించుట లెన్నొ గడచె మఱినాకింకన్
  మరుజన్మవలదు తండ్రీ! తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౭౮

అరిషడ్వర్గము విడి నీ, చరణంబులఁ గొల్చుచుండ సంతతమును నీ
  కరుణ వఱపుటే భారమ? తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౭౯

ధరఁ దండ్రికాత్మజుపయి నెనరు గలవిధమునను నీవు నామీఁదఁగృపం
  బఱపుము సకలాభీష్టద! తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౮౦

అరమరలేక త్వదీయసు,చరితంబుల నెల్ల రాగసరళిని నేనున్
  నిరతముఁ బాడుచునుంటిని, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౮౧

వరములనీయక నన్నిట, నరమర వెట్టంగనీకు న్యాయ్యంబేనా!
  ధరణీధర! కరుణాకర, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౮౨

పరిమళముల నాశింపను, సురపోషక! నిన్నె యెపుడు స్తోత్ర మొనర్తుం
  గరుణం బఱపుము నాయెడఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౮౩

పరులకు మేలుగలిగినన్, దురితాత్మకు లోర్వకుండుదురు నే నటులం
  దిరిగినవాఁడను గానో, తిరుమలగిరి వేంకటేశ దేవాధీశా! ౮౪

ఇర నెక్కడఁ గన నక్కడఁ, బరమేశ్వర! నిన్నుఁజేరి, ప్రార్థించుచునుం
  టి రమేశా! ననుఁగావుము, తిరుమలగిరి వేంకటేశ దేవాధీశా! ౮౫

సురుచిరకిరీ! యహముం, బరిత్యజించి యెన నిన్నుమదిలో భజియిం
  తు రమేశా! నను బ్రోవుము, తిరుమలగిరి వేంకటేశ దేవాధీశా! ౮౬

స్మరజనకా! మహిలో నిం, దఱిఁ బ్రోతువు నన్నుఁ బ్రోవ దయరాదా! నీ
తరమేగాదా? నుడువుము, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౮౭

మరణము మరలన్ జన్మం, బరయఁగ లేనట్టిడవు మహాత్మా! నీకున్
సరిలేరని చాటించెదఁ, దిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౮౮

అరయఁగ భార్యయుఁ దనయులు, సిరియున్ సంపదయు మానసికవాంఛితముల్
సొరిదిఁ దనవెంటరావో, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౮౯

మురహర! ధరపై నాటిన, తరులకు జలమిడని భాతిఁ దనరును నను నీ
వరయక పెడమోమునిడం, దిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౦

కరమున్ ఖేదము నందెడి, నరులన్ దరిఁజేర్చు నీదు నామం బది యె
సరణిన్ నాకు లభించునొ, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౧

మొఱలిడెదఁ బ్రోవు మంచును, సురముఖగణవంద్య దివ్యసుందరపాదాం
బురుహద్వంద్వా! మాధవ! తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౯౨

సురవాంఛితములనెల్లన్, వరుస నొసంగెదవు నాదు ప్రార్థన విని స
త్కరుణను గాన వదేమో, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౩

అరిభీకర! సుగుణాకర! వరదా! ద్వారదేశవరద. వరదాసజనా
దరణా! కరుణాభరణా! తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౪

కరుణను నెట్టుల సఫలము, నరిచెదవో నాదుజన్మ నతజనపోషా!
సురుచిరకల్యాణగుణా! తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౫

దరిఁగానక యుంటిని నీ, సరిలేరని తలఁచుచుంటి సద్గుణనిధి! పా
మరతను వే పోఁగొట్టుము, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౬

సురవైరినాశకా! నీ, కరుణను నాపైనిఁ బఱపఁగాఁ జాలవె నా
దురితచయంబులఁ ద్రుంపవె, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౭

సురవందిత త్వచ్చరణాం, బురుహద్వయి దిక్కటంచుఁ బూజింతును న
న్గరుణింపుము భరియింపుము, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౮

పరిరక్షించుట నీకే, భరమగు నెడ నాదు జిహ్వపై నీనామా
క్షరములనేనియు నిలుపుము, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౯౯

ధరలోపల సౌఖ్యములను, సిరులను బరమందు ముక్తిఁ జేకూర్చు మిదే
సరగునఁ గైకొను శతకముఁ, దిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౦

పరమాదర మాధర గో, పరమాధర మాన్యవపుర పకమార నుతిం
పరమాకర మాతరమా! తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౧
వరదా! నీనామము తా, ల్చిరహిం నిన్నుఁ బూజనంబు సేయుచునుంటిం
గరుణను గావఁగ రావా? తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౨
అరయుము బాలుఁడ నాచే, విరచితమగునీశతంబు విని యాపైనీ
కరమునఁ గైకొను ముదమునఁ, దిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౩
పొరపాటుల కొకదండము, సరియనిభావించి వేయిసారులును భవ
చ్చరణాబ్జములకు మ్రొక్కెదఁ, దిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౪
సరగున నీశతకము నే, నరణిం బల్కించినావొ చక్కఁగ నీవా
తెఱఁగున దీనిం జేకొను, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౫
గరుడధ్వజ! యీశతకము, ధర నెన్నాళ్ళుండఁజేయఁ దగు నన్నాళ్లుం
బరఁగును నీనామంబిలఁ, దిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౬
సారికి నిది చదువువారికి, సిరులను సౌఖ్యములఁగూర్చి చెన్నారంగాఁ
బరమున మోక్షం బొసఁగును, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౭
ధరలో నక్షయసంవ, త్సరవర భాద్రపదబహుళ(?)చవితీగురువా
సరమున రచియించితి నిది, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౮

కవి వృత్తాంతసంగ్రహము.

ఈశతకమును జగ్గయ్యపేట నివాసులు శ్రీమాన్ తిరుమలై నల్లాన్ చక్రవర్తి సంపత్కుమార వేంకటరాఘవ చక్రవర్తి అయ్యంగారు పంపుమఁగవిఁగూర్చి యీక్రింది వాక్యముల వ్రాసిరి:—

"ఈశతకము రచించిన కవిగారు నాకు మాఁతామహులనైవారు. అనఁగా నాకు ముత్తాత గారగుచురు. దానింబట్టి చూడ వారిని కవించుట నెంబ్బటి యకుయ్యకాక, పైయకయ్యకాక, ఆపైయకయ్యయని నిర్ణయించుటకవకాశమున్నది. ఆకాలమున వారు కృష్ణాతీరమునఁ గల ముక్త్యేశ్వర పురమునఁ గాఁపురముండి శ్రీవైష్ణవ సిద్ధాంత బోధవార్థము భగవద్రామానుజాచార్యులవారిచే నియమింపఁబడిన చతుస్సప్తతి సింహాసనములలో నొకరగుటచే నానాదేశములలోఁ బర్యటనము గావించుచు......నందిగామ తాలూకాయందుఁగల శ్రీతిరుమలగిరి క్షేత్రమున కేతెంచి,యచ్చట శ్రీస్వామివారి సన్నిధి నీశతకము రచించినట్లు తెలియవచ్చుచున్నది...వీరి తాతగారికి వీరి నామధేయమే. తండ్రిగారు రాఘవాచార్యులుగారు. కుమారుని పేరు తిరువేంగళాచార్యులుగారు. వీరి కుమారుని పేరు జగన్నాథాచార్యులుగారు. వీరే మాతండ్రిగారు...మానాయనగారును జన్మతనములో 15 సంవత్సరములు ముక్త్యేశ్వర పురములోనే కాఁపురముండిరి. తరువాత నీయూరు వచ్చినారు" అని.

౫- శ్రీ శ్యామలాంబాశతకము.

మల్లంపల్లి మల్లికార్జునపండితారాధ్యులు.

సీసపద్యములు.

శ్రీమద్రమాసుందరీహస్తసందర్శితాదర్శభాస్వన్ముఖాబ్జబింబ
శారదైకాంతభాషాసమాకర్ణనాసక్తకర్ణాగ్రభూషావిడంబ
గిరిభిత్కుటుంబినీ ధరితాభినవచామరమరుచ్చలచ్చికురనికురుంబ
నిజపురస్నానదాయినీతటద్వేల్లితానిమిషనారనితంబినీకదంబ
సేవకమనస్సరోవరశ్రీవిలోల, బాలకాదంబ పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామి వామభాగ, చంద్రశాలానభాలంబ శ్యామలాంబ.

మహిలోన నీమహామహిమ వర్ణింపంగ నహికులాధిపతికి సహిత మద్రి
దుహిత దుర్భరమైనఁ దొడరితి జడబుద్ధిఁ గ్రిందఁగూర్చుండి మాకందశాఖ
శాఖాశిఖాగ్రసంస్థానశలాటు వందికొనంగఁ జేతులెత్తికొనఁ జూచు
వామనుభంగి నా వలన నయ్యె నిదేమి కరుణించు ప్రజ్ఞాని పాంగంబుగాఁగ
నాకవిత కేమికొదవ రానీక చంద్ర, రేఖపోలిక పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలానభాలంబ శ్యామలాంబ.

వందనంబులు గైకొనందగు మందాకినీభుజంగాగ్రరాణీ పురాణి
స్తుతిశతం బిదియె సంతోషింపఁదగు సూత్రనిపుణతాకరధృతైణీ పురాణి
ప్రార్థనం బిదె సదా భావింపఁదగు హితనిఖిలార్తవరదపాణీ పురాణి
విజ్ఞాపనంబిదె వినఁదగు నాగమ నిగమార్థసత్యవాణీ పురాణి
భక్తి శక్తి విరక్తి సంయుక్తియుక్త,రీతిఁ గరుణింపు పెడనపురీలలామ- రామ. 3

పార్వతీదేవి నీపాదసరోజాతసేవానురక్తి సంశ్రితవిముక్తి
కాత్యాయనీ నీత్రికాలనిర్ణయసపర్యాసక్తి బుద్ధిశ్రేయస్సమృద్ధి
హైమవతీ నీమహన్నామ మనుచింతనావృతవృత్తి తత్త్వార్థవేత్తి
భద్రకాళీ నీశుభప్రాప్తి హేతుక దర్శనస్ఫూర్తి పాతకనివర్తి
నీచరణధూళి ధృతిదుర్వినీతిమతిప, రేతపతిహృతిపెడనపురీలలామ-రామ. ౪

పరిచరులై శచీప్రముఖ బర్హిర్ముఖాంగన లొక్కగుమిగూడి పనులు వేఁడ
గాడతోడునీడలై వదిరమాభారతీసతు లొక్కజత సేసి సరసమాడ
గాయినులై చిత్రగంధర్వముఖకళావతు లొక్కస్రుతిఁగూడి కృతులు పాడఁ

కలికత్తె లై కొల్చి లలి నిరాబారికన్నియ ల్గొర్కవలగాని నిలిచి చూడఁ
గడిమిపూఁదోఁటలోనాడు గరిమఁగన్నఁ, జాలు నొండేల పెడనపురీలలామ-
అచ్చరలాడ వియచ్చరుల్ పువ్వుల వానలు గురియఁ జె ల్వొని దేవ
దుందుభిధ్వానముల్ సందడి మొరయ నా మేనక గదిసి లోలోన మురియ
మునులు సన్నుతిసేయ ముగ్ధకుమారివై యెలమితో హిమవంతు నింటఁబుట్టి
గట్టువిల్తుని చెట్టఁ బట్టిన సౌభాగ్యవల్లివుతల్లి నాతల్లి జగము
తల్లి పర్వతవంశవర్ధని ధనీప్ర, కృతవినిర్ధని పెడనపురీలలామ-రామలిం. ౮
నీమోముతో మంచి సామెత యనుట కా పరిపూర్ణచంద్రబింబం బదెంత
నీపాదనఖరసాన్నిధ్యం బనుట కా సుపర్వతారాకదంబం బదెంత
నీనీలవేణితో నెనయని యనుట కా బాధతమోవిడంబం బదెంత
నీదరహాససన్నిభకాంతియనుట కా వరచంద్రికావలంబం బదెంత
రాత్రిదప్పిన పొడఁగన ... ...
... ... యానమధ్యాహ్నవేళ
నతిథిజనంబుల కమృతాన్నమిడు నన్నపూర్ణ కళాపరిపూర్ణ స్వర్ణ
భూషణీకృతగోకర్ణపుణ్యభూమి, భృత్తపోదీక్ష పెడనపురీలలామ- రామ. ౯
లోకంబులను వీఁకఁ జీకాకు గావించు రాకాసిమూఁక నిరాకరించి
బృందారకులు సదానందులుగా నెల్ల చందంబులను గనుపిం చొనర్చి
కష్టంబు లుడిపి సర్వాష్టాంగయోగవిశిష్టయోగీంద్రుల కిష్ట మొసఁగి
కర్మఠులకు నిత్యకర్మంబులు యథార్థ ధర్మంబులై యొప్పఁ బేర్మిఁగూర్చి
చూచి సుజనులఁ గుజనులఁ ద్రోచి భవము, రేచి కాచితి పెడనపురీలలామ-
నిజకథామరవాహినీవారి ఘనజగత్కల్మషంబుల నెల్లఁ గడిగి వేసి
వరవర్ణనీయభవన్నామమధురామృతం బంతకును జీవనంబుఁ బోసి
నిర్మలాత్మధ్యాననిష్ఠ లోకంబులకు దయారసంబుతోఁ గుదురు చేసి
విపులాద్భుతకటాక్షవీక్షణానిశితాసిధార దుర్భవలతాతతినిఁ గోసి
లోకపావనివై మిన్నువాఁకతాల్పు, నైరాల నలరితి పెడనపురీలలామ-రామ.
కన్నతండ్రినిఁ జాల జిన్నఁబుచ్చితివింత కవి......బజవక్త్రఁ డగుట కేమి
తగనన్నపమతుగాఁ దలఁచిచూచితి వింతకమర రామాకారుఁ డగుట కేమి
సవతి నిల్వన నీరు క............చితివింత కది పతి తలబిందు వగుట కేమి
మగని యంతటివాని సగము సేసితి వింత నర్ధనారీశ్వరుం డగుట కే మి
దేమి యిఁకేమి సేయ నీ వేసమర్థ, రాలవోయమ్మ పెడనపురీలలామ- ౧౧

శరణాగతుఁడ నేను నిరతాంతికాభ్యాగతనమజ్జనాభయదాత వీవు
నేను చానిపుణ ష్టప్రదాత వీవు
తనయుండ నేను సంతతచరాచరజంతుమహితసంతతి జగన్మాత వీవు
ప్రియభుజిష్యుఁడ నేను బృధులలోకాలోకనిఖిలరాజ్యరమాధినేత వీవు
నన్ను మన్నింపవలదె నీ కన్న నెవ్వ, రే మకీయులు పెడనపురీలలామ-
ముల్లోకములఁ గన్న తల్లి వీవని నమ్మి మరుగుఁజొచ్చితిని నా మనవిచెవుల
విని నన్నుఁ గన్నులఁ గని నేరమేమున్న సవరించి మన్నింప సమయ మనుగు
డెంచెఁ గాచి కొనంగ మంచిది గాదన్న నందాఁకనోదిఁగినీయుసుగుదోయి
కడఁ బడి యుండుదుఁగాక బత్తి గలుంగ విడువనేర్తురె వట్టి నుసువు లేల
యెన్నివిధముల నీకన్న నన్నె మెఱుఁగ,నోలిఁ బాలింపు పెడనపురీలలామ-
నీతేఁడుగొనియాడ నీరేడుజగముల లేఁడునీకొడుకుల జాడఁ జూడ
న్నొక్కఁడొక్కఁడు సమగ్రోదగ్రవేధోండభాండావళులఁ గేలఁబట్టి బంతు
లాడఁ గాపాడ మహాసమర్థులు నీపవతి సర్వలోకపావని గణింప
నందఱ కరయ మూలాధారశక్తివి నీవమె నిఖిలంబు నిర్వహింపఁ
బెంపుదీపింప బడుగులఁ బెంప నక భ, రింప భారంబె పెడనపురీలలామ-
ఊర్ధ్వరేతస్కుఁడత్యుగ్రుండుదగ్ర,యోగీంద్రపుంగవుఁడుని స్తంద్రహృదయుఁ
డంగజన్మాంగభస్మాంగరాగోజ్జ్వలుం డబ్జయోనికపాలహస్తుఁ డఖిల
సంగపరిత్యాగి సాంబసదాశివుం డామహామహుని మోహాబ్ధిముంచి
పతిశరీరార్ధంబు సతి యనుసూక్తి సార్థకముగ దేహ మర్ధంబు గొన్న
దానవై దాన నీసగమేను గూర్మి తేని కిచ్చితి పెడనపురీలలామ-రామ. ౧౯
సర్వజ్ఞుఁ డధికారసంపదచే నొక నాఁడునీదృఢశక్తిఁ జూడఁ దలఁచి
ప్రమథుల నధికసంభ్రమమున సా తారులఁ గావించి తాను నిర్వి
కారుఁడై యుండి నిన్గన్నంతలో నరనిముసమైన గణంబు నిలువ లేక
గణము లెప్పటిరూపు గైకొన నెదురు నిన్గానితన్నుసైరించుమనియెఁగాంతుఁ
డింత సులభుండు నీకైనఁ నెంతకైనఁ,జాలు నీనేర్పు పెడనపురీలలామ-
వరునకు నీమీఁది వలపెట్టిదో కాని తనమేన సగపాలు గొనఁగనోర్చె
ధవునకు నీమీఁది తలఁపెట్టిదో కాని తనతోడ విడిదగాఁ దనరఁ బేర్చె
భర్తకు నీమీఁది భ్రమ యెట్టిదో కాని తనమది నిల్వుటద్దముగఁ జేర్చెఁ
బ్రియునకు నీమీఁది దయయెట్టిదో కాని తనచూపుతిలకంబునొనరఁగూర్చె
వలచి వలపింప నేర్చిన కలికిమిన్న,యోలతాతన్వి పెడనపురీలలామ-రామ.

అసమాక్షదృక్చకోరాండజంబులకు నీ దరహాసలక్ష్మి చంద్రప్రకాశ
పంచాస్యముఖచక్రవాకంబులకు నీదు సురుచిరతనుకాంతి సూర్యరశ్మి
మారారియానమయూరంబులకు నీదు మృదులకుంతలపాళి మేఘమాల
శర్వమనోరథచక్రాంగములకు నీ లావణ్యజలధి విలాససరసిఁ
జేసి స్వాధీనపతిక వై శివుని సౌఖ్య, కేళిఁ దేల్చితి పెడనపురీలలామ- ౧౮
చాలింపు మల్ల కుయ్యాలింపు జిగిగుల్లఁ బాలింపు ననుఁ బరాకేల వలదు
వారించు మరుల న న్బ్రోచు సిరుల విశ్రాసైరించు నేరముల్ దూరమరుగ
నాటింపు మది భక్తి పాటింపు తుది ముక్తి దాఁటింపు జన్మాబ్ధి నీ...ము
భావింపు సదపత్యుఁగావింపు కృతకృత్యుగావింపు ననుమంచి దోవదరియ
సరయ నీదయ విమలంబు లమ్యొ నాసు, కృతములెల్లను బెడనపురీలలామ-
స్థాణునిఁగూడి ముచ్చటపడి వడి ముద్దుఁ గొమరు విశాఖుని గొమరువిూఱఁ
గన్నదానవు నిను దిన్నఁగన్గొన్న ని న్వేఁడికొన్నజనాళి వేడ్కఁగాంచి
ప్రతివాసరముల నాశ్రితకల్పశాఖవై కోరినకోర్కె లీడేఱ వారి
కించుకంత కొఱంత నుంచక యిచ్చి రక్షింతువు మది వెగటింత లేక
యమితచిత్రచరిత్రంబు లరయ నీచ, రిత్రలెల్లను బెడనపురీలలామ.- ౨౦
ముదమున నాదు నెమ్మదిపదంపడినీదు మృదుపదంబులయందుఁ గుదురుపడియె
వదలదు వలదని వారింప రుచిఁగొన్నఁదా గట్టిపట్టునఁ దనరిమిగులఁ
గసుగంది కెంజాయ కన్పట్టెఁ గాఁబోలుఁ గాకున్న నిలువెల్లఁ గారుకొన్నె
హరినీలమణిరశ్మి యడుగుఁ దమ్ముల లేకఁ నరుణపల్లవకాంతి నలరుటేమి
గాన నీయుపచారమె మైల్లైన నోర్చి, కృపఁ గనుంగొను పెడనపురీలలామ-
జగ మంత శివుఁడు సాక్షిగఁ గని వృద్ధిఁ బొందించిన జనని నీ వంచు నే భ
జింతు నిదంత నీ సంతతి యనుచు భావింతు నన్నేన దలంతు నెప్పు
డందు నే న్నొకండ నని కాని వేఱొక వింతవాఁడను గాను జింతమాను
మున్న మోహంబున కన్నఁ బెంచినమోహ మెక్కుడంచు వచింతు రింతకీవు
పెంచిన శరీర మిది దీని మంచి నీదు,పాలు గాకున్నె పెడనపురీలలామ-
కలితశుద్ధసువర్ణ ఫలకానదృశకపోలక శానిరాకృత ముకురలీల
నిబిడాంధకారసన్నిభనీలకుంతలద్యుతిసముద్భూతమధుకరజాల
మత్తమాతంగసమానయానమనోజ్ఞసిద్ధితకలహంస నికరఖేల
కలమగర్భప్రతీకాశజంఘారుచిమహిమపరాభూతమకరహేల
విరసితకటాక్ష, చకితకామకరవాల, శైలకులబాల పెడనపురీలలామ-రా. ౨౩

గాఢ మోహవ్యూహ కాంతారములలోనఁ జనిచని దుస్తరాశాపలాశ
శాఖాశిఖల నెక్కి జవమున నూఁదాఁటి వారవధూశదంబకుచవ
సుంధరాధరముల సుఖకేళి ... ... నెఱుంగక దా ...
వచ్చి ... ... లత్రాటబంధింప, బడె మన్మనఃకరి చెడుగు గడఁగి
మగుడరానీకయందభిమానముంచి, దృఢముఁజేయవె పెడనపురీలలామ-
ఆర్యవై మొదలింటి భార్యవై యర్థాంగ మునఁ బెనఁగొని నీవు దనకుఁగల్గ
ముక్కంటి తలమీఁద నెక్కించుకొనియె నా, మందాకిని నిదేటి మగతనంబు
కాదైన సర్వజ్ఞుఁ డేదిచేసినఁదప్పు లే దందు కే నీదు పాదపద్మ
ములకు మ్రొక్కిన నంత ముదమెద సవరించి ప్రీతి నీతోఁగూడి నీతులాడి
కామితము వేఁడఁ బూలవిల్కాని కేళి, నేలి తేలీలఁ బెడనపురీలలామ-రామ.
అనుదినంబుఁ ద్రిసంధ్య లందుఁ గాయత్రి నా సావిత్రి నా సరస్వతియనంగఁ
ద్రివిధనామముల భూదివిజుల తలఁపులఁ దగిలి త్రిమూర్తుల మిగిలికాళ
రాత్రివై రాత్రించరప్రభువుల నెల్లఁ గడలు నిల్లడలు గ్రక్కదలఁ ద్రోలి
తాలిమిఁ గని దేవతాసభలను సర్వమంగళాభిఖ్యఁ జెలంగి, మోహ
నాంగివైతి మనఃప్రియోత్సంగపీఠి, నృత్యమాడుచుఁ బెడనపురీలలామ-
కుడిచేత గడుసువా లెడమచే గుడుసుడా లడర గ్రక్కున నుక్కు పిడుగుపడ్డ
పగిదిఁ బగతులపైఁ బడి వడిఁ దాఁకి పో నడఁచి యొక్కుమ్మడి నుడివడంగఁ
జక్కాడుచోఁ జేరి మ్రొక్కిన పగఱఁ బ్రేమక్షువఁ బెనిచితి మరువుదూర
దండెత్తి వచ్చిన దనుజులఁ బనిచితి హాళిమహాకాళి యసితచూళి
గర్హితంబౌనె శత్రునిబర్హణంబు, కృత్యమే కాక పెడనపురీలలామ-రామ.౯౭
మన్మథుం డింద్రాద్యమరముఖ్యకార్యధురంధరుండై స్నేహబాంధవంబు
కొఱఁ కరుదెంచి దార్కొన్న ముక్కంటి మూఁడవకంటిమంటలఁ దవిలి రవిలి
నివురైన త ... నిగ్రహంబున కోర్వ రా ... మునికభయ
దానంబు సౌభాగ్యదాన మింతికిఁ బునఃప్రాణదానంబుఁ దప్పతికి నిచ్చి
నెగడి రతిశోకదావాగ్ని నిగుడనీక, ప్రియునిఁ గైకొంటి పెడనపురీలలామ.-
కైకోను రెండు న్నాల్గలపుర్వులే కాని మణిహారము లటన్నమాట సున్న
కబళింప కటికిపాల్గడలి చేఁదే కాని మధురాన్నము లటన్నమాట సున్న
కలియఁబూయఁగ వల్లకాటి బూడిదె కాని(మంచిగంధ)మటన్నమాటసున్న
వలెవాటు మఱి పెద్దపులి చర్మమే కాని మడుఁగు వల్వ లటన్నమాటసున్న

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

ద్వితీయభాగము. *

షష్ఠాశ్వాసము.

—। పదుమూఁడవకథ ।—

క. శ్రీకరుణారసమయ విభ, వాకరనయనద్వయ ప్రభామిత ఘననా
భీకమలస్థితసుతు విను, తాకారు వికారదూరు నఖిలాధారున్. ౧

క. మనమునఁ దలఁచుచు భోజుం, డను వగులగ్నమున నెక్క నరుదేరఁగ నా
సనపాంచాలిక నిలునిలు, మని జనులకు నెల్ల విస్మయంబుగఁ బలికెన్. ౨

క. సత్వము సాహసమును దా, తృత్వమ్మును విక్రమార్కు తెఱఁగునఁ గనకే
సత్వరగతి నరుదేరఁ బ్ర, భుత్వము ఘన మౌనె యతని బురుడించెదవే. ౩

క. మదిఁ దలఁచి చూడు నావుడు, విదితంబుగఁ దద్గుణములు వినిపింపుము న
మ్మద మొదవ నిచట ననినం, బదుమూఁడవబొమ్మ భోజపతి కిట్లనియెన్.

ఉ. ఖండితవైరిమండలుఁ డఖండపరాక్రమదర్పశాలి యా
ఖండలవైభవుండు త్రిజగద్భరితామలకీర్తిచంద్రికా
మండితమండలాగ్రుఁడు సమగ్రజయాస్పదబాహుయుగ్ముఁడై
చండతరప్రతాపుఁ డగుసాహసభూషణుఁ డుర్వి యేలుచున్. ౫

గీ. ఆఱునెలలు గడపి యంత దేశాంతర, మరిగి వనము లూళ్లుఁ దిరుగుచుండి
కనియె గంగపొంత జనమేజయుం డను, ధర్మశాలి దైనధర్మపురము. ౬

క. ఆయగ్రహార మొయ్యన, డాయఁగ మాపైన నొక్కటన్ ద్విజునింటన్
రే యుండి రేపకడ నది, తోయంబులఁ గ్రుంకఁ జనుచు ధూర్జటిఁ దలఁచెన్.

ఉ. కామునిఁ గాల్చి బూడిదను గంధముగాఁ గొని యెద్దు నెక్కుచుం
బాములుఁ దోలు నెమ్ములుఁ గపాలములుం దనమేని సొమ్ముగా
గాములఁ గూడి యాడుచును గాడు గృహంబుగ నున్నవాఁడు గం
గామృత మాఁదలం జిలికి నంత సదాశివుఁ డయ్యె నెల్లెడన్. ౮

క. అనుచుం గనుఁగొనెఁ గృతముని, జనసంగన్ ద్విజసురంగఁ జపలతరంగన్
ఘనకంకణలసదంగన్, జనితామితదురితభంగ జాహ్నవిగంగన్. ౯

వ. కని మ్రొక్కి శుచి యై సచేలస్నానంబు సేయుచు. ౧౦

* ప్రథమభాగము, అయిదాశ్వాసములు, ప్రత్యంతరము లేమిచే బ్రచురింప ననువుపడలేదు.

క. మలినుఁడు నై గడఁగిన ని, ర్మలుఁ డౌ టది చెల్లు లోకమాతా నీలో
దలఁ దడిపినఁ జలి లే దని, వెలయుట యాహరుని నుదుటి వేఁడిమిఁ జుమ్మీ.

గీ. ఒకనియడుగుఁ జేరి యొకని యౌఁదల నెక్కి, యొకని వెంట వచ్చి యొకనిఁ గలసి
వెడలి పాఱి తనుచు విందు మ ట్లయ్యు నీ, జీవనంబు లోకపావనంబు. ౧౨

చ. అని కొనియాడుచున్ జలకమాడి శివార్చన దీర్చి సూర్యు నిం
పునఁ బ్రణుతించి యూరి దెసఁ బోవఁగ వీనుల కెల్లఁ దేనియల్
చినుకఁ బురాణవాక్యములు చెప్పెడి దీక్షుని జూచి యమ్మహా
జనసభఁ జేరి మ్రొక్కి సరసస్థితితో వినుచుండ నయ్యెడన్. ౧౩

గీ. దానధర్మములకుఁ బూనక తనపొట్ట, నినుపుకొనఁ దలంచు జనుఁడె పశువు
పసరమైన మేలుఁగు బండియీడ్చుచు దున్ను, నంతకంటెఁ గష్టుఁ డండ్రు బుధులు.

క. వదనము ప్రసాదసదనము, హృదయము సదయంబు మాట లి పుల తేటల్
మొదలుట మేలునఁ బొదలుట, సదమలవర్తనుల కివియ సహజగుణంబుల్.

క. సురలకు ధరణీసురులకు, హరిహరులకుఁ బ్రియమొనర్చు యాగము లెల్లన్
సరిగూర్చి యెత్తు చోటను, శరణాగతరక్షణంబు సరిగా వెందున్. ౧౬

చ. అని చదువం బురాణవచనార్థము సత్యముగా నెఱింగి స
జ్జనులు మనంబులోనఁ గడు సంతసమందుచు నుండఁగా భయం
బున మదిఁ దల్లడిల్లుచును బొబ్బలు వెట్టుచు నొక్క వృద్ధకా
మిని కలతెంచి వారలసమీపమున న్నొలిచేసి యేడ్చుచున్. ౧౭

గీ. పొలములోన జింకఁ బులి పట్టు కైవడి, వడి నెదిర్చి సంధ్యవార్చువేళ
గంగలోన మొసలి మ్రింగెను నాపతి, ననదఁ గావరయ్య యయ్యలార!

వ. అనుచుం బెదవులు దడుపుచు దీనవదనయై మ్రొక్కిన నక్కజంబుగా నక్కా
మిని యక్కఱఁ జక్కఁబెట్టలేమి నక్కటా యనుచు నొక్కటియు ననలేక
విప్రజాతి గావున నొండొరుల మొగంబులు చూచుచు నున్నెడ నిగుఱు
గప్పిన నిప్పు చొప్పున నున్న యప్పురుషరత్నం బప్పుడ దిగ్గున లేచి. ౧౯

క. తల్లీ యుఁక నులఁబునఁ, దల్లడ మందకుము మొసలితలఁ ద్రెంపుదు నీ
వల్లభు విడిపింతును నే, కల్లోలిని గలఁతు హాలకల్లోలముగన్. ౨౦

గీ. అనుచు నభయమిచ్చి యటఖడ్గసహితుఁడై, గంగఁజొచ్చి రాజపుంగవుండు
కొంత సేక యీఁది యంకెలు వేయుచుఁ, గడఁది మొసలిఁ ద్రుణముగాఁ దలంచె.

గీ. పిడుగుకంటె మిగుల బెడిదమౌ నడిదంబు, ఘూని డాసి వ్రేసి దానిఁద్రుంచి
యంటుఁగోలె లేపి గంటిమంత్రించుచు, బడుగుబాఁపనయ్య వెడలనడిపె.
క. నిజనామము దలఁచిన నం, బుజనాభుఁడు వచ్చి మొసలిఁబోఁగొని కరుణన్
గజపుంగవుఁ గాచినక్రియ, ద్విజపుంగవుఁ గాచి మనుజదేవుఁడు వెడలెన్.
శా. ఆవేళన్ జను లెల్ల నుల్లములఁ జోద్యం బందుచు న్నేలు మే
లీవీరాగ్రణి సాటిచెప్పఁ గలరే యేవీరు లైన న్భువిన్
దైవం బీతనిపాలఁ గల్గె నని వింత ల్గాఁ బ్రశంసింపఁగా
నావీరుండు నిజప్రియాసహితుఁ డై హర్షించి దీవించుచున్. ౨౬
ఉ. సాహసికాగ్రగణ్య రథసంబున నీ వరుదెంచి యుగ్రహా
గ్రాహముఁ ద్రుంచి నన్నుఁ గృపఁ గాచితి దీనికి మాఱు మేలుగా
నీహిత మే నొనర్చెదను నీ వతిదుర్లభ మంచు దీని సం
దేహము లేక కైకొనుము దేవసమానుఁడ వీవు గావునన్. ౨౭
క. ఓపురుషవర్య నే నొక, తాపసు దయఁ బొల్లి నర్మదాతీరమునన్
గోపాలమంత్రజపమున, నేపినక్రియఁ దపము సేయుచుండఁగ నాకున్.
వ. ఒక్కనాఁటి రాత్రి సుఖస్వప్నావసరంబున. ౨౮
సీ. మేనుంబు కడఁబొల్చుమెఱుపుకై వడినున్నపీతాంబరముదిండు బిగియఁగట్టి
తరుణాతపద్యుతి హరిచందనం బొప్ప రవిభంగి నురమున రత్న మలర
యమునాజలస్థుపై నమరు నెత్తమ్ముల తమ్ములౌ తెలిగన్నుఁదమ్ము లమరఁ
గరిరాజుశిరమున ఘనరత్నఖచిత మౌ దండచాప్పునఁ బీలిదండ యమర
వన్నెలన్నియుఁదనలోనివన్నెలనఁగఁ, గరుణఁబొడవై నరూపశృంగారమనఁగ
గోపికల మనులుకొల్చిన తీపులాఁకు, రమణఁగనుపట్టెగోపాలరత్న మెదుర.
వ. ఇట్లు సన్నిహితుం డై. ౨౯
శా. ఆదేవుండు మహాప్రసన్నవదనుఁ డై యార్తిలోనం గృపా
శ్రీదైవాఱఁగ నన్నుఁ జూచి తలఁపు ల్సిద్ధించు నీ కిప్పు డో
భూదేవోత్తమ నీజపంబును దపంబు న్వ్యర్థముఁ గైకొంటి నే
నీదైవంబ ఫలంబు దీనికిఁ దగన్ నిర్మించి నీ కిచ్చెదన్. 30
వ. వినుము స్ఫటికసోపానంబులును గనకఘంటికలును నింద్రనీలస్తంభంబులును
మహారజతకుడ్యంబులును రమ్యహర్మ్యంబులును చీనాంశుకధ్వజంబును గుసు
మితపర్యంతవనంబును విద్యాధరీగణంబును గామగమనంబును గలుగు ద

వ్యవిమానంబు దేహావసానసమయంబునఁ బ్రాపించు నని యానతిచ్చి చని
మె నట్టిఫలంబు నీ కిచ్చి కృతార్థుండ నయ్యెదఁ గైకొను మనిన నమ్మను
జేంద్రుండు. ౩౧

క. అత్యాతురుఁ డని నిను నా, నిత్యకృపావృత్తిఁ గాచి నిలిపితిఁ గాకేఁ
బ్రత్యుపకారంబున కీ, కృత్యము సేయుదునె దీనికిం బ్రియ మేలా. ౩౨

గీ. అనదఁ గామట కులవిద్య యంత్రమాకు, రాజపుత్రుండ నిదియధర్మంబుగాదె
నీకుఁ జేసిన మేలుగాఁ గైకొనకుము, క్షత్రియకులంబుభువి దానపాత్ర మగునె.

ఉ. నావుడు విప్రుఁ డిట్టివచనంబుల నాతని ధీకమార్గ్యఁగా
భావములోపలం దెలిసి పార్థివశేఖర నేఁడు నీ వనం
టీవిధుఁ డౌట నే నెఱిఁగితి న్నతి యన్యుల కిట్టిచిత్తము
న్నావును సాహసంబు శుభలక్షణము ల్వినయంబుఁ గల్గునే. ౩౪

చ. ఇది కడు మేలు చేకుఱె నరేశ్వర ని న్గనుఁగొంటి బ్రహ్మకుఁ
వదన భుజోరుపాదముల వర్ణము లుద్భవమందె నాల్గు చ
క్కఁదనమునందు విప్రులకు క్షత్రియజాతికి నొక్కవేళ మే
లొదవఁగఁ బెట్టుకుం గొనుట యుం దమలోఁ గలఁ జెల్లుఁ బెద్దలర్. ౩౫

ఉ. ఈదురవస్థ కడ్డుపడి హీనుని విప్రునిఁ గాచె నంచు నీ
మేదినిలోనఁ గీర్తియును మేలుఁ దలిర్పదె విన్నవించుచో
నాదరణంబు సేయఁ దగదా సుకృతం బిది దుష్టదానమే
కా దననేల కొ మ్మనుచుఁ గైకొనఁ బ్రార్థనచేసి యిచ్చినన్. ౩౬

ఉ. గైకొని విప్రు వీడుకొని గంగకు భక్తి నమస్కరించి కం
థాకరవాలయోగవిధిదండసమన్వితుఁ డై నృపాలుఁ డ
స్తోకమనఃప్రసాదమున జోగివిధంబున నంతనంత ను
ద్రేకము లేక యేగి బహుదేశములుఁ గలయం జరించుచున్. ౩౭

సీ. రుచిరసరోలంబరోలంబకలకంఠకలకంఠకులవృతకలకలంబు
బంధూకబంధుసౌగంధకగంధిని కేతనకేతకీకేతనంబు
పరిభూతభూతప్రపంచాస్యనాగేంద్రనాగేంద్రనాగేంద్రభోగభూమి
సేకసము ద్రేకభీకరసూకరకాసారకాసారభాసురంబు
చలపలాశపలాశరసాలసాల
తాలహింతాలశీతలోత్తాలతలము

మృగమృగాదనమృగనాభిమృగమయంబు
వింధ్యవనము సొత్తెంచె నవంధ్యబలుఁడు. ౩౮

క. అక్కడఁ గడు దూరము చని, యొక్కెడ నిలుచుండి వాహ మొలయఁగ జలమే
దిక్కునఁ గానక చీఁకటి, నక్కజముగ నిండి శూన్య మగుగుడిఁ గనియెన్. ౩౯

క. శాశ్వతముగ నాముందఱ, నీశ్వరలక్ష్మీశభారతీశ్వరమయమై
విశ్వజనాశ్రయముగ నొక, యశ్వత్థముఁ జూచి చేర నరుగఁగఁ గ్రిందన్.

క. వెడఁద మొగంబును గోఱలు, మిడిగ్రుడ్లును గుఱుచచెవులు మిసిమీసమ్ముల్
నుడిగొన్న వెంట్రుకలతో,నుసియఁగ నొక బ్రహ్మరాక్షసుం గనుఁగొనియెన్.

చ. కని నిశ్శంకుఁడు సాహసాంకుఁడు మహాకౌతూహలుండై రయం
బున డాయం జని యిట్టి కాఱడవిలో భూతంబవై యున్ని యె
వ్వనిమూలంబున నయ్యె నెవ్వఁడవు సర్వంబుం దగం జెప్పుమా
యనిన న్నివ్వెఱఁ గంది వాఁడు నిజవృత్తాంతస్మృతిన్ న్నమ్రుఁడై. ౪౧

క. ధరఁ గలపురాణముల వ్యా, కరణంబుల శాస్త్రముల నిగమములఁ గవితం
బరిణతుఁడ మాళవేంద్రుని, పురోహితుఁడ జన్మసంజ్ఞఁ బురుహూతుండన్.

గీ. అధిపుకొలువున నేఁ బరీక్షాధికారి, నగుటఁ జేసియు నొకవిప్రుఁ దెగడి పుచ్చి
యట్టికీడున నిగ్రహం బైనయపుఁడు, జచ్చి గతి లేక బ్రహ్మరాక్షసుఁడ నైతి. ౪౪

క. ఈయెడ నే నుండఁగ నిదె, వేయేఁడులు చనియెఁ గీడు విడువదు బలిమిన్
నీయట్టిపురుషరత్నం, బీయులజనికి వాకనొప్పు నీశ్వరుకరుణన్. ౪౫

ఉ. నావుడు వానిదీనవచనంబులకుం గరుణార్ద్రచిత్తుఁడై
భూవరుఁ డాత్మలోనఁ దలపోసి వినిశ్చయబుద్ధి నీయప
ద్భావముఁ బాపనోపెడు నెపంబుగఁ జిత్తమునం దలంచి నా
జీవము వేఁడినం గొఱఁతఁ జేయక యిచ్చెద వేఁడు మిమ్మనెన్. ౪౬

చ. అనవుడు వాఁడు సంతసము నచ్చెరువుం గనుఁ బిచ్చలింపఁగా
మనమునఁ బొంగి పాపము గ్రసంబునఁ బాయఁగ గంగలోన వి
ప్రునిఁ దగఁ గాచి కైకొనిన పుణ్యము నేకడఁ గల్గఁబోలు నిం
పెనయఁగ ముక్తిమార్గమున నేగెద నాఫల మిమ్ము నావుడున్. ౪౭

గీ. బ్రహ్మరక్షణమునఁ బడసిన సుకృతంబు, బ్రహ్మరక్షకుండు భక్తి నొసఁగ
బ్రహ్మరాక్షసుండు బ్రహ్మమీఱినపర, బ్రహ్మపదముఁ జేరి ధన్యుఁ డయ్యె.

క. నిష్పాపదేహుఁడై గతి, నిష్పన్నం బైన నెగడి నెలఁతలు గొలువం
బుష్పాయుధసముఁడై మణి, పుష్పకమున నుండి మ్రొక్కి పోయె దివికిన్.

వ. ఇట్లతం డరిగిన తదనంతరంబ ౧౦

శా. ధాత్రీపాలకశేఖరుండు వటుఁ డత్యాశ్చర్యంబు సంధిల్లఁగాఁ
జిత్రం బంది విదేశపర్యటన మీమాంసింపంగ నాకున్ జగ
న్మైత్రీకారణ మయ్యె నంచు మది నానందించుచు న్గాఢచా
రిత్రుండై మగిడె న్స్వకీయంబు దిశలన్ రెట్టింప నుజ్జైనికిన్. ౧౧

క. కావున నీకీగుణములు, లే వీజన్మమున నెక్కొలే వీ వనినన్
భావం బెడలఁగ ధారా, భూవల్లభుఁ డంత నంతిపురమున కరిగెన్. ౧౨

— పదునాల్గవకథ —

వ. మఱియును గతిపయదినంబులు చనిన. ౧౩

క. కదలనివిల్లును గాలిం, బొదలెడు నారియును నిగవోయెడు శరముం
బదచుండు జడముడిచియుఁగల, ముదిజోదున్మొదలి వేల్పుమదనుసుఁదలఁతున్.

క. అని భోజుఁ డాస్థానవేళం, గనకాంబరభూషణములు గడు బెడఁ గడరం
జని సింహాసన మెక్కఁగఁ, గని పదునాలుగవబొమ్మ కలకలఁ బలికెన్. ౧౪

క. ఓనరనాయక చెల్లని, పూనిక లని నెఱపనేల భువి నుజ్జయినీ
మానవనాథుని కెనయగు, గానగుణము లేక యెక్కఁ దరమే నీకున్.

క. నావుడు నాతని వితరణ, మే వెరవున నెచట నొదవె నెఱిఁగింపు మనన్
భావజ్ఞులు మనమున సం, భావింపఁగ నిట్లు సాలభంజిక వలికెన్. ౧౬

క. ఆయవనీపతి కీర్తి, స్థేయుఁడు పరస్పృహకులాభిధేయుఁడు ధృతిగాం
గేయుఁడు వితరణగుణరా, ధేయుఁడు జననుత్యవైనతేయుఁడు చుమ్మీ. ౧౭

ఉ. పార్థివుఁ డొక్కనాఁ డవనిభారము మంత్రికి నప్పగించి ధ
ర్మార్థము మేన నించుక ప్రయాసము దోఁపఁ జరింపకుండినన్
వ్యర్థము జీవనం బని నయంబున వెల్వడి యోగివేషియై
తీర్థములుం బురంబులు విదేశములుం దగ సంచరించుచున్. ౧౯

క. అగణిత శోభోజ్జ్వలరుచి, గగనస్థలి యభ్రగంగగతి నమరంగా
నగకక్షవైరినగరము, నగియెడుగతి నున్న యొక్కనగరముఁ గనియెన్. ౨౦

క. ఆనగరముచేరువ ను, ద్యానవనాంతరమునందు నలరెడునదిలో
స్నానంబుచేసి సిద్ధ, స్థానం బగు నచటిగుడికిఁ జని సంప్రీతిన్. ౨౧

క. అంబురుహాంబులు దనహ, స్తాంబురుహంబులఁ దెచ్చి యతిధీరుం డై
త్ర్యంబకునిదేవి యగు జగ, దంబకు నంబికకు భక్తి నర్చన లిచ్చెన్. ౧౨

ఉ. ఆకడ మున్ను చండికకు నర్చన లిచ్చుచుఁ గొల్చియున్నయ
స్తోకతపఃప్రసిద్ధుఁ డవధూతుఁడు చూచి యుదారమూర్తి నీ
వీకడ కేల వచ్చి తను నేను విదేశి బరిభ్రమించుచున్
మాకృపఁ గోరి తీర్థములు మెట్టుచు నిక్కడ కేగుదెంచితిన్. ౧౩

క. అనవుఁడు వాఁడు నవ్వుచు, ననుమానము లేదు విక్రమార్కుఁ డ వగుటం
గని యెఱుఁగుదుఁ బూర్వంబున, ననుమూఢుని జేసి మొఱఁగ నాయంబగునే.

వ. అనిన నతం డే నిమ్మెయిం బరదేశి నగుట దప్పదు సకలరాజ్యభారంబున
నీతిధురంధరుం డగు మంత్రిశిరోమణి భట్టిం బురంబున నిల్పి భవాదృశు
లగు పురుషరత్నంబులం జూచుట కారణంబుగాఁ దీర్థంబులం దిరుగుచున్న
వాఁడ ననిన నజ్జనవల్లభునకు బుద్ధి సెప్పందు సిద్ధవల్లభుం డి ట్లనియె. ౧౫

క. పూజ్యుఁడవు సకలతిమిరహ, రజ్యోతీరూప మైనరవిమూర్తివి నీ
రాజ్యంబు నిఖిలధర్మ, ప్రాజ్యం బది విడిచి యిటకు రాఁ దగ వగునే ౧౬

క. ధనముం గృషియును విద్యయు, వనితయు నృపసేవనంబు వాణిజ్యంబుం
దనగర్మంబుఁ జికిత్సయు, ననుదినమును గట్టిగాఁగ నరయఁగ వలయున్. ౧౭

గీ. ధరణిఁ జరుగ నన్యధరణీపతులచేత, నచట నొండు కార్య మయ్యెనేని
దిక్కు గలదె చేల త్రిమ్మరు టది యేల, చాలు నింక మగిడి చనుము పురికి.

ఉ. నావుడు భూవరుం డు మునినాథ ననుం గృపఁ జూచి పల్కుచో
నీవచనంబు దప్ప దది నీతియుతం బగు వస్తురక్షణన్
దైవికమానుషంబు లనఁ దద్గుణముల్ ద్వివిధంబు లందులో
వేవురు దైవ మెక్కు డన వేవురు నుద్యమ మెక్కు డం డ్రిలన్. ౧౯

ఉ. ఈవెడఁ గర్మభూమియగు డెవ్వరికైనను బుద్ధి నేర్పునం
జేయఁగ లేదు కాల మెడచేసిన నేలను లెత్తి కాల్వలుం
బాయలుఁ గోళ్లు నూతులును బావులు రాట్నములున్ జలార్థమై
చేయఁగ నామెఁ గాక మఱి చేయనినాఁ డవి తామె పుట్టునే. ౨౦

క. ధాత మును నోరుఁ గన్నులుఁ, జేతులుఁ దగ నిచ్చి కుడువఁ జేకూర్చినచోఁ
జేతఁ గడి యందుకొనఁడే, నాతఁడిఁ గడి యేగి వచ్చి యంగిటఁ బడునే.

క. ఉత్తముఁ డుద్యోగఫలా, యత్తుఁడు భాగ్యాభిలాషి యధముఁడు రెంటం
జిత్తంబు గొల్పు మధ్యముఁ, డుత్తముకడ నుండ లక్ష్మి యొడఁబడు నపుడున్.

వ. అట్లయ్యును మానుషకృత్యంబున కుపహతి గలదు గాని దైవకృతంబునకుఁ జేటు లేదని మున్ను నాకుఁ బ్రసన్నుం డైన పరమేశ్వరునిమీఁద భారం బిడి నిశ్చింతుండ నై చరియింపుడు. ౨౩

గీ. లావు లేనివేళ దైవంబు గలిగిన, నెచట నైన లక్ష్మి యేఁగుదెంచు
నడవిఁ జొచ్చినంత యక్షులకృపఁ జేసి, రాజశేఖరునకు రాజ్య మయ్యె.

ఉ. నావుడు రాజశేఖరుఁడు నా నతఁ డెవ్వఁడు యక్షదైవసం
భావన యెట్లు గల్గె జనపాలక యాకథఁ జెప్పు మన్న నా
భూవరుఁ డిట్లనున్ ద్రవిళభూమివరుం డతఁ డాజిశత్రులం
బ్రోవులుగా నొనర్చి సిరి వొందఁగ రాజ్యము సేయుచుండఁగన్. ౨౪

ఉ. నొచ్చినవారి సూను లగుమూర్వురు రాజులు దండుగూడి పై
వచ్చినఁ గోటలోనఁ బరివారము గొంచెము గావున న్వడి
న్వచ్చి చనంగ నానృపతి వేగమ పత్నియుఁ దానుఁ గానలోఁ
జొచ్చి నిగూఢమార్గమున నుక్కుచుఁ గందుచు లోనఁ గుందుచున్. ౨౫

ఉ. అక్కడఁ బ్రొద్దు గ్రుంకఁగ మహావటవృక్షముఁ జేరి విన్ననై
చెక్కిటఁ జేయిఁ జేర్చి తనచేడియ చింతి మునుంగ నాత్మలోఁ
బొక్కుచు నిద్ర లేక తలపోయఁగ నానడురేయి వింతగా
నెక్కటి మఱ్ఱిమీఁద గల యేవురు యక్షులు కార్యదక్షులై. ౨౬

చ. మనకు విహారదుర్గ మగు మద్రపురంబున కీశుఁ డైన యా
జనపతి నిన్నఁ జచ్చె మఱి సంతతి లేదు తదీయరక్షకె
వ్వని నిఁక నిల్పి రాజ్యసుఖవైభవ మిత్తము చెప్పుఁ డంచు నే
ర్పునఁ దమలోనఁ గూడి తలపోయుచునుండఁగ నొక్కఁ డిట్లనున్. ౨౭

ఉ. ఇంతవిచార మేల మన కీవటవృక్షము క్రిందనున్న భూ
కాంతుని నప్పురంబునకుఁ గరగఁ జేయుద మెల్లి నావుడున్
సంతసమంది యందఱును సమ్మతి మా నిది యంచుఁ బల్కినం
జింతి దొఱంగి యానృపతి చెల్వయుఁ దానును నుల్లసిల్లఁగన్. ౨౮

ఉ. అకమలాప్తసూతుఁ డుదయాద్రికిఁ జేరుచుఁ దూర్పుదిక్కునం
జేకొని కెంపుగుంపు గొనఁ జేయుచుఁ దారల పెంపు డింపఁగా